ఆంధ్ర సచిత్ర వారపత్రిక

6-8-82
150 పైసలు



కొత్త సీరియల్
ధర్మో రక్షతి రక్షితః
ప్రారంభం!

గృహిణులకోసం!

ఇదిగో శుభ్రం చేయడంలో మీ కెదురయే అన్ని సమస్యలకూ పరిష్కారం



టీపాల్

అనేక పనులకు ఉపయోగపడే లిక్విడ్ డిటర్జెంట్


టీపాల్ — ప్రపంచమంతటా స్త్రీలు వాడుతూన్న, ప్రపంచ స్థాయికి చెందిన ఉత్పాదన

టీపాల్ ప్రపంచ ఖ్యాతి చెందిన షెల్ సంస్థ యొక్క ముఖ్యమైన డిటర్జెంట్ సూత్రీకరణ దీన్ని ఇప్పుడు నోసిల్ సంస్థవారు (మఫత్‌లాల్-షెల్ కంపెనీ) భారతీయ గృహిణులకోసం అందచేస్తున్నారు.




టీపాల్ — మురికిని అతి త్వరగా తొలగించేస్తుంది


టీపాల్ లిక్విడ్ డిటర్జెంట్ గనక నీటిలో ఇట్టే కరుగుతుంది అందువల్ల ఆగే పనిలేకుండా మీరు శుభ్రం చేయాల్సింది శుభ్రం చేసెయ్యవచ్చు.



టీపాల్ — జిడ్డును ఇట్టే వదిలించేస్తుంది

దీని శక్తివంతమైన డిటర్జెంట్ చర్యవలన టీపాల్ ఏమాత్రం జిడ్డు మరకలు లేకుండా శుభ్రం చేస్తుంది. కేవలం సగం శ్రమతోనే రెండింతలు బాగా శుభ్రపరుస్తుంది.





టీపాల్ — మీ డబ్బును పొదుపు చేస్తుంది

టీపాల్‌లో సారం ఎక్కువ గనక శుభ్రపరచాల్సింది ఎంత ఎక్కువైనా మీరు వాడాల్సిన టీపాల్ తక్కువే అవుతుంది.


టీపాల్ - ఎన్నెన్నిటినో శుభ్రపరచగలది

ఎన్నెన్నిటి వాటి పనులను చేయగల ఒకే ఒక డిటర్జెంట్ ఇది. ఫ్లోర్స్, పీపాలు, గోడలు, కిటికీలు, అద్దాలు, కొయ్య సామాను, తివాచీలు, ఫర్నిషింగ్స్, వస్త్రములు, కట్లరీ, పొయ్యలు, శ్యానిటరీవేర్, ఇళ్ళలో నేలనూ పరిశుభ్రం చేయగలదిది.

**టీపాల్ —
మఫత్‌లాల్ - షెల్ వారి
విశిష్ట ఉత్పాదన**

CHAITRA-NOC-168 R TEL

శుభ్రమైన తాజా శ్వాస... ఆరోగ్యంవిందే గట్టి పళ్ళు




కోల్గేట్
డెంటల్ క్రీమ్ ఫలితం

ప్రతిసారి భోజనం చేసిన తర్వాత కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకుండి. కోల్గేట్ ప్రపంచమంతటా దంతవైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.

మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి ముందు నోటి దుర్వాసన ఆపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.

అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.

కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఎలా పని చేస్తుందంటే:




మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.

కోల్గేట్ యొక్క సాటిలేని చర్యగల నురుగు బాగా లోతుకుచేరి హానికరమైన ఆహారపు అణువులను, బాక్టీరియాను తొలగిస్తుంది.

ఫలితం: ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయంనుండి రక్షణ.

కోల్గేట్‌లోని తాజా పిప్పరమెంట్ లాంటి రుచి మీ మనసుకు నచ్చుతుంది.

నోటి దుర్వాసనను ఆపండి... కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో దంతక్షయాన్ని ఎదుర్కోండి!



DC.G.74 TL



భారత ఏడవ రాష్ట్రపతిగా ఎన్నికైన శ్రీ జైల్‌సింగ్

తరానా

హిందీనటి "తరానా" ముఖచిత్రం ఏమీ బాగో లేదు. భారతీయ సంస్కృతిని చెడగొట్టే, అసభ్యకరమైన దుస్తులతో ఉన్న ఇలాంటి ముఖచిత్రాలు ప్రచురించవద్దని మా మనవి.

పాలకాయుల శేషగిరిరావు (గుంటూరు)

*　　*　　*

ముఖచిత్రం "తరానా" విచిత్రమత్తుగా వుంది. తరానా చూపులు పైకి వుండటం వలన ఆకర్షణ లేదు. "మలుపు" కథ బాగుంది. సంఘవిద్రోహులుగా ఉన్నవారే, సమాజంలో ప్రజా పాలకులుగా ఉన్నవారే అన్యాయాలకు అక్రమాలకు పాల్పడుతూ తెరవెనుక ఎన్ని అలజడులకు దవుర్జన్యాలకు పూనుకుంటూ తెరముందు మాత్రం సానుభూతిని ప్రకటించే ధర్మయ్య లాంటివాళ్ళు ఈ సమాజంలో ఎందరో ఉన్నారు.

వై. హేమబిందు, ప్రియ (డోర్నకల్)

*　　*　　*


తరానా ముఖచిత్రం ఆకర్షణీయం.

ఎం. నాగేశ్వరరావు(జైపల్లి)

తరానా తిరగేస్తే?

"తరానా" ముఖచిత్రం "వారాత" వలె అందముగా ఉన్నది. "క్రియాశీలి తనశక్తిని మాటలలో కాక చేతలలో చెప్పును" అను నీతిని బోధించు "వోటికుండలు" కథాంతమున జరిగిన కథ అంతా శేషావతారం—పరస్వతులు కలసికట్టుగా ఆడిన నాటకమని తెలిసికొని ఆశ్చర్య పోయాను. కాని "స్నానపానాదులు" అను మాట మూడుసార్లు ప్రయోగించడంవలన శబ్దం పునరుక్త్యదోషము కావవచ్చునున్నది. దాని బదులుగా "కాలకృత్యాదులు" అని ప్రయోగించి ఉండవలసినది.

చుండూరి రాజేశ్వరి (కొవ్వూరు)



దేశ నాయకుల ముఖచిత్రాలు

"మన దేశ నాయకుల" ముఖచిత్రాలు ప్రచురిస్తారని ఆశతో మనవి చేస్తున్నాం.

పువ్వుల జోగారావు, పువ్వులధర్మారావు (జైపల్లి)

మనవి

ఆంధ్రసచిత్ర వారపత్రికలో మేము ప్రకటించిన "విద్యార్థిలోకం వ్యాసరచన పోటీ" ఫలితాలని జూలై నెలలో ప్రచురిద్దామని అనుకొన్నాము. కానీ పోటీకి వ్యాసాలు, మేము ఊహించని విధంగా, చాలా ఎక్కువ సంఖ్యలో రావటంవల్ల వాటి పరిశీలన ఆలస్యం అవుతోంది. వీలైనంత త్వరలో వాటి పరిశీలన పూర్తిచేసి ఫలితాలని ప్రకటించగలమని పాఠకులకీ, వ్యాస రచయితలకీ మనవి చేసుకుంటున్నాము.

— సంపాదకుడు

స్త్రీ తత్వం

"మళ్ళిపెళ్ళి" కథ బాగా నచ్చినది. దానిలో స్త్రీతత్వం గురించి చక్కగా వివరించినారు. విజయ్ పాత్ర బాగా నచ్చినది.

కె. రాజ్యలక్ష్మి (హిందూపురం)

జ్ఞాని

నటి తరానా ముఖచిత్రంతో వచ్చిన సంచికలో "జ్ఞాని" కథ నాకెంతగానో నచ్చింది.

బిరుదరాజు సతీష్‌కుమార్‌భట్ (కాజీపేట)

ధర్మపథం

9.7.82నాటి పత్రికలోని "ధర్మపథం"లో బోధించిన నీతికథ సరిగాలేదని నేను అనుకొంటున్నాను. ఎందుకంటే భగవంతుని మీద విశ్వాసం ఉండాలన్నారు. అంతవరకూ బాగుంది. అందులో ధనవంతురాలు అయిన అమ్మాయి బీద అబ్బాయిని చేసుకొని అతను రొట్టెలు రేపటికోసం దాచాడని, మనకి ఆకలి ఇచ్చిన అల్లా రొట్టెను ఇవ్వడా! నీకు దేవునిపై విశ్వాసంలేదు అని వెళ్ళిపోతుంది. అన్నీ అల్లాయే ఇస్తాడని మన కర్తవ్యం మానేస్తామా? మనం చేసే పని మనం చేస్తేనే కదా ఆయన అండ వుండేది. పోనీ ఆ అమ్మాయి ధనవంతురాలుఅన్నారు. ఎలా అయ్యింది? వస్తువులో, ధనమో, ధాన్యమో ఏవో దాచుకొని ఎక్కువ ఉంటేనేగదా ధనవంతులు అయినది. ఈ రోజు ఇచ్చినవి రేపు ఈయడా భగవంతుడు అని అవి అన్ని ఎవరికైనా ఎందుకు ఇచ్చివేయలేదు. అలా ఇచ్చివేస్తే ఆ అమ్మాయి ధనవంతురాలు అవదుకదా. ఇంతకూ భగవంతునిపై విశ్వాసంలేనిది అతనికా? లేక ఆ అమ్మాయికా? ఎంత ఆలోచించినా నాకు అర్థంకాలేదు. నాకు దేవునిపై అమితమైన నమ్మకం ఉన్నది. కానీ విశ్వాసానికి ఈ కథకూ పొత్తు కుదరలేదని నా భావం.

వి. సీతాశివరావ్ (విజయవాడ)

విజ్ఞప్తి

నేను ఆం.ప్ర. ప్రభుత్వంలో యు.డి.సి.గా పని చేసి రిటైరయిన బీదవాడిని. నా కుమారుడు 15 సం.ల బాలుడు, ప్రమాదకరమైన "బోన్ కేన్సర్" వ్యాధిసోకి ఎడమ భుజముపై తీవ్రమైన కేన్సరు వ్రణములతో బాధపడుచున్నాడు. ఈ బాలునికి వెంటనే, సి.ఎం. సి, వెల్లూరు ఆస్పత్రిలో చేర్పించి, బోన్‌సర్జరీ, రేడియం ట్రీట్‌మెంటు, ఎట్‌మాస్‌ఫిరిక్ చికిత్సలు చేయించని చో ప్రాణాపాయము. ఈ చికిత్స నిమిత్తం రూ. 15,000 ఖర్చు అవుతుంది. నావంటి బీదవాడు ఇంత ఖర్చు భరించలేడు కాబట్టి పాఠక సోదర,సోదరీమణులు తమ విలువైన సహాయ మందించి, మానవతా, కారుణ్య భావముతో నా కుమారుని ప్రాణములు కాపాడ గలందులకు ప్రార్థిస్తున్నాను.

భవదీయుడు,

వీరవెంకట సూర్యనారాయణమూర్తి,

కేరాఫ్—నెక్కంటి సుబ్బారావు, పైదులపేట వీధి,

మండపేట—533308 (ఆం.ప్ర)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభు ప్రసాద్

సంపాదకుడు

[1938 1972]

శుక్రవారం 6-8 82

దుందుభినామ సం. శ్రావణ బ. విదియ

సంపుటము 75 . సంచిక 48

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు 85-80

ఆరు మాసాల చందా రు. 42-90

విడి ప్రతి వెల రు 1-50


ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం : మేనక (ఫోటో : ఎ. రాజేందర్)

'లోకంపోకడ ✱ డారిమెన్'



టూ మేడం చిల్డ్రన్



కనకవల్లి.కె

"పాపా, నీకేదో కవర్ వచ్చింది. నీ టేబుల్‌మీద పెట్టాను చూడు." అమ్మ మాటలు వినగానే చెప్పులైనా విప్పకుండా గదిలోకి పరిగెత్తాను.

కవర్‌మీద ఫ్రం అడ్రస్ చూడగానే నా కర్థమైంది, అది ఎక్కడ నుండి వచ్చిందో. లిటిల్ ఏంజెల్స్ కాన్వెంట్! ఆ కవర్ని విప్పాలంటే నా చేతులు వణికాయి. ఏముందందులో ? నేను ఇంటర్వ్యూలో సెలెక్ట య్యానా లేదా? మనసులో ఏమూలో సెలెక్ట్ కాకపోతే బాగుండుననే భావన.

"పాపా. ఇదిగో పాలు" అమ్మ గొంతువిని వెంటనే కవర్ చింపి చదివాను.

"అమ్మా. నేను ఇంటర్వ్యూలో సెలెక్ట యాను. నాకుద్యోగం వచ్చిందోచ్. లాలాలా" అమ్మ మెడచుట్టూ చేతులు వేసి గంతులు వేశాను.

అవును మరి. ఏంత కాదనుకున్నా మొదటి సారి ఇంటర్వ్యూలో సెలెక్టయితే కలిగే ఆనందమది!!

"నేనెప్పుడో అనుకొన్నా పాపా నీకా వుద్యోగం వస్తుందని" ఆనందంగా అంది అమ్మ. "సాయంత్రం గుడికి వెళ్లి టెంకాయ కొట్టి వద్దాం."

ఈ వార్త తెలిసి నాన్న, అన్నయ్య, తమ్ముడు చాలా ఆనందించారు. నన్నభి నందించారు.

నేను పైకి సంతోషంగా కనిపించినా, మనసులో చాలా నిరుత్సాహ పడ్డాను. నిజానికి నాకు టీచర్ ఉద్యోగమంటే యిష్టంలేదు. ఎం. ఏ. కాగానే ఇంట్లో అందరూ నన్ను బి. యీడీలో చేరమని సలహా యిచ్చారు. కాని నేను వినలేదు. నాకు టీచింగ్ అంటే యిష్టమే. కాని స్కూల్ టీచర్ కావటం యిష్టంలేదు.

ఎప్పుడూ నా కండ్లముందు కదిలే దృశ్యమొక్కటే. నేను రిసెర్చి చేసి లెక్చరర్ అవుతాను. మడతలు నలగని చీర, ఠీవిగా, హుందాగా అలంకరించుకొని నేను క్లాస్‌లోకి అడుగు బెడతాను. నా ముందున్న విద్యార్థులంతా బి. ఏ. చదివేవాళ్లో, ఎం. ఏ. చదివే వాళ్లో అయి వుంటారు. నేను అనర్గళంగా ఉపన్యసిస్తుంటాను. అందరూ మంత్ర ముగ్ధులై వింటూంటారు. మరి కొందరు నా నోటి నుండి వచ్చే ప్రతి అక్షరం రాసు కొంటుంటారు.

నా క్లాస్ కోసం విద్యార్థులంతా చెవి కోసుకొంటుంటారు. మేడం ఎంత బాగా చెప్తారో!!

"మేడమ్ లెసన్ చెప్తుంటే లోకమే తెలీదు!!" ఈ మాటలు నా చెవుల్లో మారు మోగుతుంటాయి.

అలాంటి నేను, అంత గొప్పదాన్ని కాబోతున్న నేను, ఓ స్కూల్లో, అదీ కాన్వెంటుస్కూల్లో...ఆ పిల్లలకసలు తెలుగు మీద శ్రద్ధే ఉండదు.తాము ఇంగ్లీషువాళ్లమో అమెరికన్లమో అయినట్టు ప్రవర్తిస్తారు. అలాంటి పిల్లలకు 'అ ఆ ఇ ఈ'లుచెప్పాలా?

"నాకసలు అర్థమే కాదే సరితా, ఈ అయిదు తరగతులు చదివే పిల్లలకు ఎం. ఏ. చదివిన మన మెందుకు చెప్పాలే? ఏ పదో తరగతి చదివిన పిల్లయినా చెప్పగలదువీళ్లకు ఎంతసేపూ అ ఆ లు రాయండి. గుణింతం చెప్పండి. అల, తల, వల నేను చెప్తాను

మీరు రాయండి! రాముడు రావణుని చంపెను ఇందులోకర్త- కర్మ-క్రియచెప్పండి?కుందేలు తాబేలు కథలోని నీతి ఏమిటో చెప్పండి? రోజంతా ఇంతేనా సరితా! అప్పుడేదో ఉద్యోగం అవసరమై చేరానుగాని, ఇప్పుడు విసుగొస్తున్నది ఎక్కడైనా లెక్చరర్ ఉద్యోగం వస్తే, దీనికి వెంటనే రిజైనిచ్చేస్తాను'' అనేది నా స్నేహితురాలు పద్మ ఎప్పుడూ.

ఈ మాటలు నామీద బాగా పనిచేశాయి.

పైగా లిటిల్ ఏంజెల్స్ కాన్వెంటు పిల్లలమీద మా కెవ్వరికీ సదభిప్రాయంలేదు. వాళ్లు లిటిల్ ఏంజెల్స్ కాదు. లిటిల్ డెవిల్స్ అనేవాళ్లం. రోజూ మేమెక్కిన బస్సే ఎక్కేవాళ్లాపిల్లలు. బస్‌లో వాళ్లు చేసే అల్లరి ఇంతా అంతా కాదు. లిటిల్ ఏంజెల్స్ కాన్వెంటు సిటీలోకెల్లా మంచి కాన్వెంట్. అలాంటిదాన్లో చదువుతున్నామనే గర్వం ఆ పిల్లల్లో అణువణువునా ప్రతిబింబించేది.

ఆ పిల్లల పుస్తకాల పెట్టెలు, సంచీలు, మూడు నాలుగు కిలోల బరువుకు తక్కువుండేవి కావు. వాటిని అవలీలగా మోసే వాళ్ల బలానికి మేమందరం ఆశ్చర్యపడే వాళ్లం.

''ఈ పిల్లలు గనుక పోటీ చేస్తే వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌లో వీళ్లకు ప్రైజ్ తప్పక వస్తుందే!'' అనుకొని మాలో మేం నవ్వుకొనే వాళ్లం.

ఆ పెట్టెలు, సంచీలు మా అందరి కాళ్లమీద పడేసే వాళ్లు. వాళ్లను ఏదైనా అంటే ఇంకేంలేదు. మే మేదో పెద్ద జోక్ వేసినట్లు విరగబడి నవ్వేవాళ్లు. తమలో తాము ఏమిటేమిటో ఒకటే గుసగుసలాడుకొనేవాళ్లు.

''మనకు స్కూల్లోనే కాదు, ఇక్కడా బస్‌లో కూడా టీచర్లు దొరికారు''అనేవారు.

మే మెక్కడ కన్పించినా 'టీచర్ టీచర్' అని అరిచే వాళ్లు. బస్‌లో ఎక్కగానే,

''టీచరు గారొచ్చారు, సీటివ్వండి. ఏయ్ లిల్లీ నీ పెట్టె వెయ్యవే, టీచర్ దాని మీద కూర్చుంటారు. టీచర్ని పన్నెండో ఎక్కం చెప్ప మందామా? రిప్ వాన్ వింకిల్ కథ చెప్పమందామా? అమీబా బొమ్మ వెయ్య మందామా?'' అనేదో పిల్ల. మిగిలిన పిల్లలంతా గొల్లున నవ్వులు.

వాళ్లనేదైనా గట్టిగా అనబోతే బస్‌లో అందరూ మమ్మల్నే మందలించే వారు. ''చిన్నపిల్లలు వాళ్లతో మీ కేమిటమ్మా?'' దాన్తో ఆ పిల్లలు మరీ రెచ్చిపోయే వారు. ఈ గొడవలన్నీ భరించలేక మేమా పిల్లలుండే బస్ ఎక్కటమే మానేశాం.

''ఎంతసేపూ ఆడ విలన్లు, మొగ విలన్ల తోటే సినిమాలు తీస్తారేంటీ? ఈ పిల్ల విలన్లను పెట్టి ఓ మాంచి సినిమా తీస్తే ఎంత బాగుంటుంది? వందరోజు లాడటం ఖాయం. మనమే చూద్దాం వందరోజులూ. సూర్యకాంతం, నాగభూషణం ఎందుకు పనికి వస్తారు వీళ్ల ముందు? బాపూకో, బాలచందర్‌కో అయిడియా యిస్తే బాగుండును!'' అనేది అరుణ కసిగా. అందరం నవ్వుకొనేవాళ్లం ఆ మాటలకి.

అలా ఆ పిల్లల చేతిలో అష్టకష్టాలు పడ్డ నేను, ఆ కాన్వెంట్‌లోనే, తెలుగు టీచర్ ఉద్యోగం చెయ్యడానికి ఒప్పుకున్నానంటే దానికో కారణముంది...

* * *

ఎం. ఏ. పూర్తికాగానే నేను రిసెర్చ్ చేద్దామనుకొన్నాను. ఇంట్లో అందరూ ప్రోత్సహించారు. ఎంతో ఉత్సాహంగా ఆ గొడవల్లో ఉన్న నాకూ, ప్రశాంతంగా సాగిపోతున్న మా సంసారానికీ ఓ పెద్ద షాక్! నాన్నగారికి పక్షవాతం వచ్చి కాలు చెయ్యి పడిపోయాయి. హఠాత్తుగా తగిలిన ఈ దెబ్బకు అందరం దిమ్మెర పోయాం. మాలో ముందు తేరుకొన్నది తమ్ముడే.

బళ్లో పిల్లల కొరత!

పశ్చిమ బెర్లిన్‌లోని ఒక ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కొరత నెదుర్కొంటున్నది. ఇంతవరకూ ఆ పాఠశాల్లో 78 మంది విదేశీ విద్యార్థులు, కేవలం 10మంది జర్మను విద్యార్థులు చేరారు. ఆ ప్రాంతంలో జర్మనులు తక్కువగా వుండటమే దీనికి కారణమని వారు తెలియచేశారు. ఎక్కువమంది విదేశీ విద్యార్థులుండటంతో భాషా సమస్య తలెత్తగలదని అందువలన వారిని కూడా వేరొక స్కూలుకు మార్చగలరని భావిస్తున్నారు. ఇదిజరిగితే, ఆ పాఠశాల ప్రాథమిక తరగతుల్లో అందరూ విదేశీ విద్యార్థులే ఉంటారు.

''చదివింది చాలు- ఈ రోజుల్లో బాంక్ ఉద్యోగాలు దొరకటం చాలా అదృష్టం. అంతగా అయితే నేను జాబ్ చేస్తూనే సీ. ఏ. పూర్తి చేస్తాను.'' అంటూ వాడు బాంక్‌లో క్లర్క్‌గా చేరాడు.

''నా రిసెర్చ్ అయిపోవచ్చింది.అయిపోగానే నాకుద్యోగం దొరుకుతుందని నమ్మకమేంటి? ఇది మంచి జాబ్. రిసెర్చ్ పూర్తి చేయటానికి వాళ్లు పర్మిషన్ యిస్తామన్నారు. కాకపోతే ఇంకో మూడేండ్లు పడుతుంది – పట్టనివ్వండి. నష్టం మేముంది?'' అని అన్నయ్య, నాన్న ఎంత వారించినా వినకుండా, మానేసి, ఏదో జాబ్‌లో రిసెర్చ్ అసిస్టెంట్‌గాచేరిపోయాడు.

ఇక మిగిలింది నేను. ఈ గొడవలన్నీ నీ కెందుకు నువ్వు హాయిగా చదువుకో అన్నారంతా. నేను వినలేదు రిసెర్చ్ సంగతి తర్వాత చూస్తానని, లిటిల్ ఏంజెల్స్ కాన్వెంట్‌లో లీవ్ వేకెన్సీలో తెలుగు టీచర్ కావాలనగానే అప్లై చేశాను.

నేను అప్లై చేసినప్పటి నుండి అన్నయ్య, తమ్ముడు నన్ను ఒకటే ఏడిపించ సాగారు. అన్నయ్య చాలా సీరియస్‌గా నా వైపు చూసి,

''చూడమ్మా, నీవు క్లాస్‌లో అడుగు బెడ్తావు, నీ క్లాస్‌లో పిల్లలంతా ఒకటే అల్లరి చేస్తుంటారు – ఎలా కంట్రోల్ చేస్తావు?'' అనేసి తమ్ముడి వైపు చూసే వాడు.

తమ్ముడు వెంటనే పక్కనే ఉన్న ట్రేమీద, స్కేల్‌తో దరువెయ్యటం మొదలు పెట్టేవాడు. అమ్మా నాన్నా విరగబడి నవ్వేవాళ్లు. నాకు ఉక్రోషం వచ్చేది

''తంతాను. ఆ గొడవాపు ముందు'' అనేదాన్ని.

''నువ్వీ ఉద్యోగానికి పనికిరావు. పిల్లల్ని తంతావా? తప్పు తప్పు!'' అనేవాడన్నయ్య. అందరం నవ్వేవాళ్లం.

ఇంటర్వ్యూ బాగానే చేశాను. అయినా వస్తుందనే నమ్మకం లేదు. అందుకే ఆనందంగా గడుపుతూ, వేరే ఉద్యోగాలకు ప్రయత్నించ సాగాను. కాని నే నూహించనట్టుగా ఆ ఉద్యోగం నాకే వచ్చింది.

''ఫర్వాలేదు. వెళ్లి చేర్తాను. ఇదేం పర్మనెంట్ ఉద్యోగం కాదుగా. అంతగా నాకు నచ్చకుంటే రిజైనివ్వట మెంతసేపు? ఈ లోపల లెక్చరర్ ఉద్యోగాలకు ప్రయత్నిస్తూనే

పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములుగల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపుపచ్చ మరియు గులాబిరంగుల జపమాలలు, శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్తశంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్ళు లభించును. కోరినవారికి సరలపట్టి పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.

Shree Jagdamba Bhawan
(A.M.) SONEPAT-131001.

దీర్ఘవ్యాధులకు ఉత్తమవైద్యం

దురభ్యాసములకు లోనై, దాంపత్యసౌఖ్యంపొందలేనివార్కి హెర్నియా, చర్మవ్యాధులకు పోస్టు ద్వారా వరిబీజం(బుడ్డ) ఇసోనోఫిలియా, ఉబ్బసం (దమ్ము) జీర్ణాశయ(గ్యాస్ట్రిక్) మూత్ర, స్త్రీల వ్యాధులకు ఆపరేషన్ లేకుండా చికిత్స చేయబడును. -రండి

డా॥ దేవర

3/1 బ్రాడీపేట, గుంటూరు. (A.P.)

మూలశంకకు

త్వరగా

హెడెన్సా

అనసరముండదు!

సహించలేని బాధ ఉందా? తీవ్రంగా దురద వుందా? మలంతో నెత్తురు పడుతుందా? అమోఘమైన చికిత్స. ఎంతమాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిస్థితులకు దారి తీసి-శస్త్రచికిత్స తప్పని సరి కౌతుంది. సకాలంలో హెడెన్‌సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన అర్మను మూలశంక విరేచనము. 108 దేశాలలో వైద్యులందరూ సిఫారసుచేస్తున్నారు! హెడెన్‌సాలో ఉండే అమోఘమైన మందులు శీఘ్రంగా గుజాన్నిచ్చి బాపను దురదను శమింపజేస్తాయి విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు.

గమనించండి సకాలంలో హెడెన్‌సా చికిత్స చేసుకుంటే ముమ్ముందు శస్త్రచికిత్స అవసరముండదు!

7398 TG

టు మేడమ్ విత్ లా

వుంటాము" అని నాకు నేనే ధైర్యం చెప్పుకొని వెళ్ళి, ఉద్యోగంలో చేరాను.

* * *

హెడ్ మిస్ట్రెస్ పిల్లల్ను గురించి, వాళ్ల మనస్తత్వాలను గురించి, వాళ్ళతో నేను ప్రవర్తించవలసిన విధానాన్ని గురించి ఓ గంట క్లాస్ తీసుకొని, తర్వాత "సి క్లాస్ చూపిస్తాను, రా" అంటూ తీసుకెళ్ళారు.

క్లాస్‌లో అడుగు పెడుతుంటే నా కాళ్లు కొద్దిగా వణికాయి. పిల్లలంతా హెడ్ మిస్ట్రెస్‌ని చూసి భయభక్తులతో లేచినిల్చుని విష్ చేశారు.

"చూడండి గర్ల్స్. ఈవిడ మీ కొత్త తెలుగు టీచరు. ఈమె చెప్పేదంతా శ్రద్ధగా విని, అర్థం కాకపోతే అడగండి. అన్ని విధాల ఈమెతో కో ఆపరేట్ చేసి, ఎగ్జామ్స్‌లో మంచి మార్క్స్ సంపాదించండి. విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్" అనేసి, నా వైపు చూసి తల ఊపి వెళ్లిపోయారామె.

ఆమె వెళ్లిపోగానే, నిల్చున్న పిల్లలంతా కూర్చొని, నావైపు చూసారు. నేనూ వాళ్ల వైపు చూశాను.

పన్నెండు, పదమూడేండ్ల పిల్లలంతా. తెల్లనివాళ్ళు, నల్లనివాళ్ళు, ఎర్రనివాళ్ళు, చామనచాయ, రెండు జడలు, ఒకజడ, బాబ్డ్ హెయిర్స్, పోనీటెయిల్స్ రకరకాలు. నీలం స్కర్ట్‌లు, పసుపుపచ్చని బ్లౌజ్‌లు. వాళ్ళను చూస్తుంటే అంతర్జాతీయ బాలల గేయం గుర్తొచ్చింది నాకు.

"తెలుపు, నలుపు, యాపిల్ ఎఱుపు. రంగేదైనా రూపేదైనా బాలలం మే మొక్కటే, లోకమూ మా కొక్కటే..."

తెలివైన మొహాలు, చురుకైన చూపులు. ఇది రాబోయే స్త్రీజాతి అనుకొంటే, నా మనసు గర్వంతో నిండిపోయింది. ఇలా నేను వాళ్లను చూసి గర్విస్తుంటే, నా ముందున్న ఓ రెండు జడలమ్మాయి, వాచ్‌వైపు చూసుకొంది. ఎందుకో నా మనసు కలుక్కుమంది. వెంటనే నన్ను నేను సర్దుకొని,

"నాపేరు సరిత. నేను ఎం.ఏ. చదివాను. మీకు తెలుగు చెప్పటానికి వచ్చాను. ఇంతకు ముందున్న మేడం మీకే పాఠం చెప్పేవారు?" అన్నాను.

ఇందాక వాచ్ చూసుకొన్న అమ్మాయి

మేలు తలపెట్టు

మనిషికో స్వర్గాన్ని
సృష్టించుకుని
మానవతకు
దూరంకావద్దు.
ప్రత్యేకత పొందాలని
పరోక్షంగా ప్రగతికి
అవరోధంగా
మీరు నిలవద్దు.
పిల్లంతా నా వాళ్లని
ఇది నా మాతృభూమి యని
అందరు అనుకుంటే చాలు
అంతకంటే ఏముంది మరి ?లు ?
- మ॥తెన సూర్యనారాయ॥ రా

వెంటనే లేచి నిలబడి "వాటీస్ మెంట్ బై ఏ పాటం?" అంది.

నాకు మొదట ఆ అమ్మాయి ప్రశ్న అర్థం కాలేదు. కాని ఆ అమ్మాయి పక్కనున్న పిల్లలు నవ్వుకోవటం గమనించాక, అర్థమైంది నాకు ఆ అమ్మాయి నన్నో ఆట ఆడించాలని చూస్తున్నట్లు.

నేనా అమ్మాయిని పరీక్షగా చూశాను చాలా అందమైన పిల్ల. వేసుకొన్నది యూనిఫామే కాని, ఆ బట్టలు చాలా ఖరీదైనవి. ఎడమచేతికి ఖరీదైన వాచ్, కుడి చేతికి బంగారు గాజులు, చెవులకు రింగ్‌లు, మెళ్లో సన్నని గొలుసు, ఆ అమ్మాయి బాగా ఉన్నవారమ్మాయని తెలియజేస్తున్నాయి ఆ మొహంలో నిర్లక్ష్యం, అహంభావం ద్యోతకమవుతున్నాయి.

కొత్తగావచ్చిన లెక్చరర్స్‌ని, స్టూడెంట్స్‌ని ఏడిపించటం చాలా మామూలు. నాకది కొత్తేం కాదు. నేను బి. ఏ. చదువుతుండగా మాకు హిస్టరీకో కొత్త లెక్చరర్ వచ్చింది. మొదటిరోజు ఆమెను మా క్లాసులో ఊపిరి పీల్చనివ్వలేదు. ఘోరంగా ఏడిపించి వదిలాము. తర్వాత ఆమె మా అందరి ఫేవరెట్ లెక్చరర్ అయింది.

బి. ఏ. లు, ఎం. ఏ. లు చదివేవాళ్లు వేరు. కాని పది పన్నెండేళ్ళ ఈ పిల్ల ఎం.ఏ. చదివిన నన్ను ఏడిపించటమా? నా కెందుకో చిన్నతనంగా అనిపించింది. పైగా నేన తెలుగులో మాట్లాడితే ఆ అమ్మాయి ఇంగ్లీష్‌లో మాట్లాడుతుందా?

"పాఠం అన్న పదానికి అర్థం తెలీదా? ఎన్నో క్లాసు చదువుతున్నావు?"

"మీరిప్పుడెన్నో క్లాస్‌కి చెప్పటానికి వచ్చారో ఆ క్లాసే!" నాకో క్షణం ఏమనాలో తోచలేదు.

"నీ మాతృభాష ఏమిటి?" అన్నాను విసురుగా.

"దానికీ, నేను చదివే క్లాస్‌కి సంబంధ మేమిటి ?" అందా అమ్మాయి నవ్వుతూ ఇంగ్లీషులో. క్లాస్‌లో అందరూ నవ్వారు. అది చూస్తుంటే నాకు ఒంటికి కారం నలుగు పెట్టుకొన్నట్లనిపించింది.

"సంబంధ ముంది.నీ మాతృభాష తెలుగే అయితే నీకు పాఠమన్న పదానికి అర్థం తెలిసుండాలి. అదికూడా తెలీకపోతే ఏడోక్లాసు చదువుతున్న నీవు రేపు కామన్ పరీక్షలెలా రాస్తావు ? మార్కులేం తెచ్చుకొంటావు ? పాసెలా అవుతావు ?"

"మేడం, మీ రిక్కడికి వచ్చింది మాకు తెలుగు నేర్పనే, కామన్ ఎగ్జామ్స్ బాగా రాయించనే, మంచి మార్కులు తెప్పించనే, మమ్మల్ని ఫస్ట్‌క్లాస్‌లో పాస్ చేయించనే !" అంది గబగబా. క్లాస్‌లో అందరూ గొల్లున నవ్వారు ఆ మాటలకు.

నాకు తల కొట్టేసి నట్లయింది. ఎంత అవమానం ! ఏమనాలి అని ఆలోచిస్తుండ గానే బెల్ అయింది. విసురుగా బయటకు రాబోతుంటే వెనక నుంచి ఆ అమ్మాయి "మేడం, పాటమ్‌కి మీనింగ్ రేపు చెప్పండి" అంది. మళ్ళీ నవ్వులు.

కోపంతో నోట మాట రాలేదు నాకు. క్లాస్ బయటకు వచ్చేటప్పుడు లోపల పిల్లల గొంతులు వినిపించ సాగాయి.

"కంగ్రాట్స్ యార్ ! బహుత్ అచ్ఛాకియా !"

"షిషివర్డ్యుూనో! షి వజ్ (ఫ్రైటెండ్ లైక్ ఎనీథింగ్ !" ఇక వినలేక పరుగెత్తు కొచ్చాను.

ఎం. ఏ. చదివిన సరిత, చలాకీది, మాటకారిది, చురుకైనది అని పేరు తెచ్చు కొన్న సరిత, ఓ చిన్నపిల్ల ప్రశ్నకు సమా ధానం చెప్పలేక ఓడిపోయింది, షేం, షేం ! వెంటనే రిజైనిచ్చేద్దామనిపించింది. కాని నన్ను నేనే సమాధాన పర్చుకొన్నాను. ఆఫ్టరాల్, ఓ పిల్లకి భయపడి నే నుద్యోగం మానెయ్యడమా ? ఛీ ఛీ ! నా పిరికితనానికి నాకే సిగ్గు వేసింది.

ఆ తర్వాత క్లాస్‌కి వెళ్ళాను. ఆ పిల్లలు నేను చెప్పిన పాఠాన్ని ఎంతో శ్రద్ధగా విన్నారు. నా టీచింగ్ పట్ల సంతృప్తి వాళ్ల మొహాల్లో వ్యక్తమైంది. నా మనసు గర్వంతో నిండిపోయింది. ఫర్వాలేదు. నేను బాగా చెప్పగలను అని నన్ను నేనే అభినం దించు కొన్నాను.

ఆ రోజు ఇంటికి వెళ్లి అందరితో "మొదటి క్లాస్‌లో పిల్లలు కొంచెం గొడవ చేసారు కాని, రెండోక్లాస్‌లో పిల్లలు చాలా బాగా విన్నారు. మొత్తానికి నేను బాగానే చెప్పాను" అన్నాను. అందరూ ఎంతో ఆనం దించారు.

"మొదట్లో ఏదో పసిపిల్లలు గనుక కొంచెం గొడవ చేస్తారు. తర్వాత వాళ్లే సర్దుకొంటారు. నాకు తెల్సు పాపా, నువ్వు బాగా చెప్తావని. నీవు మంచి టీచర్‌వి అవుతావు"అన్నారు నాన్న నా తల నిమురుతూ.

అన్నయ్య, తమ్ముడు కంగ్రాట్స్ చెప్పారు. "నీ కిష్టమని సేమ్యా పాయసం చేశాను. తిందువురా" అందమ్మ.


వాళ్లకు నా మీద ఉన్న అభిమానానికి నా కళ్లు చెమర్చాయి.

* * *

క్రమంగా స్కూల్లో అన్ని క్లాసుల పిల్లలు నన్నభిమానించ సాగారు కాని, ప్రమోద, అదే మొదటిరోజు నన్నేడిపించిన అమ్మాయి మాత్రం నా పట్ల అయిష్టాన్నే పెంచుకొంది. నేను పాఠం చెప్తుంటే అడ్డు తగలడం, తల తిక్క ప్రశ్నలతో వేధించడం ఆ అమ్మాయికి మహా ఆనందాన్ని కలుగ జేసేది. నాలో ఎప్పుడూ ఏవో లోపాలు వెతకడానికి ప్రయత్నించేది. దాంతో నాకా క్లాసంటేనే తలనొప్పిపట్టుకొంది.నాఖర్మకాలి హెడ్ మిస్ట్రెస్ నన్నాక్లాస్‌కే క్లాస్ టీచర్‌గా వేసింది. జరిగిందంతా ఆమెకు చెప్పి, ఇంకో క్లాస్‌కు వెళ్తామను కొన్నాను గాని ఆత్మాభి మానం అడ్డం వచ్చి ఊరుకొన్నాను.

ఈ స్కూల్లో ఓ గమ్మత్తైన ఆచార ముంది. అందమైన రంగు రంగుల జెండా ఒకటి, ముద్దు పిల్లలు అని ఎర్రటి అక్షరాలతో ఉండే బోర్డొకటి ఉన్నాయి, ఈ స్కూల్లో. హెడ్ మిస్ట్రెస్ హఠాత్తుగా వచ్చి అన్ని క్లాస్‌లను పరీక్ష చేస్తుంటారు. అలాంటి పరీక్షలో ఆవిడకి నచ్చిన క్లాస్‌కి ఆ జెండా, నచ్చని క్లాస్‌కి ఆ బోర్డ్ వచ్చేవి. దాంతోపాటే ఆ క్లాస్ టీచర్స్‌కి కంగ్రాట్స్, క్లాస్‌ని బాగా మెయిన్‌టెయిన్ చెయ్యమనే వార్నింగ్ కూడా వచ్చేవి.

నేను అనుకొన్నట్టే, ఆ బోర్డ్ నా క్లాస్‌కీ, ఆ వార్నింగ్ నాకూ వచ్చాయి. ఆ రోజు హెడ్‌మిస్ట్రెస్ చెకింగ్‌కి వచ్చిన రోజు ప్రమోద ఆమె అడిగిన ప్రశ్నకి సమాధానం చెప్పలేదు. పైగా "నాకా లెసన్ అర్థం కాలేదు మేడం" అంది అమాయకంగా.



హెడ్ మిస్ట్రెస్ నా వైపు 'నువ్వు టీచర్‌వా, బ్రహ్మ రాక్షసివా?' అన్నట్లు చూసింది క్లాస్‌లో ఓ వందసార్లు చెప్పి, అందరికీ కంఠోపాఠంగా వచ్చిన ఆ పాఠం ప్రమోదకి అర్థం కాలేదట! ఆ అమ్మాయి కావాలని నన్నేడిపించ దల్చుకుంటే నేనేం చెయ్యను ?

ఈ సమస్యని ఎలా పరిష్కరించాలి? అని రోజూ మథనపడేదాన్ని. ఎవరికైనా చెప్పుకొందామా అంటే సిగ్గనిపించేది. అమ్మకి చెప్పుకోను కూడా మనస్కరించేది కాదు. ఏం చెయ్యాలి? ఎందుకు ఆ పిల్లకు నామీద అంత ద్వేషం ?

నిజానికి ఆ పిల్లకు నామీద ఎలాంటి అయిష్టతా లేదనీ, ఒక టీచర్‌ని తను ఏడిపిస్తున్నదని, ఒక టీచర్ తన్ను చూసి భయపడుతున్నదంటే ఆ అమ్మాయికో విధమైన గర్వమూ, చుట్టుపక్కల పిల్లల్లో ఆ పిల్లకో ఉన్నతమైన స్థానమూ లభిస్తున్నాయనీ నాకు తెల్సు. అది తప్పని ఓటీచర్ని తెలిపితేటలతో, క్రమశిక్షణతో, మంచి నడవడికతో మెప్పించాలని ఆ అమ్మాయికెలాచెప్పను? నేను పిల్చి చెప్పినా ప్రమోద అర్థంచేసుకోదని నాకు తెలుసు. పైగా ఆఅమ్మాయి దృష్టిలో నేనింకా దిగజారి పోతాను ఈ విషయం ఆ అమ్మాయికితెలియజేయాలంటేనాకోఅవకాశం కావాలి. దానికోసం ఎదురు చూడటం, ఆ అవకాశం త్వరగా వస్తే బాగుండుననుకోవడం మినహా ప్రస్తుతానికి నేను చేసేదేం లేదు.

టు మేడమ్స్ విత్ లౌ

మా స్కూల్లో పిల్లల్ని నెలకోసారి ఎక్కడైనా పిక్నిక్‌కి తీసుకెళ్లడం ఓ అలవాటు. ఒకసారి రెండు తరగతుల పిల్లల్ని పిల్చి కెళ్తారు. పిల్లలందరు సరదాగా గడపడానికి టీచర్స్ మధ్య, పిల్లలమధ్య స్నేహభావం పెరగటానికీ ఈ విహార యాత్రలు దోహదం చేస్తాయని మా హెడ్ మిస్ట్రెస్ నమ్మకం.

ఈ విహార యాత్రల కోసం మాస్కూల్‌కో ప్రత్యేకమైన బస్‌కూడా వుంది. ఈసారి పిక్నిక్‌కి నా క్లాసు పిల్లలు, ఆరవ తరగతి పిల్లలు. వాళ్ల క్లాస్ టీచర్‌తో రోజ్‌లీ బయల్దేరాం. పిల్లలందరూ యింటినుండి ఏవేవో తీసుకొచ్చారు. రంగు రంగుల దుస్తుల్లో సీతాకోక చిలుకల్లా వున్నారంతా. తీరా మేం బయల్దేరే సమయానికి ఎంతకీ బస్ రాలేదు. అందరూ ఆరాటంగా ఎదురు చూస్తుండగా డ్రైవర్ ఖాసిం వచ్చాడు. "బస్ చెడిపోయిందమ్మా" అంటూ.

పిల్లలందరూ నిరుత్సాహపడి పోయారు. హెడ్ మిస్ట్రెస్ పిక్నిక్ కాన్సల్ చేసుకోమన్నారు. కాని పిల్లలెవ్వరూ వినలేదు. సిటీ బస్‌లో వెళ్తామన్నారు. ఎలాంటి గొడవలూ చెయ్యమన్నారు. బుద్ధిగా వెళ్లివస్తామని బతిమాలారు. చాలాసేపు కాదని చివరకి హెడ్ మిస్ట్రెస్ ఒప్పుకొన్నారు. మాకూ పిల్లలకూ బోలెడన్ని షరతులు, జాగ్రత్తలు చెప్పి పంపారు.

అందరం ఎలాంటి ఇబ్బందులు లేకుండా పిక్నిక్ స్పాట్‌కి చేరాం అక్కడేవున్న గుడిలోకి వెళ్లి, దేవుడ్ని చూసి అక్కడికి కొంచెం దూరంలో ఉన్న డీర్ పార్క్ చేరాం. పిల్లలందరికీ రకరకాల జింకల్ని చూపాం. వాటిని చూసి పిల్లలు ఆనందించారు తాటితోపుల్లోకి వెళ్లి కరువుతీరా ముంజలు తిన్నాం పిల్లలు, వాళ్ల అల్లరి, నవ్వుల్ని, గంతులు చూస్తుంటే డీర్‌పార్క్‌లో జింకలకీ, గుత్తులు గుత్తులుగా పూచి, గాలికి అందంగా ఊగుతూ కమ్మని వాసనలు వెదజల్లుతున్న తంగెడు పూలకీ తేడా లేదనిపించింది.

"అయాం డెడ్ టయర్డ్" అంటూ రోజ్‌లీ ఓ చెట్టుకింద కూచుంది.

"మీరూ కూర్చోండి సరితా" అంది. నేనూ ఆమె పక్కనే కూర్చున్నాను. పిల్లలు కాసేపు కూర్చున్నారు. తర్వాత "మేడం, మేమీపక్క కాస్త తిరిగొస్తామండీ" అన్నారు.

నేను వారించబోయాను. కాని రోజ్‌లీ "వెళ్లండి జాగ్రత్తగా తిరిగిరండి" అంది.

పిల్లలందరూ లేగదూడల్లాగా పరుగెత్తారు. నాకూ వెళ్లాలనిపించింది. కాని రోజ్‌లీ ఏమైనా అనుకొంటుందేమోనని అక్కడే కూర్చున్నాను.

"బంగారం లాంటి చీర. ఇవాళే మొదటిసారి కట్టుకున్నాను. ఎలా పడైందోచూడు"

రోజ్‌లీ చీరవైపు చూశాను. చాలా బాగుంది. "ఏం చీర యిది? ఎంతయింది?"

"విమల్ పాలియెస్టర్ చీర. డిజైన్ జ్యూయల్స్ దీనిపేరు. రెండు వందల యాభై అయింది" రోజ్‌లీ గర్వంగా అంది.


రోజ్‌లీ తనదగ్గరున్న చీరల గురించి, వాటి ఖరీదుల గురించి, అమెరికా నుండి తన అక్క తనకు పంపే వస్తువుల గురించి చెప్ప సాగింది. నేను చేసేదేమీ లేక వింటూ కూర్చున్నాను.


ఇంతలో నా క్లాసమ్మాయిలు పరుగెత్తుకొంటూ వచ్చారు.

"మేడం, మేడం ప్రమోద గుంటలో పడిపోయింది" అంది సరళ ఆయాసపడుతూ.

నేనూ, రోజ్‌లీ కంగారుగా లేచాం. 'ఏమైంది? ఎలా పడింది ? బాగానే ఉందా? మాట్లాడుతుందా ?" అంది రోజ్‌లీ ఆదుర్దాగా.

"బాగుంది మేడం. గుంట మధ్యలో





చట్టబద్ధమైన హెచ్చరిక: సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం 90 పైసలకు 10

STATUTORY WARNING: CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH *గరిష్ఠ ధర స్థానిక పన్నులు

CASVS-259-244 TEL

"Main Dealer : M/s. Sri Venkataramana Agencies, TENALI-522201"

రాయి మీద కూర్చున్నది. బయటకు రమ్మంటే కాలు నొప్పని ఏడుస్తున్నది."

మేం గబగబా ఆ గుంట దగ్గరకు నడిచాం. బురదగుంట అది. భయంకరమైన వాసన వస్తున్నది. నేనూ రోజ్‌లీ ముక్కుకు కర్చీఫ్ అడ్డం పెట్టుకొన్నాం. గుంట పెద్ద లోతు లేదు గాని, వెడల్పు బాగానే ఉంది. ప్రమోద ఒంటి నిండా బురద మరకల్తో, ఆ గుంట మధ్యన ఉన్న ఓ రాయి మీద కూర్చొని, వెక్కి వెక్కి ఏడుస్తున్నది. ఆ అమ్మాయి బట్టలన్నీ ఆ బురద నీళ్లతో తడిసి ముద్దై ఉన్నాయి. కాసేపు మా యిద్దరికేం చెయ్యాలో తోచలేదు.

"ఎలా పడ్డావిందులో ?" కోపంగా అడిగింది రోజ్‌లీ. ప్రమోద ఏడుస్తూ ఉండిపోయింది గాని బదులివ్వలేదు.

"మేమందరం కథలు చెప్పుకుంటూ గట్టుమీద నడుస్తున్నాం మేడం. ఎక్కడ్నించో ఓ పెద్ద ఎద్దు వచ్చింది మేడం మా మీదికి. మేమందరం భయపడి పరుగెత్తాం. ప్రమోదేమో ఎద్దును చూడకుండా అక్కడ రేగుపండ్లు ఏరుకొంటున్నది. మేమందరం అరిస్తే అప్పుడు పరుగెత్తింది. ఎద్దు తన వెంటే తరిమింది. ప్రమోద పరుగెత్తుకొంటూ వెళ్లి చూడకుండా ఈ గుంటలో పడింది" సునీత కథంతా చెప్పింది.

"మేడం, నన్ను బయటకు తీయండి" అంది ప్రమోద.

"ఇడియట్ ! ఆ బురద గుంటలో నుండి ఎవరు తీస్తారు నిన్ను ? నీవే వెళ్లిగారా."

టు మేడమ్ విత్ లౌ

"నా కాలు విపరీతమైన నొప్పిగా ఉంది మేడం. నడవలేకుండా ఉన్నాను" బావురు మంది ప్రమోద.

రోజ్‌లీ నా వైపు చూసింది. నాకేం చెయ్యాలో పాలు పోలేదు. ఎవరైనా ఆ గుంటలో దిగి, ఆ బండ దగ్గరకు వెళ్లి, ప్రమోదను బయటకు తీసుకురావాలి. ఆ పని చిన్నపిల్లల వల్ల కాదు నేనో, రోజ్‌లీయో దిగాలి. కాని ఆ గుంటలో దిగడమెలా ?

"మీ రిక్కడే ఉండండి సరితా! నే వలా ఆ తోట దగ్గరికి వెళ్లి ఎవరైనా వచ్చి ఈ పిల్లను బయటకు తీస్తారేమో అడిగొస్తాను" అంటూ రోజ్‌లీ వెళ్లింది.

నేను ప్రమోద వైపు చూసాను. నా వైపే చూస్తున్నదామ్మాయి. ఆ అమ్మాయి కండ్లనిండా నీళ్లు. నే నెప్పుడూ ప్రమోద నలా చూడలేదు. గర్వం, అహంభావమే కన్పించేవా పిల్లలో. ఒళ్లంతా బురద కొట్టుకొని, దీనంగా ఏడుస్తున్న ఆ పిల్లను చూస్తే నా మనసు కరిగిపోయింది. నాకా క్షణంలో ఆ అమ్మాయి ఎక్కిరింపులు, హేళనలు, నాకు చేసిన అవమానాలు ఏవీ గుర్తు రాలేదు.

చీర కుచ్చెళ్లు పైకి దోపుకొని, పమిట కొంగు చెక్కుకొని, గుంటలో అడుగు బెట్టాను. నా కాళ్లకింద ఏముందో, నే నెక్కడ అడుగేస్తున్నానో చూడలేదు. ప్రమోద వైపే చూస్తూ అడుగులేశాను. ప్రమోదే కాదు, అందరు నన్ను నమ్మలేనట్టు చూస్తున్నారు.

ప్రమోద దగ్గరకు వెళ్లి నా చెయ్యి అందించాను. నా చెయ్యి గట్టిగా పట్టుకొని "మేడం" అంటూ బావురు మంది ప్రమోద.

"ఏడవకు. నెమ్మదిగా లేచి నన్ను పట్టుకో. బయటకు వెళ్దాం."

ప్రమోద చేతులు నా మెడ చుట్టూ వేసింది. నే నామ్మాయిని ఎత్తుకొని, బురదలో నుండి ఈడుకొంటూ బయటకు వచ్చి నేలమీద దించాను. పిల్లలందరూ మా చుట్టూ మూగారు. "మేడం, రియల్లీ యూ ఆర్ గ్రేట్ !!" అంటూ నా చేతులు పట్టుకొని ఊపేశారు.

ఇంతలో రోజ్‌లీ వచ్చింది. "అక్కడెవరూ లేరు. ఉన్న ఒక్కడూ..." అంటూ నా వైపు నమ్మలేనట్టు చూసింది. "సరితా, మీరు ఆ గుంటలో ..."

"పిల్లలూ! ఇక్కడెక్కడైనా నీళ్లున్నాయా ?" అన్నాను.


"అక్కడో కాలవుంది మేడం. రండి వెళ్దాం" నేను ప్రమోదను మళ్లీ ఎత్తుకొన్నాను. ఎవరూ ఏమీ మాట్లాడలేదు. మంత్రముగ్ధుల్లా నా వైపు చూస్తూ కాలువ దగ్గరకు వచ్చారు.


ప్రమోద బురదంతా తుడిచి, నేను శుభ్రంగా కడుక్కొన్నాను. ప్రమోద నా రెండు చేతుల్లో మొఖం దాచుకొని 'మేడం మీరు చాలా మంచివారు. నన్ను మన్నించండి. నేను చాలా చెడ్డదాన్ని' అంది వెక్కుతూ. మొదటిసారిగా ఆ అమ్మాయి తెలుగులో మాట్లాడింది.

నా మనసు ఆనందంతో నిండిపోయింది. "ఫర్వాలేదు ప్రమోద. నీమీద నాకేం కోపం లేదు."

తర్వాత అందరం బస్సెక్కి వచ్చేశాం. ముందు ప్రమోద యింటికి వెళ్ళి, ఆమె తల్లిదండ్రులకి జరిగినదంతా చెప్పాం.

నేనూహించినట్టుగానే వాళ్ళు చాలా ధనవంతులు. వాళ్ళకు ప్రమోద ఒక్కతేకూతురు. ప్రమోద తల్లిదండ్రులిద్దరు చాలా మంచి వాళ్ళు. మర్యాదస్తులు. మమ్మల్నందరినీ ఎంతో ప్రేమగా చూసారు. నన్నయితే ఓ దేవతలానే చూసారు. ప్రమోద తల్లి నన్ను స్నానం చేసి, తనదో కొత్తచీర కట్టుకొమ్మని ఎంతో బలవంతం చేసింది. నేను వద్దని





ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

రామనామ స్మరణ

రామనామ ప్రభావం గొప్పది. సంసార సముద్రాన్ని తరించడానికి రామనామ స్మరణ కంటె వేరే ఉపాయం లేదని విజ్ఞుల అభిప్రాయం.

దీనిని గురించిన ఒక కథ లోకంలో ప్రసిద్ధంగా ఉన్నది.

వాల్మీకి మహర్షి రచించిన రామాయణంలో నూరుకోట్ల శ్లోకాలున్నవి. అందులో ఒక్కొక్క అక్షరాన్ని ఉచ్చరించినా మహాపాతకాలు నశిస్తాయని ప్రసిద్ధి.

"చరితం రఘునాథస్య
శతకోటి ప్రవిస్తరమ్,
ఏకైక మక్షరం ప్రోక్తం
మహాపాతక నాశనమ్"

అనే శ్లోకం ఈ విషయాన్ని చెపుతూ ఉన్నది. అందువల్ల ఈ రామాయణం తమకు కావాలంటే తమకు కావాలని ముల్లోకాల వారూ పట్టు పట్టారు. అందువల్ల-తగవు తెగక ఆ రామాయణాన్ని మూడు భాగాలు చేసి మూడు లోకాల వారూ పంచుకోవలసి వచ్చింది. నూరు కోట్లనూ మూడు భాగాలు చేస్తే ఒక్కొక్క భాగానికీ ముప్ఫయిమూడు కోట్ల ముప్ఫయిమూడు లక్షల ముప్ఫయి మూడువేల మూడువందల ముప్ఫయిమూడు వచ్చాయి. ఒక్క శ్లోకం మిగిలి పోయింది. అందులో ముప్ఫయిరెండు అక్షరాలున్నవి. ఆ శ్లోకం మూడు భాగాలు చేస్తే వంతుకు పది అక్షరాలు రాగా రెండు మిగిలిపోయాయి. తర్వాత ఆలోచించి "రామ"అనే రెండక్షరాలు స్వర్గ—మనుష్య - పాతాళ లోకాలు మూడింటికీ వేర్వేరుగా ఇయ్యబడినవి. అన్ని లోకాల వారికీ తృప్తి కలిగింది.

ఈ కథలోని విషయం కల్పితమే కావచ్చును. దీని సత్యా సత్యాలు మనకు ముఖ్యం కావు. రామ నామ స్మరణం ముల్లోకాల వారికీ ఉపాదేయమనే సంగతే ఇక్కడ ప్రధానం.

తప్పించుకొన్నాను మా అందరికి టీ యిచ్చి వాళ్ళ కార్లో అందర్నీ ఇళ్ళదగ్గర దింపారు.

జరిగిందంతా ఇంట్లో అందరికీ చెప్పాను. అమ్మ, నాన్న చాల సంతోషించారు.

"చాలా మంచిపని చేసావు" అన్నారు నాన్న. అమ్మ నాకు దిష్టి తీసేసింది.

"మొత్తానికి పెద్ద హీరోయిన్ అయ్యావు" అన్నారు అన్నయ్య, తమ్ముడు.

* * *

మర్నాడు ఆదివారం సెలవు. సోమవారం మామూలుగా స్కూల్‌కి వెళ్ళాను. హెడ్ మిస్ట్రెస్ మొదలు ప్యూన్ రంగయ్య వరకు అందరూ నన్నభినందించినవారే. పొగడే వారే.

ప్రెయర్ అయ్యాక అసెంబ్లీలో హెడ్ మిస్ట్రెస్ "సరిత చాలా మంచిపని చేసింది. అలాంటి టీచర్లుండటం మన స్కూల్‌కే గర్వకారణం. గివ్ హర్ ఏ బిగ్ హేండ్" అన్నారు.

అందరూ చప్పట్లు కొట్టారు. నా మనసు ఆనందంతో పొంగిపోయింది.

క్లాస్‌రూంలో అడుగు పెట్టాను. నా టేబుల్‌మీద ఓ పెద్ద గులాబీల గుత్తి వుంది. రంగురంగుల అందమైన గులాబీలు, కమ్మని తావులు వెదజల్లుతున్నాయి. ఆ గుత్తిని చేతిలోకి తీసుకొన్నాను. ఆ గుత్తిలో ఓ చిన్న అట్టముక్క దాని మీద గుండ్రని అక్షరాలు. "టు మేడం విత్ లవ్—ప్రమోద"

ప్రమోద ముందు సీట్లో వుంది. "మీ కాలు నొప్పి తగ్గిందా?"

"తగ్గింది మేడం" అంటూ ప్రమోద నా టేబుల్ దగ్గరకు వచ్చింది.

"ఫ్రెండ్స్. నేను చాలా చెడ్డదాన్ని. దేవతలాంటి సరితా టీచర్ని ఏడిపించాను. నేను చేసింది చాలా తప్పు.ఇంక ముందు నే నెప్పుడూ ఇలాంటి పొరబాటు చెయ్యను. నన్ను క్షమించమని మీ అందరి ముందు మేడంని అడుగుతున్నాను."

నేనో క్షణం ఏమీ మాట్లాడలేకపోయాను. అందరూ నా వైపే చూస్తున్నారు. నాకు ఈ స్కూల్లో మొదటి రోజు గుర్తొచ్చింది. ఆవేళ అందరూ ఇలాగే చూశారు నన్ను. కాని ఆ చూపుల్లో, ఈ చూపుల్లో ఎంత తేడా! ఆనాడు అందరి చూపుల్లో నన్ను హేళన చేద్దాం, చులకన చేద్దామనే భావన. ఈనాడు? నామీద ప్రేమ, గౌరవం, అభిమానం!!


"మీరందరూ బాగా చదువుకొని, ఫస్ట్ క్లాస్‌లో పాసైతేనే నేను మిమ్మల్నందర్నీ క్షమిస్తాను. లేకపోతే లేదు" అన్నాను నవ్వుతూ.

"అలాగే మేడం" అంటూ పిల్లలందరూ నవ్వారు.

ఆ క్షణమే నిర్ణయించుకొన్నాను నేను బి. ఎయ్యీడీలో చేరాలని.

గురివింద

-అపర్ణ



అర్థం చేసుకోలేకపోతున్నాను. నీమీద ఎన్నో ఆశలు అల్లుకున్నాం నిర్బంధంగా నీచేత నేనేపని చేయించను. నువ్వు చెప్పే కారణం సబబైనదైతే తప్పనిసరిగా నీ యిష్ట ప్రకారమే చేద్దాం.''

అనునయంగా చూశాడు సుందరమూర్తి.

''నన్ను... నన్ను... వొద్దులే నాన్నా!''

''చెప్పమ్మా. సిగ్గుపడకు కన్న తండ్రిని. నీ మనస్తాపాన్ని కనుక్కొని విచారించవలసిన

'మనసా యెటు లోర్తునే...' దగ్గర స్టీరియోమీద సుబ్బలక్ష్మి లాంగ్ 'ప్లే రికార్డున కార్ట్రిట్జ్ అన్చబోయిన సుందరమూర్తి ఆగిపోయాడు

''నే చదువు మానేస్తాను నాన్నా !''

తెల్లకోటు తగిలించుకుని స్టెతస్కోప్ చేతబట్టి హుందాగా హాస్పిటల్ వార్డుల్లో తిరుగాడే డాక్టర్‌గా— క్లాస్ రూమ్‌లో గంభీర స్వరంతో పాఠాలు చెప్పే లెక్చరర్‌గా— మైక్రోస్కోప్ కింద అద్భుతాల్ని కనిపెట్టే సైంటిస్ట్‌గా— కొన్ని లక్షల కళ్లని కౌగలించే వాక్యాల్ని గంగా ప్రవాహంలా దూకించే జర్నలిస్ట్‌గా... కలలు పోగు చేసిన ధరణి నోటివెంట ఎదురు చూడని మాట.

''ఎందుకమ్మా?!''

కూతుర్ని సోఫాలో తన పక్కగా కూచోబెట్టుకుని శిరసున చేయివేసి లాలనగా అడిగేడు సుందరమూర్తి.

''నేనింక కాలేజీకి పోలేను నాన్నా.''

అంతకంటే సమాధానం రాలేదు ధరణి నుంచి.

ఇంటర్ రెండో సంవత్సరం సగమైనా జరక్కుండా ఈ హంసపాదేమిటో అర్థం కాలేదు సుందరమూర్తికి.

''పాఠాలు బోధ పడ్డం లేదా?''

తల అడ్డంగా, కదిలించింది.

''లెక్చరర్స్ యేమైనా అన్నారా ?''

''వుహుం.''

''పోనీ క్లాస్‌మేట్స్‌తో గొడవపడ్డావా?''

''... ... ...''

''ఒంట్లో కులాసాగా వుండటంలేదా?''

''అదేం కాదు నాన్నా.''

ఇబ్బందిగా కదిలింది ధరణి.

''మరి ఎందుకమ్మా అర్థాంతరంగా చదువు మానుకోవాలనే తలంపు కలిగింది?''

పెదవి విప్పలేదు.

''ఈ మధ్య కాస్త పరాకుగా వుంటున్నావని అమ్మ చెబితే చాదస్తం కింద జమకట్టి కొట్టిపారేశాను. ఈవేళ నీకై నువ్వే... వాణ్ణి. ఇప్పటికే జాగుచేశానేమో, ప్లీజ్ చెప్పు ధరణా !''

''నన్ను వకతను రోజూ వెంటబడి ఏడిపిస్తున్నాడు. పదిమందిలో వెడుతునప్పుడు మారుపేర్లు పెట్టి పిలుస్తూ అల్లరి పెడుతున్నాడు. ఎలాగో యింత కాలం తట్టుకున్నాను.''

కోపం, బాధ, వుక్రోషం, అసహనం అనలమై చెదిరే మనసున పద్మాసనం వేసి వింటున్నాడు సుందరమూర్తి.

''నిన్న నేను యెటు వడిస్తే అటు సైకిల్ తొక్కేసరికి కంగారుపడి రోడ్డువ జారిపడ్డాను. కాలు మడతబడి వెంటనే లేవలేకపోయాను. అక్కడున్న వాళ్లంతా నవ్వారు. చచ్చిపోయాను నాన్నా!... అందుకే నేనింక కాలేజీకి... అసలు బైటకే వెళ్లను నాన్నా !''

''చాచి దవడమీద కొట్టలేకపోయావా అమ్మడూ !''

విలవిలలాడి పోయింది సుందరమూర్తి పితృ హృదయం.

"గాల్లో కల్సిపోయిన తిట్లు తప్ప నావల్ల మరేం కాలేదు నాన్నా!"

ధరజ కళ్ళల్లో నీళ్ళు చిప్పిల్లాయి.

"అమ్మడూ!"

నిప్పుల కొలిమి సెగ ఐనాడు సుందర మూర్తి.

పదహారేళ్ల క్రితం తన దాంపత్య నందనంలోకి రాజేశ్వరి మోసుకొచ్చి ఆవిష్కరించిన దేవరహస్యం ధరజ. తండ్రి పోలికని బాలసారె పీటలమీద ఐనవాళ్లంతా బుగ్గలు చిదిమి మెటికలు విరిచినవారే. 'అమ్మడూ' అంటూ పిలుపు మురిపెం చేసుకున్నాడు. ఏ వేలుపు చూసిన చిన్న చూపో— తన వైపు కానీ భార్యవైపు కానీ అంతా యేలకీలివెల్లాంటి వాళ్లే. ఏనాటి ప్రారబ్ధమో కడుపున పుట్టిన బిడ్డకి సంక్రమించింది వయసుకు మించిన శరీరంతో చాలా లావుగా వుంటుంది ధరజ కొంచెం విపరీతంగానే అవుపిస్తుంది. దానికితోడు పదోయేట మశూచి పోసి మొహం గంటు పడింది. ఈ ఆవాకారి తనంతో భవిష్యత్తులో ఎదుర్కోనబోయే సమస్యల్ని వూహించి తన కాళ్లమీద తను నిలబడేలా డొక్కశుద్ధిగా చదువు చెప్పిస్తున్నాడు. ఏ దీవెనల చలవో యెక్కి వచ్చింది. పదోక్లాసు స్టేట్ సెకండ్ వచ్చింది!

భగవాన్, యివాళ యేమిటీ అవాంతరం? చివరి సరదాకో తనబిడ్డ కళ్లలో భాష్పాలు సమిధలు కావల్సిందేనా? ఎంతగా తల్లడిలు తోందో అమ్మడి లేత మనసు?

"ఎవరమ్మా అతను?"

"మా కాలేజీ స్టూడెంటే! మా క్లాసే."

"పేరు?"

"కిరణ్."

"అమావాశ్య అని పెట్టవల్సింది!"

ధృతరాష్ట్రుడి ఆక్రోశం సుందరమూర్తి నిలువెల్లా.

"నన్ను యింట్లోనే వుండనివ్వండి నాన్నా!"

"మళ్లీ ఆ మాట అనకు అమ్మడూ! ఆ చదువేనమ్మా నీలో నేను అరచేతుల మధ్య కాపాడుకొస్తున్న దీపం!"

కూతురి చేతుల్ని తన గడ్డం కిందుగా చేర్చుకున్నాడు సుందరమూర్తి.

"నాకు మాత్రం చదువుకోవాలని లేదా నాన్నా?!"

"పరిస్థితి నే చక్కబరుస్తాను. నాలుగు రోజులు అమ్మమ్మగారింటికివెళ్లిరా అమ్మడూ! నిన్ను పంపించ మని మళ్లీ నిన్ననే వుత్తరం వొచ్చింది."

తల వూపింది ధరజ.

* * *

"రాజీ!"

అందించిన వక్కపొడి వేసుకుంటూ భార్యని దగ్గరగా పిల్చాడు సుందర మూర్తి.

"కాళ్లూ చేతులు చితగ్గొట్టి వూరవతల పారేసి రావాలనిపిస్తోంది."

"ఆవేశం అనర్థం."

"అమ్మడి మాటలు గుర్తొస్తుంటే పేగు తరుక్కుపోతోంది. పిచ్చి సన్యాసి, యెంత గాయపడిందో! దాని మనుగడకి కావలసిందే మానసిక బలం!"

భర్త కళ్లల్లో బాధోద్వేగాన్ని పంచు కుంటూ నిట్టూర్చింది రాజేశ్వరి.

"ప్రిన్సిపాల్‌తో మాట్లాడి డిస్మిస్ చేయించాలి, యెక్కడా నీళ్లు పుట్టకుండా!"

"దాంతో మరిన్ని పేచీలు తలెత్తుతాయి. అది కడుపులో పెట్టుకుని ఆ ఆకతాయి యే అఘాయిత్యానికైనా తెగిస్తాడు."

"పోనీ అతడితో ముఖాముఖి నేనే తల పడనా?"

"అలాంటి వాళ్ళు యిచ్చే సమాధానాలు యెంతో పొగరుబోతుగా 'నా యిష్టం' అన్న ధోరణిలో వుంటాయి. పెద్దరికం పోతుంది. చిన్నా పెద్దా తారతమ్యం అడుగంటి చేతులు కలిసే పరిస్థితి రావొచ్చు."

"దాన్ని కన్నందుకు ఈ శిక్ష తప్పదా రాజీ?!"

"కోపం చేయకపోతే వొక్క మాట చెబుతాను."

"హుఁ, చూపించాల్సిన వాడి మీదే అది పని చేయడంలేదు!"

భార్య చేతుల్ని గుండెల మీదికి తీసుకుని సగం వాల్చిన కళ్లవ చూశాడు సుందర మూర్తి.

"వివరాలు తెలుసుకున్నాను. అరండల్ పేట పార్కు పక్క సందులోనేట వాళ్లుండే యిల్లు. ఒక్కసారి మీరు వెళ్లి అతని తల్లి దండ్రులతో స్వయంగా మాట్లాడితే ఫలితం వుంటుందని ఆశపడుతున్నాను."

"ఎక్కే గుమ్మం దిగే గుమ్మం అప్పుడే ఈ ఆడపిల్ల తండ్రి నొసట వ్రాస్తున్నావా రాజీ?!"

"అంతస్తులు, ప్రతిష్ఠలు, అభిమానాలు జీవితాలకి అడ్డంపడ కూడదని..."

"తలొంచు తున్నాను!"

భార్య కేసి చూడకుండా పైన తిరుగు తున్న పంకా కేసి మిగిలి పోయాడు సుందర మూర్తి.

* * *

"లోపలికి రావొచ్చా?"

జీప్ దిగి గుమ్మం వెలుపల కొచ్చి నిలబడుతూ అడిగేడు సుందర మూర్తి.

"మీరు..."

బొట్టు లేని ముఖం, భుజాల చుట్టూ నిండుగా కప్పుకున్న ముదురు రంగు చేనేత చీర. కళ్లకి గోల్డ్‌ఫ్రేం అద్దాలు. పెద్దరికంగా బిగించి ముడివేసుకున్న జుత్తు. సౌమ్యత వుట్టిపడే ముఖం.

"నా పేరు సుందర మూర్తి. టుబాకో కంపెనీలో బయ్యర్‌గా పని చేస్తుంటాను."

చలవ కళ్లద్దాలు కళ్లమీంచి తీయబోయి యెందుకో విరమించు కున్నాడు.

"లోపలికి వొచ్చి కూర్చోండి."

పడక కుర్చీ నో మారు దులిపి వాల్చింది.

"మీరు కిరణ్ అమ్మగారనుకుంటాను!"

వింతో పరుషంగా మాటలు దులిపెయ్యాలని తలుస్తూ వొచ్చిన సుందర మూర్తి వైఖరి మారింది.

"వాడు యింట్లో లేడు. యింతక్రితమే స్నేహితులెవరో వొస్తే బైటికి వెళ్లేడు."

హాలు గుమ్మం లోపల నోవారగా నిల్చి పలికింది.

"మీతో మాట్లాడాలని వచ్చాను!"

కనుబొమలు ముడిచింది సుందరమూర్తి కేసి.

"మా అమ్మాయి ధరజ మీ కిరణ్‌తో పాటు అదే కాలేజీలో చదువు కుంటున్నది. మన పిల్లలు సహజంగా ముద్దు మనకి. వాళ్ళు చేసే కొంటె చనాలు గొడవలు వకోసారి మన దృష్టికి రాకపోవచ్చు."

పాలోచనగా తల కదిలిస్తూ వక్క క్ష— ఆగాడు సుందరమూర్తి.

"మా అబ్బాయి మీద ఫిర్యాదను కుంటాను!"

ఆ విరామం వృధా కాలేదు ఆమెకంచి.

ఆ మాత్రం గ్రహించలేని మనిషని సుందరమూర్తి భావించలేదు.

"చదువు మానుకుంటాను అనే నిర్ణయానికొచ్చేంతగా నా బిడ్డ మనసు కలత పడింది."

"కిరణ్ చేస్తున్న అల్లరి వల్లనే అంటారు!"

"మీరు చదువుకున్నవారు. స్త్రీలు. నేను రావడంలో ఆంతర్యం మీరు సవ్యంగా అర్థం చేసుకోగలరనే నా నమ్మకం."

"వాస్తవానికి నాకేమీ తెలీదు. మరోలా రభస కాకుండా సరాసరి మీరు యిక్కడికి రావడంవల్ల మంచే జరిగిందనుకుంటున్నాను"

"నిజంగా చాలా థాంక్స్ మీకు"

ఈ గడపలోకి రాకుండా తను అమలు పరచాలనుకున్న దారుణమయిన ఆలోచనలు గుర్తుకొచ్చి సిగ్గేసింది రాజేశ్వరి నిలకడని జ్ఞాపకం చేసుకోకుండా వుండలేకపోయాడు సుందరమూర్తి.

"ఆ చిన్నమాట దొరకలేదు, యిరవై యేళ్ల క్రితం ఓ ఆడపిల్ల ఓ అబ్బాయి తల్లిదండ్రుల లోగిట్లో నోరు విడిచి తన బాధ వెళ్లబోసుకుంటే?!... పాపం, ఆ అబ్బాయి అక్కడే వుండి ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ కూచున్నట్లు గూడా జ్ఞాపకం!"

"భ... వా... నీ !"

"భవానీనే, యింకా యెందుకు ఆ నల్ల కళ్ళద్దాలు?! నన్ను మీరు మిమ్మల్ని నేను పోల్చుకున్న దొంగలుగా వూపిరి మానేసి యింతసేపు బ్రతగ్గలం?!"

దశాబ్దాలుగా పోగుపడ్డ వెటకారం భవాని మాటల్లో, కవళికల్లో.

"ఇన్నాళ్టికి యిలా తారసపడగలమని యెప్పుడూ వూహించలేదు. విచిత్రంగా వుంది!"

తన మాటలు తనకే కృత్రిమంగా పరమ పేలవంగా తోచాయి సుందరమూర్తికి.

"చాలా సహజంగా వుంది నాకు మాత్రం. భూమి గుండ్రంగా వుంటుందనే కోపర్నికస్‌ని నే నెప్పుడూ మర్చిపోను. నాటకీయతనేది మనబోంట్ల జీవితాల్లోంచే అక్షరాల రెక్కలు తొడుక్కుంటుంది సుందరమూర్తిగారూ!"

ఎదుటి మనిషిని నిలుమన్నచోట నిలువునా పాతేసే వ్యంగ్యం భవాని కంఠంలో.

గురివింద

"అపరాధమే జరిగిపోయింది. దూకుడు తప్ప వివేకం లేని యవ్వనపు రోజుల్లో నా ప్రవర్తనకి... సిగ్గుపడుతున్నాను భవానీ!"

"మీ పశ్చాత్తాపం నేను పోగొట్టుకున్న జీవితాన్ని తిరిగి నాకు ఇవ్వగలదా?!"

అద్దాలు తీసిన కళ్లతో తలెత్తి చూశాడు సుందరమూర్తి.

"ఆ నాడు జరిగిన సంఘటనంకి నా చదువు అర్ధాంతరంగా మానిపించారు మా వాళ్లు. గోడల మీది కెక్కుతుందనే మధ్య తరగతి ప్రతిష్టకి వెరిచి, తెలివి తేటలతో వృద్ధిలోకి రావల్సిన నా జీవితం వో రెండో పెళ్లి మనిషి జీవితంతో ముడిపడి సమాధి ఐపోయింది. నా తల రాత కళ్లారా చూస్తున్నారుగా సుందరమూర్తి !"

నాగరికత

బొడ్డు క్రిందకు
జారిన నాగరికత
యిప్పుడో ఒకసారి
కాళ్ల దగ్గ[illegible]
క[illegible] ఎడపోతుంది !
అప్పుడు –
మళ్లీ మనం వెనక్కే

– "జియోలక్ష్మణ్"

"భ...వా...నీ ?!"

"మీరు కాదు. మీ తల్లిదండ్రులంటే యెప్పటికీ క్షమించ లేనంత అసహ్యం నాకు. కాలేజీలో నన్ను మీరు అల్లరి పెడుతున్న సంగతి స్వయంగా మీ అమ్మా నాన్నలతో చెప్పుకో వస్తే తెగించిన దాన్నని ముద్రకొట్టి పంపించిన ఆ పెద్ద మనుషుల్ని... ఈ గతం మీ అమ్మాయికి చెప్పమంటారా సుందరమూర్తి ?!"

భవాని కాదు, కణ కణ లాడే తామసాన కాకలు దీరి కమలెఱ చేసిన సాక్షాత్తూ కాళిక !

"ప్లీజ్, భవానీ !"

చేతులు జోడించి తల పట్టుకున్నాడు సుందరమూర్తి అవనత వదనంతో

ఉద్రేకం మింగుకుంటూ మౌనం వహించింది భవాని

చాలా క్షణాల తర్వాత కంపిత స్వరాన మనసంతా కూడదీసు కుంటూ పలికాడు సుందరమూర్తి –

"సాధిస్తావా భవానీ ?"

"నీచం అన్నది యెవరు చేసినా దానికి కొత్త అర్థం పుట్టుకురాదు. ఇరవైయేళ్ల క్రితమే ఆ వోపికా కోరికా నావి కాకపోయాయి."

"నీ పట్ల నా అజ్ఞానానికి..."

"నీ బిడ్డలో చూసి నువ్వు అనుభవిస్తున్నావు. ఇంతకంటే పెద్ద శిక్ష నా కయినా మీ కయినా యేం వుంటుంది ?!"

"కిరణ్‌ని తప్పు పట్టాలని కాదు..."

గొణిగాడు నామోషీ వొదుల్చుకోలేక.

"ఆ రాజీ తత్వమే నాకు నచ్చదు నీ బిడ్డ చదువు నీ కెంత ముఖ్యమో, నా బిడ్డ సంస్కారం ప్రవర్తన నాకు అంత ముఖ్యమైనవి. చెవినబడ్డ తర్వాత నా మనసు కొక్క క్షణం కూడా సరిపెట్టుకోలేదు."

సుందరమూర్తికి తనొక మరుగుజ్జులా తోచాడు భవాని యెదుట

"మీరూ నేనూ యెవరం కిరణ్‌ని మందలించ వలసిన అవసరం లేదు."

అర్థం కాలేదు సుందరమూర్తికి.

"మీ అమ్మాయి...ధరజ అన్నారు కదూ, వకసారి మా యింటికి పంపించండి. పరస్పరం సఖ్యంగా స్నేహంగా గౌరవంగా వుండవలసిన అవసరం యేవిటో వాళ్లే మాట్లాడు కుంటారు. బహుశా నా మీద ఆ పాటి నమ్మకం వుంటుందనే అనుకుంటాను !"

"చచ్చిన పాముని చంపకు భవానీ ! నిన్ను తృణీకరించి నేను మరోసారి వేధవను కాలేను వెళ్తొస్తాను"

వీధి గుమ్మందాకా వొచ్చిన భవాని కళ్లగుండా సుందరమూర్తి జీప్ కదిలిపోయింది.

అంకితం

[కదిలించే కళకి కరుణించని జీవితానికి నడుమ అభాసు ఐన మహానటి సావిత్రమ్మ గతికి ...]

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

కొన్ని ఆకర్షణలు



ఇది నారీ ధృక్పథం

పి. గణపతిశాస్త్రి

మద్రాసు సినీ తెర

విజయవాడ సినిమా వార్తలు

గ్రంథ సమీక్షలు

ప్రేక్షకుల తీర్పు

డాక్టర్ కబుర్లు

ఆయుర్వేద సుభాషితాలు

నమ్మదగిన వార్తలకి, నిజాయితీ కల వ్యాఖ్యలకి ఆంధ్రపత్రిక


సంతానము గర్భాశయ వ్యాధులు, సెక్స్ ఆంతరంగిక సమస్యలు, సుఖ వ్యాధులు, మొలలు, చర్మ వ్యాధులకు అనుభవ చికిత్స. పోష్టుద్వారాకూడా చికిత్స కలదు.


సరోజ నర్సింగ్ హోమ్,

డాక్టర్ యన్. సరోజిని, డాక్టర్ వి. మధు
H.O. కొత్తపేట చౌకు, కె. టి. రోడ్,
విజయవాడ—1.
బ్రాంచి: శీలంవారివీధి, జిన్నాటవర్, గుంటూరు.

జర్మ్స్ కటర్



తామర, గజ్జి, చిడుములకు



DIVYA®
JOTTER
BALLPENS
& REFILLS
CHOICE OF
EVERY
POCKET
DIVYA 44
JOTTER BALLPENS

వారఫలం

6-8-1982 శుక్రవారం మొదలు 12-8-1982 గురువారం వరకు

★మేషం :— చాల మార్పులు మీ వ్యాపారంలో చేశారు గదా! ఇంకా కొన్ని మార్పులు అవసరం వ్యాపారం భారీయెత్తున సాగే మార్గం ఉన్నది. రావలసిన బాకీలు వసూలు కాగలవు. ప్రయత్నించండి. స్త్రీలకు:కళాసాహిత్య రంగాలలో మీ ప్రజ్ఞ రాణించేవారం.

★వృషభం :— దేవాదాయ ధర్మాదాయాలకు సంబంధించిన వారికి సదవకాశాలుంటాయి. అధికారుల ఆదరణకు అవకాశం ఉంటుంది. అందవలసిన ద్రవ్యం సమయానికి చేతికి అందుతుంది. ఏవో ముఖ్య వ్యవహారాలు పూర్తి చేసికోవలసిఉంటుంది స్త్రీలకు : పత్రికా, సభా గౌరవానికి మీకు అవకాశం గల వారం.

★మిథునం :—నీతినిజాయితీకి, మాట విలువకు మీ సత్యసంధతకు, పరోపకార పారీణతకు మన్నన లభిస్తుంది. స్త్రీలకు : ముఖ్యరంగాలలో ప్రగతి ఏర్పడుతుంది. ఆదాయంలో గాని, అధికారం పెరగటంలో గాని మీకు అనుకూల వారమే.

★కర్కాటకం :— చాలదినాలుగా తనఖా పడిన వ్యవహారాలకు మోక్షం లభిస్తుంది. అవకాశాలు, కళాసాహిత్య రంగాలలో మీకు అనుకూలదాయకాలే. ఉద్యోగంలో ఆశించిన మార్పునకు ఎదురు చూడవచ్చు. స్త్రీలకు : విద్యా వైజ్ఞానిక రంగాలలో, నూతనోద్యోగ ప్రయత్నాలలో అనుకూలత గల వారమే.

★సింహం :— సులభంగా మీకు రాజకీయంలో సదవకాశాలు లభించటం, వైద్య, బ్యాంకు, న్యాయవాద సంపాదన గలవారికి అధికంగా అవకాశాలుంటాయి. ఏవైన మార్పులు ఆస్తి పాస్తుల వ్యవహారంలో గాని, ఉద్యోగంలో గాని సాధించుకొనుటకు అనువైన వారం. స్త్రీలకు : వస్త్రవాహన సంపాదనకు మేలైనవారం.

★కన్య :— ఎంత చాతుర్యం చూపినా, ఎంత శ్రద్ధచూపినా ప్రజారంగంలో, రాజకీయ రంగంలో మీకు ప్రగతి కనిపించటం కష్టం. ఏదో మూలంగా ధనం పోగొట్టుకొంటారు. వ్యవసాయరంగాన కొన్ని మార్పులు అవసరం. స్త్రీలకు : నూతన వ్యవహారాలు తెలిసికొనుటకు, ఉద్యోగంలో పై యంతస్థు ఆశించుటకు అనువైన వారం.

★తుల:—ప్రజారంగంలో మీసేవ గుర్తింపుకు రాదు. అవివేకంతో త్వరపడినాము, అని అనుకోక పోరు. వస్తుసేకరణకు బదులు విలువగల వస్తువులు పోగొట్టుకొనే అవకాశం కూడా లేకపోలేద స్త్రీలకు: కుటుంబానందం లోపించటం, ధనాభావం చెప్పదగిన వారం.

★వృశ్చికం :— ఎన్నో మార్గాలుగా ధనం అందవలసి ఉన్నది గదా! సమయానికి చేతికి అందే మార్గం కనిపించదు. ఇందలకు తోడు, ఇతరులకు ధనం యివ్వవలసిన పరిస్థితి యేర్పడగలదు. పెట్టుబడి తక్కువ కావటంతో వ్యాపార లోపం కూడా కనిపిస్తుంది. స్త్రీలకు : క్రీడావనిలో, కొందరకు రాజకీయ రంగాన అవకాశాలుంటాయి.

★ధనుస్సు :— సర్వసామాన్యంగా ఒకానొక కార్యం నెరవేరవలసినది, అనుకూల కాలం కానందున జరిగే మార్గంలేదు. వస్తుసేకరణకు అనుకూలం గాదు స్త్రీలకు : రచనావిధానం ఫలితానికి రావటం, పేరు పెంపొందే మార్గం లేకపోలేదు.

★మకరం :— మీ పచ్చ చూచి ఒర్వలేని వారుంటారు. వ్యవసాయ రంగాన, మీకు గల అవకాశాలను చూచి అయిష్టతచూపేవారుంటారు. చాలమందికి ఉద్యోగమందు అనుకూలత సాధించగలవారం, స్త్రీలకు : శుభకార్యాలోచనలకు, ఉద్యోగ ప్రగతికి అనుకూల వారం, గ్రహించండి.


★కుంభం:—మీకున్న పలుకుబడిని ఉపయోగించి ముందుకు పోయే అవకాశము గలవారం. ప్రయత్నించి మేలు సంపాదించుకోండి. చాలమందికి చిన్నవో, పెద్దవో ప్రయాణాలు సంభవం. సాగించండి మేలున్నది. స్త్రీలకు : రచనా విధానం ఫలిస్తుంది. ఉద్యోగ ప్రాప్తి కొందరకు చెప్పదగిన వారం.

★మీనం : మీ ప్రయత్నాలు ఫలవంతం కాగలవు. మీకు ఉద్యోగ ప్రాప్తికి అనుకూలం. నూతన వస్తుసేకరణకు సర్వానుకూలమైన వారం. ఉత్తరాల మూలాన భూ, గృహ, వ్యవసాయ సంబంధమైన, నూతన విషయాలు తెలిసికొంటారు. స్త్రీలకు: శుభ వ్యవహారాలకు అనుకూలం, గ్రహించి త్వరపడండి. కించిత్తు ధనలబ్ధికి అవకాశం గలవారం.

- విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

కార్టూనిస్టులకు, రచయి(త్రు)తలకు సూచనలు

బిNరెడ్డి



సీరియల్

మనస్సు కథ

వాసిరెడ్డి సీతాదేవి

(గత సంచిక తరువాయి)


"ఒక ఏడాది వరకూ — నాకు పెళ్ళయిన సంగతి మేరికి తెలియనివ్వలేదు. అదే సంవత్సరం దసరా సెలవుల్లో ఇద్దరం మరో ఊరు ట్రాన్స్‌ఫర్ చేయించుకొన్నాము ఆ సారి వెయ్యి రూపాయలు ఖర్చయింది. ఆ కొత్త ఊళ్ళోనే మేరికి గర్భస్రావం చేయించడానికి ప్రయత్నించాను. కాని అప్పటికే ఆలశ్యం అయిపోయింది ఐదోనెల. తల్లి ప్రాణానికి ప్రమాదం అని చెప్పారు. ఆ ప్రయత్నం మానేశాను. మేరి ప్రసవించి ఆడపిల్లను కన్నది రెండు పోర్షన్లు గల ఒక ఇల్లు చూసి అందులోకి మారాము. ఒక భాగంలో మేరి ఉండేది. స్కూలు రికార్డులో మేరికి పెళ్ళయినట్టు నమోదు చేయించాను. ఆమె భర్త మిలటరీలో ఉన్నట్టు చెప్పి లోకం కళ్ళు కప్పాము. మేరి ప్రసవించిన వారంరోజులకు నాకు వివాహమైన సంగతి చెప్పాను. ఆమె ముందు ఏ నుయ్యో గొయ్యో చూసుకుంటానన్నది పేరుకు మాత్రమే నా పెళ్లి జరిగిందని, అసలు నా'అర్ధాంగి మేరియే అని ఆమెను ఒప్పించాను చివరకు మేరీ జీవితంతో రాజీపడింది. ఆమెకు జరిగిన అన్యాయానికి నా అంతరాత్మ ఘోషిస్తూనే ఉంది. ఆనాటి నుంచి మేరికి ఏ లోపమూ చేయలేదు. ఆమె నా పట్టపురాణి అయింది ఆమె మాట జవదాటలేదు ఆమె ఏది చెయ్యమంటే అది చేశాను ఆ సంవత్సరం వేసవి సెలవులకు మూడంటే మూడురోజులే మా వూళ్ళో ఉండొచ్చాను అప్పటికి నా భార్య కాపరానికొచ్చి కోడరికం చేస్తూవుంది ఆమె అంటే నాకు మనసులో ఏహ్యభావం చోటు చేసుకొంది. రక్తమాంసాలున్న మనిషిలా అనిపించేదికాదు అత్తమామలకు వండి వార్చే యంత్రంలానే ఆమె నాకు కన్పించేది! సరైన ఇల్లు దొరకలేదని వంకచెప్పి ఒక ఏడాదిన్నరపాటు కాపరానికి తీసుకెళ్ళలేదు. అత్తమామల వెట్టిచాకిరీకి అంకితమయిపోయి మా ఊళ్ళోనే ఉండిపోయింది సంక్రాంతి పండగ మూడురోజులుందనగా, హఠాత్తుగా మా నాన్న, మామగారు నా భార్యను తీసుకొచ్చి ఇంట్లో దిగారు వాళ్ళకు మేరీతో నా వ్యవహారం కొంతవరకు తెలిసినట్టే ఉంది అందుకే అర్ధాంతరంగా నా భార్యను తీసుకొని దిగారు.

పండగ వెళ్ళాక నా భార్యను దిగవిడిచి వియ్యంకులు ఇద్దరూ వెళ్ళిపోయారు ఒక భాగంలో నా భార్యతో కాపురం, అదే ఇంట్లో రెండో భాగంలో మేరీ తన బిడ్డను పెట్టుకొని ఉంటుంది. నా భార్య కాపరానికి వచ్చాక మొదటి ఆరునెలలు మేరితో నా సంబంధం గోప్యంగానే ఉంచాము. నా భార్యకు మనసులో ఏ ముందో ఏమో? కాని బయటికి ఏ మాత్రం అనుమానాన్ని ప్రకటించేదికాదు. మే రెండవ వారంలో పిల్లలకు పరీక్షలయిపోయాయి. సెలవులిచ్చారు అప్పటికి నా భార్యకు నెల తప్పింది సెలవుల్లో తీసుకెళ్ళి పుట్టింట్లో వదలివచ్చాను. మధ్యలో రెండుసార్లు మాత్రమే చూసొచ్చాను. ఆమె ఆరోనెల గర్భవతిగా ఉన్నప్పుడు ఒకసారి, రెండోసారి ప్రసంచినప్పుడు. నా భార్యను పుట్టింటికి పంపించాక మేరీకీ నాకూ పూర్తిగా స్వేచ్ఛ దొరికింది. అంతకుముందు ఆరు నెలలు చాటుమాటుగా సాగిన వ్యవహారంతో మేరీ విసుగెత్తిపోయింది ఆమెలో ఓర్పూ సహనం నసించి పోయాయి సమాజాన్ని చూసి భయపడటం మానేసింది. పాపభీతి అనేది ఏ కోశానా లేకుండా పోయింది. తెగింపుగా ముందుకొచ్చింది. ఆమే అసలు భార్యగా ప్రవర్తించసాగింది అప్పటికి మేరీకూతురు సునందకు ఏడాది వెళ్ళిపోయింది. సంవత్సరం నాలుగు మాసాలు. ముద్దుముద్దుగా మాటలు నేరుస్తోంది సునంద నా గుండెలమీదే పెరిగింది. నా వళ్ళోనే ఆడింది. నా భుజాలమీదే గెంతింది. ఆ పిల్లఅంటే నాకు పంచప్రాణాలు. సునంద తల్లికి నేను చేసిన ద్రోహం నా అంతరాత్మను పట్టి పీడిస్తుండంవల్ల నేమో కావొచ్చు! మేరి బిడ్డమీద మమకారం పెంచుకొన్నాను పాపకు సునందా అని నేను పెట్టిన పేరు మేరీకి నచ్చినట్టులేదు మేరీ రోజీ అని పిలుచుకునేది. రాజీమార్గంగా పిల్లకు సునందారోజి అని నామకరణం చేయడం అయింది సునందా అన్న పేరు పాపకు పెట్టడం నా కల్మషాత్మ ప్రోద్బలమే కావొచ్చు! నాభార్య భూదేవి కన్నబిడ్డ బాలసారకు నేను రావడానికి వీల్లేదని, శెలవు దొరకలేదని మామ గారికి రాశాను. పేరుకూడా వాళ్ళనే పెట్టుకో మన్నాను. వాళ్ళేపేరు పెట్టుకున్నా నాకు సమ్మతమే నని తెలియజేశాను.

దీపావళిపండగ వెళ్ళగానే భూదేవి మూడునెలల సుజాత నెత్తుకొని వచ్చింది. మామ అవతల అర్జంటు పనులున్నయ్యంటూ మూడోరోజు వెళ్ళి పోయాడు. అత్తగారు ఓ నెలరోజులుండి ఆమెకు ఇక్కడినీళ్ళు పడటంలేదని చెప్పి వెళ్ళిపోయింది. మా అత్తగారున్న ఆ నెలరోజులూ మేరీ తుమతుమ లాడు తూండేది పక్క వాటాలోంచి కోడిగుడ్డు డొల్లలూ, చేపచెక్కుళ్ళూ మా పెరట్లోకి విసురుతుండేదిమేరీ. ఎల్లిమీద పిల్లిమీదపెట్టి భూదేవిని, వాళ్ళ అమ్మనూ తిట్టూవుండేది. చూస్తూ కుక్కినపేనులా వుండి పోయేవాడిని. మా అత్తగారు వెళ్లిపోగానే మేరీకి సామ్రాజ్యమే హస్తగత మయినట్టయిపోయింది. రోజులు చకచకా గడుస్తున్నాయి. భూదేవి వంట మనిషి స్థానానికి నెట్టివేయబడింది. మేరి యజమానురాలి స్థాయిని అందుకొన్నది. నేను ప్రేక్షకుడిగానే వుండిపోయాను. మేరీ కూతురు సునంద మా ఇద్దరిమధ్యా గారాబంగా పెరిగింది. సునంద దాదాపు తండ్రిబిడ్డగానే తయారయింది. దానికి విరుద్ధంగా సుజాత తల్లిబిడ్డగా తయా రయింది. సుజాత నావళ్ళో ఉండటంచూసి సహించ గలిగేదికాదు సునంద. గిల్లి జుట్టుపీకి పంపించేది. సునందను ఒకటి రెండుసార్లు అలా చేయకూడదని మందలించాను. ఒకసారి కొట్టడంగూడా జరిగింది ఆరోజు మేరి ఇల్లుపీకి పందిరేసింది. పెద్ద రచ్చ చేసింది నాపని అడకత్తెరలోని పోక చందమైంది. మేరీని గట్టిగా మాట్లాడితే అసలుకే ఎసరుపెట్టే స్థితికి వచ్చింది. తనకు పెళ్ళి అయినట్టు సర్వీసు రిజిష్టర్‌లో నమోదుచేసిన సంగతి బయటపెట్తా నని బెదిరించింది. పై అధికారులకు పిటిషన్‌పెట్టి గుట్టు బయటపెట్తానని బెదిరించింది. కోర్టుకు వెళ్తానని బెదిరించింది. నాపని తేలుకుట్టిన దొంగ చందమయింది. ఆమెకు పూర్తిగా లొంగిపోయాను బానిసయపోయాను. నాభార్య బానిసకు బానిసయి పోయింది. మేరీ అదరింపులకు బెదరింపులకు సుజాత హడలిపోయేది. నా దగ్గరకు రావడమే మానేసింది. ఇంట్లో మేరీ మాట వినిపిస్తే పరుగులు తీసి తల్లి కొంగుచాటున దాక్కునేది.

ఇలా ఉండగా మేరికి ట్రాన్స్‌ఫర్ అయింది ఈసారి డబ్బుతోకూడా పని జరగలేదు. మా ఇద్దరి

జరిగిన కథ — 23 : శివప్రసాద్‌కి ఇంతకుముందే పెళ్లయిపోయిందనీ, ఆమె పేరు సునందనీ, పుష్కర స్నానాలకు వెళ్లి కృష్ణానదిలో మునిగిపోయిందనీ, అప్పట్నుంచీ పిచ్చివాడయ్యాడని చెప్తాడు శరత్ సుజాతకు. తనకింకా పెళ్లి కాలేదనికూడా చెప్తాడు. ప్రసాద్‌కి పిచ్చి అని నమ్మించి సుజాతను మద్రాసు తీసుకొచ్చి అసలు పిచ్చిదైన ఆమెకు అసలయిన ట్రీట్‌మెంట్ సాగిస్తుంటాడు శరత్ సుజాత తండ్రిని పిల్చుకురమ్మని శరత్ శివప్రసాద్‌ని పంపుతాడు. సుజాత వేష భాషల్లో, హావభావాల్లో రోజాను అనుకరిస్తుంటుంది. క్లినిక్ థెరపీ రూంలో సుజాత బల్లమీద పడుకొనివున్నది. డాక్టర్ రోజా రీడింగ్స్ నోట్ చేసుకొంటూవుంటుంది. డాక్టర్ శరత్‌బాబు సుజాతను హిప్నటైజ్ చేస్తుంటాడు క్రమంగా సుజాత మస్తిష్కం, వ్యక్తిత్వం శరత్ వశమవుతాయి. శరత్ అడిగే ప్రశ్నలకు సుజాత తండ్రి పరబ్రహ్మరావ్ ఆమె చిన్నతనంలో జరిగిన సంఘటనలు చెప్తుంటాడు.





సంబంధం పై అధికారులదాకా వెళ్ళింది స్కూల్లో నా దగ్గర పనిచేసే టీచర్లే కొందరు ఆకాశరామన్న ఉత్తరాలు రాసి, పనిగట్టుకు ప్రచారం చేశారు మేరి ససేమిరా ఆ ఊళ్ళో చేరనన్నది తప్పనిసరయితే రాజీనామా అయినా చేస్తానని కూర్చొన్నది. సెలవు పెట్టి ఇంట్లోనే కూర్చొంది నా పరిస్థితి మీకు చెప్పాను కదా ? ఆమె ఇష్టప్రకారమే నేను గంగిరెద్దులా తల ఊపవలసి వచ్చింది మేరి సెలవుపెట్టి ఇంట్లో కూర్చోవడంతో సుజాత తల్లి ఫుల్‌టైం సర్వెంట్ అయిపోయింది ఆ కాస్త స్వాతంత్రం కూడా హరించుకుపోయింది మేరికి నాకు ఉన్న సంబంధం పూర్తిగా బయటపడిపోయింది. ఆ వున్న కాస్త ముసుగూ తొలగిపోయింది తోటి టీచర్లూ, చుట్టుపట్ల ఉన్నవాళ్ళు మా గురించి గుసగుసలు మాట్లాడటం మానేశారు. సమాజాదృష్టితో మేరి నా భార్య గాకపోయినా నా మనిషిగా అంగీకరించబడింది " మేరి సెలవుపెట్టి ఇంట్లో ఉండటంతో ఇంట్లో కొత్త సమస్యలు ఎదురైనాయి భూదేవి పరిస్థితి దుర్భరమైంది. అస్తమానం బిడ్డను కౌగలించుకుని ఏడుస్తూ కూర్చునేది రాను రాను వంటావార్పుకూడా మానేసింది ఎన్నో విధాల నచ్చచెప్పడానికి ప్రయత్నించాను బతిమాలాను. బామాలాను. అలా చేసిన కొలదీ ఆమెలో మొండితనం ఎక్కువయింది. విసిగిపోయాను ఓ రోజు స్కూలునుంచి తిరిగి వచ్చేసరికి ఇంటి ముందు జనం చేరివున్నారు. లోపల భూదేవి మేరి జుట్లు జుట్లు పట్టుకొని కిందపడి దొర్లుతున్నారు సుజాతా, రోజీ పిల్లలిద్దరూ హృదయం విదారకంగా ఏడుస్తున్నారు. ఇద్దర్నీ విడదీసి వేరుచేశాను తలుపులు బిగించాను. బయటికూడిన జనం నిరాశగా వెళ్ళిపోయారు

భూదేవి, మేరీ మధ్య ఘర్షణ కొనసాగుతూనే ఉంది. నాకు మానసిక శాంతి లేకుండాపోయింది. స్కూలు వదిలాక ఇంటికి రావడం అంటేనే భయంగా ఉండేది. సుజాత తల్లి బాగా మొండికేసింది. వెనకటి భయసంకోచాలు ఆమెలో ఇప్పుడు లేవు. తనైనా ఉండాలి అదైనా ఉండాలి అనే ధోరణినుంచి భూదేవి మరో అడుగు ముందుకు వేసింది. ఆ . . ...ముండ యీ ఇంట్లో ఉండటానికి వీల్లేదనే ధోరణికి వచ్చింది. దానికి జవాబుగా మేరీ బూతులతోనే సత్కరించేది మధ్యమధ్య యుద్ధ విరమణ సంధుల్లాంటివి జరుగుతుండేవి. కోల్డ్‌వార్స్ జరుగుతూ ఉండేవి.

సునందకు ఆరేళ్ళు నిండాయి ఆరోజు సునంద పుట్టినరోజు. కూతురు పుట్టినరోజు పండక్కు చాలా ముందునుంచే ఏర్పాట్లు చేసుకొంటూవుంది మేరి. సునందకు పుట్టినరోజు పండక్కు ఎలాఅయినా గొలుసు చేయించమని ఒత్తిడిచేస్తూ వుంది మేరి. అంతకుముందు వారం పదిరోజుల్రకితం భూదేవి కాసులపేరు విరిగిపోతే కంసాలికి ఇచ్చివచ్చాను భూదేవి కాసులపేరు చెడగొట్టించి ఆ బంగారంతో తనబిడ్డ సుజాతకు రెండుజతలగాజులు, ఒకగొలుసూ చేయించమని కోరింది మిగిలిన బంగారంతో తనకు సన్నగొలుసు చేయించమంది. ఆ కాసులపేరు వాళ్ళ పుట్టింటి తరతరాల ఆస్తి.

సునంద పుట్టినరోజు ఇంకో మూడురోజు





లుందనగా సునందను ముందు పెట్టుకొని మేరీ వచ్చింది. "ఇంతకీ నాబిడ్డ ముచ్చట తీరుస్తున్నారా లేదా? తేల్చి చెప్పండి?" అంటూ మేరి నన్ను నిలేసి అడిగింది. పసిదాని ముఖంచూస్తూ నేను కాదనలేక పోయాను. ప్రావిడెంట్‌ఫండ్ లోన్‌తీసుకొని భూదేవి బిడ్డ సుజాతకు గాజులు చేయిద్దామనే ఉద్దేశ్యంతో భూదేవి బంగారంతో సునందకు గొలుసు చేయించి సునంద పుట్టినరోజుకు తీసుకొచ్చి ఇచ్చాను ఇది భూదేవి ఎలాగో పసిగట్టింది. కంసాలివద్దకు పరుగెత్తి కెళ్ళి విషయం తెలుసుకొంది. సాయంకాలం స్కూలునుంచి తిరిగొచ్చేసరికి ఇంట్లో పెద్దగొడవ జరుగుతూవుంది. మేరీ స్నేహితులు, సునంద క్లాస్ మేట్సు పుట్టినరోజా ఫంక్షన్‌కు వచ్చేవేళ కూడా అయింది. భూదేవికి నచ్చచెప్పడానికి ప్రయత్నించాను. తన బంగారంతో చేయించిన గొలుసది. తన బిడ్డకే ఇచ్చేయమని అల్లరిపెట్టింది. నెత్తిబాదుకుంటూ శోకాలు తీసింది. గెస్ట్సు వచ్చేస్తున్నారు. అయినా ఆమె నోరు మూయించడం నాకసాధ్యమయింది. కొత్తబట్టలు కట్టుకొని స్నేహితుల కోసం ఎదురు చూస్తున్న సునంద మెడలో ఉన్న గొలుసు తీసుకోవ డానికి ప్రయత్నించింది. నా సహనానికి హద్దులు చూసింది. పిచ్చికోపం వచ్చింది. వెర్రివాణ్ణయి పోయాను. భూదేవిని వడిసిపట్టాను. వంగదీసి పిడికిళ్ళు బిగించి బాదాను. కాళ్ళకు అడ్డంపడ్డ సుజాత తల్లిని నేలమీద బరబరా యీడ్చుకెళ్ళి దొడ్లో పడేశాను. ఇదంతా చూస్తూ వెక్కి వెక్కి ఏడుస్తున్న సుజాతను దగ్గరకు తీసుకొన్నాను. మరు క్షణంలో భూదేవి ఆడపులిలా నా మీదకు దూకి బిడ్డను లాక్కుంది. సుజాతకు తొడిగిన కొత్త గౌను విప్పి చింపి ముక్కలు ముక్కలు చేసింది. పాతగౌను వేసింది. బిడ్డ నెత్తుకొని పెరట్లోబాదం చెట్టుకింద కూర్చుంది.

అప్పుడే ఇంటి ముందు గుమ్మంలో రంగుల దీపాలు వెలిగాయి. మేరి ఉత్సాహంగా అతిధుల్ని రిసీవ్ చేసుకొంటూ ఉంది. సరిగా ఏడు పదిహేనుకు బర్త్‌డే కేక్‌కు గుచ్చిన ఆరు క్యాండిల్స్‌ను ఊది సునంద కేక్‌ను కట్‌చేసింది. పిల్లలంతా హేపీ బర్త్‌డే టు యూ అంటూ పాడుతున్నారు. సునంద నోట్లో మేరి కేక్‌ముక్క పెట్టింది. నేను చిన్న

మనసు కథ

పీస్ తీసుకొని సునంద నోటికి అందించటానికి వంగేను.

"అంకుల్ ! సుజీకి కేక్‌పెట్టవా ?" సునంద నా చెవిలో మెల్లగా అన్నది. నా గుండెలు బద్ద లయినాయి నా కడుపు తరుక్కుపోయింది. పసివాళ్ళకున్న ఆప్యాయతలు పెద్దవాళ్ళకు కరువై నాయి. రాగద్వేషాలకు అతీతమయిన ఆ పసికందులో నాకు సాక్షాత్తు బ్రహ్మ స్వరూపం కన్పించింది. సునంద పెద్ద కేక్‌ముక్క తీసి నాకిస్తూ "ప్లీజ్ అంకుల్ ! సుజీకి పెట్టండి అంకుల్ !" అన్నది.

పెరట్లో బాదం చెట్టుకింద చీకట్లో ముసుగు పెట్టుకొని కటిక నేలమీద బిడ్డను కడుపుకు పొదువుకొని పడుకొనివుంది భూదేవి. ఉదయం నుంచి పచ్చిమంచినీళ్ళుకూడా ముట్టలేదనుకొంటాను. ప్రాణం కొషకొచ్చి కడపట్టినట్టుంది. మాగన్నుగా పడుకొని ఉంది. సుజాతను మెల్లగా తల్లినుంచి వేరుచేశాను. సుజాత మెలకువుగానే ఉంది. ఉలిక్కి పడి చూసింది. పిల్ల వళ్ళు కాలిపోతూ ఉంది. నా గుండెలు అవిసిపోయాయి. హృదయం క్షోభించి పోయింది. సుజాతను ఎత్తుకొని గుండెలకు హత్తు

డొనేషన్

మూడొంతులు నిరక్షర కుక్షులున్న ఈ దేశంలో

అక్షరాస్యుల్ని లక్షలకి లక్షలు

పెంచాలన్న సదుద్దేశంతో కాబోలు

చిన్నారి పొన్నారి బాలల

చిట్టిచేతుల్లోంచి

కేజీ క్లాసులో సీటు కోసం

వేలకు వేలు తీసుకుంటున్నారు

ఆ డబ్బుతో కాలేజీలు కట్టేసి

అందర్నీ విద్యావంతుల్ని చేస్తాం అంటూ.

— మల్లిక్

కొన్నాను. కేక్‌ముక్క నోటికి అందించాను. ఆప్యాయంగా నోరు తెరచిన సుజాత అంతలోనే పళ్ళు బిగించేసింది. నోట్లో ఉన్న కేక్‌ను బయటికి ఊసేసింది. నా చేతుల్లోనుంచి గింజుకొని కిందకు జారింది నాకు ఆశ్చర్యమేసింది. క్షణం క్రితం రాగద్వేషాలు పసిహృదయాలకు అంటవు అనుకొన్నాను. కాని సుజాతలో కన్పించిన ద్వేషం, కసి, పగ నన్ను నిశ్చేష్టుని చేసేశాయి. అప్పటికి సుజాత వయస్సు ఐదు నిండలేదు. నాలుగు సంవత్సరాల ఆరు మాసాలే. ఇంత పసిమనసులోకూడా అగ్నిగుండాలు దాగి ఉంటాయని ఊహించలేకపోయాను. అంతలోనే తల్లి లేచివచ్చి సుజాతను..." పరబ్రహ్మారావు కథనం ధారావాహికంగా తెలుగు నవల సీరియల్లా సాగిపోతూంది.

"సుజాతా ! ఓ సుజాతా ?"

సుజాత పలకలేదు.

శరత్‌బాబు ఆదుర్దాగా బల్లమీద పడుకొని ఉన్న సుజాత మొహంలో మొహంపెట్టి మళ్ళీ పెద్దగా పిలిచాడు.

"సుజాతా ! ఓ సుజాతా !"

"ఊఁ !"

"వింటున్నావా ?"

"వింటున్నాను."

"ఆ మాట్లాడేది ఎవరూ?"


"పరబ్రహ్మారావు !"

"ఆయన నీ తండ్రి."

"కాదని ఎవరన్నారూ ?" సుజాత ఎదురు ప్రశ్న శరత్‌బాబు నషాళానికి అంటింది. తల పంకిం చాడు. సుజాతకేసి చూశాడు. అతడి కళ్ళల్లో మెదలిన వెలుగులో సంతృప్తి ఆనందమూ దోబూచు లాడాయి.

"ఓ.కే. సుజాతా! ఐతే విను. మీనాన్న ఇంకా ఏదో చెప్తున్నాడు." శరత్‌బాబు తొలిగి పక్కకు నిలబడ్డాడు.

"ఆ రాత్రి నా భార్యను ఇంట్లోకి తీసుకు రావడానికి నేను చేసిన ప్రయత్నం వ్యర్థమయింది. మేరికూడా వెళ్ళి బతిమాలింది. అర్థరాత్రి దాటాక తనంతట తనే ఇంట్లోకి వచ్చింది. బిడ్డకు పాలన్నం కలిపి నాలుగుముద్దలు తినిపించి మిగతాది పిల్లికి వేసింది. ఇంట్లో ఓ నల్లపిల్లి తిరుగుతూ ఉండేది.



మీ స్నానమునందు ఒక క్రొత్తదనము నిచ్చు
సబ్బు- ప్రేమ్
క్రొత్త
సుకుమారమైన మీ చర్మ సౌందర్యమునకు ప్రేమ్.
దీని పరిమళము స్వచ్ఛమైన నురగ మీ శరీరమును ఆహ్లాదింపజేయును
మీ శరీరమునకు మృదుత్వమునిచ్చు సబ్బు-ప్రేమ్.
Imageads-M-1564
NEW
Prem
REFRESHING SOAP
జయలక్ష్మి
గుంటూరు వారి తయారీ
ప్రేమ్ - తాజాతనము నందించు సబ్బు.



మ న సు క థ

పిల్లతర్వాత పిల్లిమీదే భూదేవి ప్రేమంతా ఇంట్లో అదే తోడూ నీడా, చుట్టం పక్కం అయినట్టు భూదేవి ప్రవర్తించేది అది ఆమె కాళ్ళకు చుట్టు కుని తిరిగేది రోజా దానికి పాలన్నమో, పెరు గన్నమో కలిపివేసేది సుజాత చిన్నప్పట్నుంచీ ఆ పిల్లితోనే ఆడుకునేది

పిల్లికి అన్నంపెట్టి భూదేవి సుజాతను పక్కలో వేసుకొని పడుకొన్నది అప్పటికి నా మనసు కుదుట పడింది అర్ధరాత్రి దాటిపోయింది వెళ్ళి పడుకొన్నాను అలసిపోయి ఉన్నానేమో వెంటనే నిద్ర పట్టింది

నిద్రలో ఎవరో ఏడుస్తున్నట్టు వినిపించింది కలతపడిలేచి కూర్చున్నాను శ్రద్ధగా ఆలకించాను ఏడుపు వినిపిస్తూనేఉంది అది మనిషి ఏడుపులా లేదు కాని మనిషి ఏడుస్తున్నట్టే వుంది ఆగాగి పెద్దగా విన్పిస్తూంది ఆ ఏడుపు వింటుంటే వళ్ళు జలదరించిపోతూవుంది హఠాత్తుగా మనస్సు దేన్నో శంకించింది ఒక్క పరుగులో భూదేవి గదిలోకి పరుగెత్తాను

మంచంమీద నాభార్య కనిపించలేదు! తల్లితో పాటు బిడ్డకూడా కన్పించలేదు ఎక్కడో దూరం నుంచి ఆ వికృతమైన ఏడుపు ఇంకా వినిపిస్తూనే ఉంది ఆ ఏడుపు వినవస్తున్నవైపు నడిచాను వంటగదిలోనుంచి వస్తూన్నట్టుగా అనిపించింది వంటగదిలోకి వెళ్ళి చూశాను అక్కడ ఏమీలేదు ఎవరూలేరు పెరటితలుపు తెరిచాను దొడ్లోకి వచ్చాను అఏడుపు భయంకరంగా, భీతిగా ఒక్కసారి పెద్దగా విన్పించింది బాదంచెట్టు పక్కనఉన్న బావిదగ్గర్నుంచి ఆ ఏడుపు వినిపిస్తూంది పున్నమి వెళ్ళిన విదియచంద్రుడు ఇంకా ఆకాశంలోనేఉన్నాడు బాదంచెట్టు నీడ బావిమీద పడుతూంది వెలుగు నీడలు పొడలుపొడలుగా బావిగట్టుమీద చుట్టూవున్న పళ్ళెంమీద అవరించుకొని వింతగా కనిపిస్తూంది బావిదగ్గరకు ఎలా పరుగెత్తానో నాకు తెలియదు నన్నుచూసి ఏడుపు ఆపేసింది బావిగట్టుమీదనుంచి ఎగిరి పక్కకుదూకింది నల్లపిల్లి!

బావిలోకి తొంగి చూశాను అంతా అయి పోయింది! తల్లీ బిడ్డా వరలబావిలో తేలుతూ ఉన్నారు బిడ్డను బావిలోవేసి నా భార్య భూదేవి ఆత్మహత్య చేసుకొన్నది "

"అబద్ధం! పచ్చి అబద్ధం! ఆయన మాట నమ్మొద్దు డాక్టర్ అది నిజంకాదు!" సుజాత ఉద్రేకంగా అరిచింది

డాక్టర్ శరత్‌బాబుతోసహా గదిలోవున్నవాళ్లంతా అదిరిపడ్డారు

"డాక్టర్ రోజా! స్టాప్ ద టేప్!" శరత్ బాబు కేకవేశాడు డాక్టర్ రోజా డెఫ్‌డ్‌గా అలాగే చూస్తూ ఉండిపోయింది టేప్‌రికార్డర్‌లో టేపు తిరుగుతూనే ఉంది పరబ్రహ్మరావు గొంతు వినిపి స్తూనే ఉంది "అదృష్టవశాత్తు బిడ్డ బతికి బయటపడింది కాని నాభార్య భూదేవి చని—" టేప్ రికార్డర్ ఆగిపోయింది శరత్‌బాబు టేప్ రికార్డర్ ఆపేసి పక్కనేఉన్న రోజాకేసి చూశాడు రోజా చలనరహితంగా కూర్చొని వుంది ఆమె చూపులు ఎటో వున్నాయి

"డాక్టర్! వాట్ హాపెన్డ్ టు యూ? ఏమైంది నీకు?" అంటూ శరత్‌బాబు రోజా భుజం మీద చెయ్యివేసి కుదిపాడు డాక్టర్ రోజా చివాల్న లేచి నిలబడింది

"నథింగ్! ఏమీలేదు!" అంటూ డాక్టర్ రోజా తల విదిలించుకొన్నది శరత్‌బాబు టేప్ రికార్డర్ తెరచి కాసెట్ టేప్‌తీసి తెల్లకోటుజేబులో వేసుకొన్నాడు

హోటల్‌గదిలో పరబ్రహ్మరావుతో ఐదుగంటలు భేటీవేసి, నయానా, భయానా అదిరించి, బెదిరించి, లాలించి, అది సుజాత జీవన్మరణ సమస్యగా ఎత్తి చూపించి తన ప్రశ్నలన్నిటికీ సమాధానాలు రాబట్టు కొని టేప్‌చేశాడు అందులో తనకు అవసరమైన భాగాల్ని ఎడిట్‌చేసి, తనకు అవసరమైన క్రమంలో రీ రికార్డ్‌చేసి, అంతా పదిహేను నిముషాలకు కుదించి టేప్ సిద్ధంచేసుకున్నాడు అందుకే ఆ టేప్ అంత భద్రంగా తన కోటుజేబులోనే దాచుకొన్నాడు డాక్టర్ శరత్‌బాబు

డాక్టర్ శరత్‌బాబు మరో టేప్‌పెట్టి రికార్డర్ ఆన్‌చేసి, తిరిగి సుజాత దగ్గరకొచ్చి నిలబడ్డాడు

"సుజాతా?" శరత్‌బాబు పిలిచాడు

"యస్ డాక్టర్!" సుజాత పలికింది

"మీ నాన్నగారు చెప్పింది నిజం కాదన్నావు నువ్వు చెప్పు జరిగిందేమిటో? ఆరోజు సునంద పుట్టినరోజు నువ్వు చాలా చిన్నపిల్లవు అప్పుడు నీకు ఐదేళ్ల వయస్సే! చిన్నపాపవు గుర్తు చేసుకో. నీకు తెలుసు అసలు జరిగిందేమిటో? ఊఁ చెప్పు ఆరోజు సునంద పుట్టినరోజు —"

"ఆరోజు సునీ పుట్టినరోజు పండగ—" సుజాత ప్రారంభించింది శరత్‌బాబు అంతవరకు బిగపట్టిన గాలి విడిచాడు తిరిగి హాయిగా, తేలిగ్గా గాలి పీల్చు కొన్నాడు

(ఇంకా వుంది)

ఆ!!

ఎక్కడికి
నీ ప్రస్థానం!
ఏట్లోకి, కాట్లోకి!
ఆ!!
అవును
అక్కడయితే
మలినం, శుభ్రం
నీచం, ఉచ్చం
అన్న తారతమ్యాలు ఉండవుగా
అన్నీ ఒక్కలాగే
కలిసిపోతుంటాయి
అందుకని!!

— కే. కిశోరుబాబు
— కే. అశోకుబాబు

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

వి. ఎల్. ఆర్. — గుల్బర్గా

ప్రేమ అనే పదార్థం తెలిసినప్పటినుంచి ఆమె రూపం నా మనస్సులో నిలిచిపోయింది ఎన్నోసార్లు నా ఆవేదన ఆమె ముందు వెల్లడించాలని కాని ఆమె నన్ను అపార్థం చేసుకుంటే అమ్మో! నేను జీవించకలనా ?

★ మీరు జీవించకలరని మీ ఉత్తరమే సాక్ష్యం చెప్తోంది! అయినా ఇలా 'చూసే సినిమాల్లోనూ' చదివే పుస్తకాలలోనూ బ్రతకడం మానేసి — కాళ్ళు నేలకి తగలనివ్వండి స్వామీ. అదీ అసలు జీవించడం.

కె. ఎస్. — జెంగుపూరు

నేను ఒకతన్ని ప్రేమించాను. అతనూ నన్ను ప్రేమించాడు. కాని అనుకోని పరిస్థితులవల్ల కలుసుకోలేకపోయాము. కలుద్దామంటే యింట్లో వారి భయం. ఏం చేయాలి ?

★ తూర్పు తిరిగి దండం పెట్టు చిట్టితల్లీ! ఇంట్లోవాళ్ళ కళ్ళు కప్పి ఆడేది కాదు ప్రేమ. ధైర్యం వుంటే — తప్పయినా ఒప్పయినా నిర్భయంగా చేయకల్గాలి నీదే నిజమైన ప్రేమా గీమా అయితే — యీ భయం ఎందుకు ? అబ్బాయి మీ యింటికి వచ్చి నిన్ను పెళ్లాడుతానని ఎందుకడగలేడు ? (లేక కొంపతీసి ఇద్దరూ ఏ రెండో క్లాసో చదువుతున్నారా ?!)

జె. జి. — బళ్లారి

ఈ సమాజంలో మంచి మనసుతో, ఆప్యాయత, అనురాగంతో ఆదరించి సాటి మనిషిని మనిషిగా ఎదుటి మనిషి కష్టసుఖాలను పంచుకోవాలని ఓ మంచి మనసు కోరుకుంది కాని అది గుర్తించక పోతే ?

★ ఆ ఒలకబోయిన ఆప్యాయత అనురాగం ఆదరణ — ఎవరిమీద — ఆడమనిషిమీదా — మగమనిషిమీదా — అన్నదానిపై ఆధారపడి వుంటుంది — గుర్తించడమూ గుర్తించకపోవడమూ అన్నది!

జి వి. ఆర్. — విశాఖ

మా ఆవిడ నాతో సుఖపడడంలేదని తెలిసింది రాత్రంతా పుస్తకాలు చదువుతూ కూర్చుంటుంది. ఆమె మనసులో తప్పుడు ఆలోచనలు రాకముందే — నేనే...

★ పిచ్చి కుదిరింది రోకలి తలకి చుట్టమన్నాట్ట మీలాంటి ప్రబుద్ధుడే. అసలు సమస్య ఏమిటో తెలుసుకోకుండా ఏకపక్ష నిర్ణయం చేసేసుకోవడం మీ లక్షణంలా వుంది. మీరు మాట్లాడలేకపోతే ఏ జయానాగరాజ్‌గారితోనో సంప్రదించండి. అంతేకాని మీతో సుఖపడడంలేదని మీరే ఆమె కింకో వ్యక్తితో పెళ్లి చేయాలనుకోడాని కావిడేం ప్రాణం లేని బొమ్మా ? లేక — మీ జీవితం సినిమా కథా ?!

కె. కె. — చిత్తూరు

నేను ప్రేమించిన ఆమెకు పెండ్లయింది .. నన్ను చూడకుండా వుండలేనంటుంది. ఆమె భర్తకి యింకో భార్య కూడా వుంది.

★ దేశంలో నైతిక విలువ ఎటు పోతోందోగాని యిలాంటి రెండో భార్యల కథలు — ఎక్కువై పోతున్నాయి. ఎక్కువయిపోతున్నాయన్న బాధకంటే — అవి తప్పనుకోడంలేదే అన్న బాధ ఎక్కువగా వుంది నాకు!

సిహెచ్. ఎస్. ఆర్. — సత్తెనపల్లి

ప్రజలలో మూఢనమ్మకాలు ఎక్కువై పోతున్నాయి ఎందువల్ల ?

★ ఇంకేం చేయలేం అన్న నిస్పృహ ఆవరించడం వల్లనేమో!

బి. జి. కె. — గూడూరు

ఇక్కడి మహిళామండలి ఒక తీర్మానం చేసింది. వ్యభిచార నేరానికి ఒక్క స్త్రీలనే కాదు పురుషులని కూడా శిక్షించాలని.

★ నిజమే. ఈ విషయాన్ని చాలాకాలం నుంచి ఎన్నెన్నో మహిళా సంఘాలు ఘోషిస్తూనే ఉన్నాయి. రైడ్ జరిగితే మగవాళ్ళు పిల్లుల్లాగ పారిపోవడం, ఆడవాళ్లపై జులుం చేసి స్టేషనుకు పట్టుకు పోవడం — చాలా అసహ్యంగా లేదూ ?

షణ్ముఖ — సునాబేడ

శీలాన్ని బజారుకి యీడుస్తున్నా అవమానాలు భరిస్తూ కన్నీటిని దిగమింగుకుంటూ అతని సుఖం కోసం తను బ్రతుకుతూ బలి చేసుకుంటూ గడపడమేనా నేటి స్త్రీజాతి గొప్పతనం ?

★ కాదు!

కె వి ఆర్. — రాజమండ్రి

కొత్తదనం లేని దేనికీ విలువ లేదంటాను. మీరు ?


★ కొత్త అయినంత మాత్రాన పాతకంటే మెరుగై తీరాలని లేదంటాను!

జి. ఎమ్ — హైదరాబాదు

కీర్తి గొప్పతనానికి పై మెట్టు అంటాను. మీరేమంటారు ?

★ కీర్తి నిజమైన గొప్పవానికి కాస్త మేధస్సుకి సుగంధం చేర్చినట్టు కాని అదే — సాదావాళ్లకి — గమ్యం! కీర్తి వేరు, ప్రచారం వేరు.






ఆదర్శం కోసం
పోలిశెట్టి డిబయ్యా

'బుద్బుద ప్రాయమైన జీవితానికి అర్థం కల్పించేది ఆదర్శం' అని ఎన్నోసార్లు క్లాసులో చెప్పాను.

కొందరు విద్యార్థులు అసలు వినరు. మరి కొందరు విని మర్చిపోతారు. కానీ శారద అలాంటిది కాదు.

క్లాసులో చెప్పిన ప్రతి మాటనీ ఆచరించి చూపేది.

అనంత కాలప్రవాహంలో నే జేసిన ఇరవై ఏళ్ళ ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో శిష్యులు, శిష్యురాండ్రు.

కానీ శారద శిష్యురాలేకాదు. ఆ వూర్లో కాపరం పెట్టినప్పటి నుండి నీడలా మా వెంట వుంటూ మా బాగోగులు పట్టించుకొనే ఆత్మ బంధువు. మా ఆవిడ శారదను స్వంత కూతురులా చూసేది. నాకూ అంతే.

స్కూలు ఫైనల్ ప్యాసై ఇంటర్‌లో గెంతి బి.ఏ.లో ప్రవేశించినా శారద మునుపటిలా మా ఇంటికి వస్తూండేది.

మా ఆవిడతో ఇంటి పనులు, వంట పనులు చర్చించి మా అమ్మాయి కమలకో కథ చెప్పందే శారద వాళ్ళింటికి వెళ్ళేది కాదు.

ఆ రోజు సాయంకాలం. వారపత్రిక తిరగేస్తున్న నేను తలెత్తి చూశాను.

ఎదురుగా శారద, ఆమె కళ్ళల్లో కన్నీళ్ళు.

'ఏమ్మా శారదా, చదువుకొన్నదానివి. సమస్య లుంటే సావకాశంగా పరిష్కరించుకోవాలిగానీ ఇలా కన్నీళ్ళు పెట్టుకోగూడదు. ఇంతకూ నీకు వచ్చిన కష్టమేమిటి' అడిగాను.

'ప్రస్తుతము నా ముందర నిల్చొన్న సమస్యకు పరిష్కారం కన్పడ్డంలేదు మాష్టారూ. మా నాన్నగారు నన్ను ఫారెన్ రిటర్న్‌డ్ డాక్టరుకిచ్చి, పెళ్ళి చేస్తానంటున్నాడు. రేపే అబ్బాయి నన్ను చూడ్డానికి వస్తున్నాడు. అసలు నాకు పెళ్ళంటే ఇష్టంలేదు. పెళ్ళి చేసుకొని పిల్లలని కనడమేనా స్త్రీ జీవిత పరమార్థం. నా కాళ్ళమీద నేను నిలబడాలి. సంఘంలో గుర్తింపు తెచ్చుకోవాలి. గొప్ప రచయిత్రిగా పేరు తెచ్చుకోవాలి. సంఘసేవ చెయ్యాలి. ఎలాగైనా మా నాన్నగారికి నచ్చజెప్పి నాకీపెళ్ళి జరక్కుండా చూడండి'' అంటూ శారద వెక్కివెక్కి ఏడ్చింది.

నేను ఇన్నేళ్ళ భార్యాపిల్లలతో సంసారం చేసినా రాని అనుభవాన్ని నూరుపాళ్ళూ వూహించి చెప్తున్న శారదను చూసి నేను అవాక్కయిపోయాను.

శారద ఇంటికెళ్ళింది. ఆమె మాటలు నా చెవుల్లో గింగురుమన్నాయి. ఆవేళ రాత్రే శారద ఇంటికెళ్ళాను.

ఉజ్జ్వల భవిష్యత్తుండే శారదకు అప్పుడే పెళ్ళి చేయద్దనీ ఆవిడ నాన్నగారికి నచ్చజెప్పాను. శారద నాన్న ఒప్పుకొన్నారు. పంతుళ్ళు తమ మాట నెగ్గించుకోవడంలో పరమ నేర్పరులు కదా. ఆమెకు మహోపకారం చేసినవాడిలా తెగ మురిసిపోయాను.

* * *

శారద చదువు సాఫీగా సాగింది. ఎం.ఏ. లో ఫస్టు క్లాసు తెచ్చుకొని స్థానిక కాలేజీలో లెక్చరరయింది ఆవిడ బాధ్యతలు పెరిగాయి. దాంతో మా ఇంటికి ఆవిడ రాకపోకలు తగ్గాయి.

కాలచక్రంలో ఐదేళ్ళు గిరుక్కుమన్నాయి. చాలా కాలం పిమ్మట శారద మా ఇంటికొచ్చింది. మా ఆవిడ చాలా సంతోషపడింది. శారదకు ఇంకా పెళ్ళి కాలేదని నా కదోలావుంది. అయినా నోరుతెరచి ఆమెను అడగలేకపోయాను. ఎంత సన్నిహితమైనా పెరిగిన ఆమె వయస్సు ఆమెకూ నాకూ మధ్య కనుపించని అడ్డుగోడలేవో నిర్మించింది.

నన్ను పదహారణాలూ అర్థం చేసుకొన్న మా శ్రీమతి నా మనసులోనిమాట అందుకొంది.

'శారదా ! నీ పెళ్ళి విషయం ఎందాకావచ్చింది ?

'ఎక్కడేసిన గొంగడి అక్కడేవుంది అమ్మయ్య గారూ' అంది శారద. నోరు విప్పడానికి నాకు కాస్త దారి దొరికింది.

'ఇంకా ఆలస్యంచేసి లాభంలేదమ్మా, ఏ వయసులో జరగాల్సిన ముద్దూముచ్చట ఆ వయసులో జరిగితేనే బావుంటుంది ఆదర్శాలు చెప్పకోడానికే తప్ప ఆచరించడానికి పనికిరావు. ఆదర్శాల బరువు పెరిగేదే కాని తరగదు. కాలప్రవాహానికి ఆదర్శాల ఇసుక మేటలు విరిగి కరిగిపోతాయి. నిన్ను పెళ్ళి చేసుకొంటానన్న డాక్టరు అమెరికాలో హాయిగా పిల్లా పాపలతో కాపురం చేస్తున్నాడు. పెళ్ళి ఒక సాంఘిక నియమం. అది ఓ బస్సులాంటిది. ఒకప్పుడు నీ అంతట నువ్వు ఆ బస్సును వదిలేస్తే మరొకప్పుడది నువ్వు అందుకోవాలన్నా అందకుండా స్టేషను దాటి పోతుంది. ఆ బస్సు తప్పిన వాళ్ళంతా సంఘంలో బోసి కొయ్యల్లా మిగిలిపోతారు' అంటూ క్లాసులో చెప్పే నీతి పాఠంలా గుక్క తిప్పకోకుండా చెప్పేశాను.

శారద ముఖంలోని మార్పు ఆమె చేసిన పొరబాటును గుర్తుకు తెచ్చినట్లు నా కనిపించింది.

'అవును మాష్టారూ ! మీరు చెప్పింది అక్షరాలా నిజం. అలా ఆలోచించి నేనొక నిర్ణయానికొచ్చాను. మా కాలేజీ ఇంగ్లీషు లెక్చరర్ రవిని పెళ్ళి చేసుకోవా లనుకొన్నాను. ఆయన ఒప్పుకొన్నారు. మా నాన్నగారు సరేనన్నారు. కానీ ... ' అంది శారద.

'ఇంకా కానీ ఏమిటమ్మా. శుభస్య శీఘ్రమ్' అన్నాను.

'నేను చెప్పేది సాంతం వినండి' అంటూ పర్సులోంచి కాగితం తీసి నా చేతిలోపెట్టి చదవమంది.

కళ్ళజోడును సరిచేసుకొని కాగితం తెరిచాను.

'ప్రియమైన శారదకు,

విమల నమస్కారాలు. మీరు రవికి కాబోయ్ శ్రీమతి. అతణ్ణే నమ్మికొని సర్వస్వాన్ని అర్పించు కొన్న ప్రియురాలిని నేను. మేమిరువురం ప్రేమించుకొన్నాం. పెళ్ళి చేసుకోవాలనుకొన్నాం. ఎం ఏ. ప్యాసయి నాలుగేళ్ళయినా నాకురాని ఉద్యోగం మామధ్య దూరాన్ని పెంచింది. నన్ను కాదని మీ సంపాదనను చూసి మిమ్మల్ని పెళ్ళి చేసుకోవా లనుకొన్నాడు రవి. సాటి స్త్రీ ప్రేమను గౌరవిస్తా వనే ఆశతో ఈ వుత్తరం వ్రాస్తున్నాను. పూర్వా పరాలు నిర్ణయించే బాధ్యతమీదే ... ఇట్లు

మీ విధేయురాలు
విమల

ఉత్తరం చదివేశాను.

'మరో స్త్రీ జీవితంలో నిప్పులుపోసి నేను సుఖించాలని లేను. అందుకే దిక్కుతోచక మీ సలహా కోసం ఇలా వచ్చేశాను' అంది శారద.

ఆమె చేస్తున్నది తప్పని, రవిని పెళ్ళి చేసు కొమ్మని ఆదర్శాలు బోధించిన ఉపాధ్యాయుడుగా చెప్పలేకపోయాను.

'రవి శారదనుకాక, సంపాదించే మరో స్త్రీని పెళ్ళాడితే అప్పుడు శారద విమలకు న్యాయం చేయ గలదా' అన్న ఆలోచనా మనసులో మెదిలినా చెప్ప డానికి నోరు రాలేదు.

'మాష్టారూ ! నేను రవిని పెళ్ళి చేసుకొంటే నా ఆదర్శాలకే దెబ్బ. మీరు చెప్పినట్లు ఎవర్నో ఒకరిని నేను వెంటనే పెళ్ళి చేసేసుకొంటాను. ఎవ్వైనా మంచి సంబంధాలుంటే చూడండి' అంది శారద.

'అవేం మాటలు శారదా, నీకు ఎవర్నో ఒకర్ని పెళ్ళి చేసుకోవాల్సిన గతేంపట్టింది. బంగారంలాంటి చదువుంది. నిక్షేపంలాంటి వుద్యోగముంది. అన్నట్టు నా స్టూడెంటు ఒకడు యూనివర్శిటీలో లెక్చరర్‌గా వున్నాడు. ఈ మధ్యనే డాక్టరేట్ పుచ్చుకొన్నాడు. నీవు సరేనంటే మా ఇంట్లోనే రేపే పెళ్ళిచూపులకు ఏర్పాటు చేస్తాను.''

శారద సరేనంది.

మరునాడు అబ్బాయి వచ్చాడు. శారదను చూశాడు. పెళ్ళికూతురిలా శారదను ముస్తాబు చేసిన మా అమ్మాయి కమలకు థాంక్స్ చెప్పాను.

శిష్యురాలి పెళ్ళి చేతులమీదుగా జరిపించే అదృష్టం కొందరి ఉపాధ్యాయులకే దక్కుతుంది.

అబ్బాయికి శారద నచ్చే వుంటుంది. ఆమె వుద్యోగంకూడా నచ్చేవుంటుంది.

నాకు అప్పుడే అబ్బాయి నిర్ణయం అడగాలనిపించ లేదు. సాయంకాలం తిన్నగా అబ్బాయి ఇంటికెళ్ళాను.

సోఫాలో కూర్చుని వారపత్రిక తిరగేస్తున్న అబ్బాయి నాకేసి చూశాడు.

'రండి మాష్టారూ కూర్చోండి' అంటూ కుర్చీ చూపించాడు. మాటాడేతీరు చూస్తే శారద అబ్బాయికి నచ్చిందనుకొన్నాను.

'ఏమంటావు బాబూ' అడిగాను.

'శారద చదువు— సంస్కారం— వుద్యోగం అన్నీ నాకు నచ్చాయి. పేరు ప్రతిష్టలు గల వాళ్ళ సంబంధం నాకు మరీ నచ్చింది. కాని వయసులోని పొంగు, కళ్ళలోని కాంతి ఆమెలో లేవు. ఆవిడ వుద్యోగంచేసి ఆర్థికంగా తోడ్పడాల్సిన అవసరం నాకు లేదు. నేను కోరుకొనేది ఈడూ—జోడూ నాకు శారదకంటే మీ అమ్మాయి బాగా నచ్చింది. మీకు అభ్యంతరం లేకపోతే మీ అమ్మాయిని పెళ్ళి చేసుకొంటాను'.

ఈ హఠాత్పరిణామానికి నేను మాట్లాడలేక పోయాను.

స్వార్థం నాలో చోటు చేసుకుంది.

నేను అవకాశాన్ని జారవిడుచుకోలేదు. మా అమ్మాయి పెళ్ళి జరిపించేశాను.

శారదకా అవకాశం మళ్ళీ రాలేదు. సంఘంలో బోసికొయ్యలా మిగిలిపోయింది. ★

సినిమా



'పూలపల్లకీ'లో ప్రతాప్ పోతన్, అరుణ

పూల పల్లకీలో నయవంచన

మను (భానుచందర్) గదిలో సీరియస్‌గా కూర్చొనున్నాడు. నవీన్ (నళినీకాంత్) హడావిడిగా ప్రవేశించి, ''హాయ్, మనూ ! గుడ్ న్యూస్ ఫర్ యూ ... నీకు నేను ప్రత్యర్థిగా ఉండదలచుకోలేదు,'' అన్నాడు.

మను నొసలు చిట్లించాడు. ''ఏం ? కొత్త ఎత్తా ?''

''స్వప్న నాది కావాలని ఆశపడ్డాను. ఆరాటపడ్డాను. ఇప్పుడు కథ మారింది. నేను నీకు అడ్డు రావడంలేదు.''

''ఊహించని త్యాగమే ! విశేషమే ! గుడ్ ... ఏమిటి కథ ?''

''అవును — కథే. నేను ఒక బికారికి అల్లుడ్ని కాదల్చుకోలేదు.''

''నాకు అర్థం కావడంలేదు.''

''నాకూ ఇప్పుడే అర్థమైంది. మనం నమ్మాం. ఫూల్స్ అయ్యాం. స్వప్న కోట్లకి అధికారిణికాదు. స్వప్న తండ్రి ఆషా బ్రీవరీస్ మేనేజింగ్ డైరెక్టర్ కాదు.''

మను ఉలిక్కిపడ్డాడు. ''వాట్ ?''

''ఎస్ ... స్వప్న తండ్రి మనం ఊహించలేనంత పేదవాడైతు.''

''ఇంత మోసమా ! అవునూ — ఇదంతా నిజమేనా ?''

''మోసాన్ని నమ్మిన నువ్వూ నేనూ నిజాన్ని ఏం నమ్మగలంలే ! సాక్ష్యం కావాలా ?''

''హాం ! ఎంత నమ్మకద్రోహం ! స్వప్నా ! నా ప్రేమనేకాదు; పగకూడా నువ్వు రుచి చూడాలి.''

''ఈ అవమానాన్ని తట్టుకోలేకపోతున్నాను.''

''ఎలాగైనా దెబ్బకు దెబ్బ తీయకుండా ఈ మనూ నిద్రపోడు.''

''ఆ విషయంలో ఈ నవీన్ నీకు సహాయం చేస్తాడు.''

మిత్రులిద్దరూ చేతులు కలిపారు.

సి. ఉమామహేశ్వరరావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహించే శ్రీ దుర్గా మూవీ ఎంటర్‌ప్రైజెస్ ''పూల పల్లకీ'' చిత్రానికి కోనేరు అమ్మాజీ నిర్మాత.

శోభన్‌బాబు నటించే 'బలిదానం' చిత్రానికి ఎస్. ఎ. చంద్రశేఖర్ దర్శకత్వం

''క్రయిమ్ ఎలిమెంట్ గల కుటుంబ గాథను శ్రీమతి శోభ సమకూర్చారు. రొమాంటిక్ హీరో పాత్ర. అందుకే శోభన్‌బాబు గారికి కథను వినిపించాను. వెంటనే ఆయన అంగీకరించారు. ఆయన సరసన మాధవి తొలిసారిగా నటించబోతోంది'', అన్నారు సంతోష్ ఆర్ట్ మూవీస్ ''బలిదానం'' చిత్రానికి స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే ఎస్. ఎ. చంద్రశేఖర్. ఈయన ''చట్టానికి కళ్ళులేవు'' చిత్ర దర్శకుడుగా ప్రేక్షకులకు పరిచితుడే. ఎ. రాజప్రసాద్ సమర్పించే ''బలిదానం'' చిత్రానికి కాశీ విశ్వనాథ్ సంభాషణలకర్త. వేటూరి గీతాలకు చక్రవర్తి సంగీత దర్శకుడు. ప్రసాద్ ఛాయాగ్రాహకుడు. జూలై 23 నుంచి పాటల రికార్డింగ్, నెలాఖరునుంచి షూటింగ్‌లను ప్లాన్ చేసినట్లు నిర్మాతలు ఎ. శ్రీనివాసరావు, ఎ. లక్ష్మణరావు తెలియజేశారు.

ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో కృష్ణ పాల్గొనే "కిరాయి కోటిగాడు"

''జూలై 18 నుంచి 24, జూలై 30నుంచి ఆగస్టు 10, సెప్టెంబర్ 6 నుంచి 14– మూడు షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది,''అన్నారు రావ్‌ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ అధినేత ఎన్. రామలింగేశ్వరరావు. పై చిత్రంలో కృష్ణ, శ్రీదేవి, అరుణ, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, నాగేష్ ప్రభృతులుంటారు. సత్యమూర్తి కథకు సత్యానంద్ సంభాషణలకర్త. చక్రవర్తి సంగీతం, లక్ష్మణ్‌గోర్ ఛాయ, కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పు, సలీమ్ నృత్యాలు, సాగర్ సహకార దర్శకత్వంతో నందిగం దేవీప్రసాద్ సమర్పించే ఈ చిత్రానికి ఎ. కోదండరామిరెడ్డి దర్శకుడు.

'నెలవంక'లో తులసి, రాజ్యలక్ష్మి



విశేషాలు

-జి. వి. జి.



'టింగు రంగడు'లో ఒక దృశ్యం

ఏకలవ్యలో రంగనాథుడు

ద్రోణుని ఇంట ద్రోణుడు (గుమ్మడి), కృపీదేవి (ఆదోని లక్ష్మి), అశ్వత్థామ (సుధాకర్) ఉండగా ఓ పదేళ్ళ బాలుడు (మాస్టర్ వెంకటేశ్వర్లు) బాణంలా దూసుకువచ్చి, కృపీదేవి కాళ్ళు ఒడిసి పట్టుకొని, "అమ్మగారూ, అమ్మగారూ! మా పిన్ని నన్ను చంపడానికొస్తోంది. నన్ను కాపాడండమ్మ గారూ!" అంటూ భోరున విలపించాడు.

"చంపడానికొస్తోందా! ఎందుకని?" అని కృపీదేవి అంటూండగానే ఆ బాలుడి కోసం వచ్చిన గయ్యాళి (సాధన) "ఎందుకా! వాడమ్మ చచ్చి అయిదేళ్ళయింది. సవత్తల్లినైనా సత్తికాలపుదాన్ని కాబట్టి పరువుకోసం పందిని మేపినట్టు మేపుతున్నా. ఇంత చేసిందాన్ని – కత్తి చేతికిచ్చి కోడిని కోయరా అంటే, 'పాపం ... పుణ్యం' అంటూ బాపనోళ్ళ కతలు సెప్తున్నాడు," అంది.

"నిజమే, అమ్మగారూ! చూస్తూ చూస్తూ దాని గొంతు కొయ్యాలంటే, మనసొప్పలేదు," అన్నాడా బాలుడు వణుకుతూనే ఏడుస్తూ.

"వండి పెడితే తినడానికి మాత్రం ఒప్పు తుంది," అంది గయ్యాళి.

"అబద్ధం, అమ్మగారూ! పస్తున్నా పడుంటా గాని, నేను మాంసం ముట్టుకోను."

ఆ బాలుడి మీదికి ఉరుకుతూ, "ఒరేయ్! పిచ్చిపిచ్చిగా వాగావంటే నిజంగానే చంపిపారేస్తాను," అంటూ గయ్యాళి కత్తి ఎత్తబోయింది.

"చాల్లే ఊరుకోమ్మా అంత మంచిబిడ్డను చూసి సంతోషించాల్సింది పోయి – చంపుతా నంటావా?" అంది కృపీదేవి తీక్షణంగా.

"బాగానే ఉంది యేదాంతం! వాడు పూటకు మూడు గిన్నెలు తింటాడు. నువ్ పెడతావా?"

"పెడతాను. పసిబిడ్డకు పట్టెడన్నం పెట్టడం ఒక భాగ్యమా?"

"అమ్మయ్య! గుండెలమీద కుంపటిదించావ్. నా ఆయువుకూడా పోసుకొని నూరేళ్ళు బతుకు," అంటూ గయ్యాళి వెళ్లిపోయింది.

కృపి పాదాలు కళ్ళ కద్దుకొని ఒడలెరుగని ఆనందంతో "అమ్మగారూ!" అన్నాడు బాలుడు.


"ఇంకా భయమెందుకు? మీ పిన్ని వెళ్లి పోయిందిగా?" అని ద్రోణుడు అడిగాడు.

"ఇది భయం కాదయ్యగారూ! సంబరం ... ఇక తల్లీ తండ్రీ గురువూ దేవుడూ అన్నీ మీరే!" అన్నాడు బాలుడు.

"గంజాయి వనంలో మొలిచిన తులసి మొక్క... నీ పేరు?" ప్రశ్నించాడు ద్రోణుడు.

"నా పేరా అయగారూ? ... రంగనాథుడు. మీరూ, అమ్మగారూ, అన్నయ్యా 'ఒరే, రంగా!' అంటే చాలు – చెప్పిన పని చేసుకుంటూ మీ పాదాల దగ్గరే పడుంటాను," అన్నాడు బాలుడు చేతులు జోడించి.


ఎం. ఎస్. రెడ్డి నిర్మించే కౌముదీ పిక్చర్స్ "ఏకలవ్య" చిత్రానికి కొండవీటి వెంకటకవి – అప్పలాచార్య మాటలు, మల్లెమాల పాటలు, పద్యాలు రాశారు. కె. వి. మహదేవన్ సంగీతం, ఎస్. ఎస్. లాల్ ఛాయ, మార్తాండ్ కూర్పుతో విజయారెడ్డి దర్శకుడు.



'తరంగిణి'లో సుమన్, శ్యామల

సంకలనకర్త, రూపశిల్పి నిర్మించే చిత్రానికి కె. వాసు దర్శకత్వం

ఎడిటర్ నాయని మహేశ్వరరావు, రూపశిల్పి ఉయ్యూరు రామకృష్ణ కలిసి శ్రీ మహాలక్ష్మి ప్రొడక్షన్స్ అనే సంస్థను నెలకొల్పారు. వీరి ప్రథమ చిత్రానికి జూలై 5 వ తొలిగీతం రికార్డయింది. నరేష్, పూర్ణిమ, ప్రసాద్, గొల్లపూడి మారుతీ రావు, వీరభద్రరావు, వేలు, సాక్షి రంగారావు, అన్నపూర్ణ వగైరా నటవర్గం. వెంకట్ కథకు సత్యానంద్ సంభాషణలకర్త. చక్రవర్తి స్వరకల్పనలో వేటూరి గీతాలు రాశారు. వి. ఎస్. ఆర్. స్వామి శిష్యుడు రఘు ఈ చిత్రానికి తొలిసారిగా ఛాయా గ్రహణం నెఱపుతారు. ప్రసాద్ శిల్పం, శరత్–రావుగోపాలరావు సహకార దర్శకత్వం, ఉయ్యూరు రామకృష్ణ నిర్వహణ, నాయని మహేశ్వరరావు కూర్పు బాధ్యతలు వహిస్తున్నారు. "మద్రాసులో జూలై 16 నుంచి ఒకే షెడ్యూల్‌లో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు స్క్రీన్‌ప్లే, దర్శకత్వం నిర్వహించే కె. వాసు.



'ఈనాడు'లో జగ్గయ్య, జమున, కృష్ణ


మాదాల రంగారావు సారథ్యం, పి. పి. రెడ్డి దర్శకత్వంలో "నవోదయం"

"స్త్రీ అబల కాదు; సబల అని నిరూపించే ఇతివృత్తం. ప్రస్తుత వ్యవస్థ చెరసాలలో బందీ అయిన ప్రతి స్త్రీ తిరగబడిననాడే నవోదయం," అన్నారు మాదాల రంగారావు. ఈయన కథ, సారథ్యంలో పి. లలిత నిర్మించే చైతన్య ఆర్ట్ పిక్చర్స్ వారి పై చిత్రానికి జూలై 5 న తొలిగీతం ధ్వని ముద్రితమైంది. అదృష్టదీపక్ రాసిన "నవోదయం—ఇది మహోదయం, అణగారిన స్త్రీ జాతికి ఇది అరుణోదయం" గీతాన్ని చక్రవర్తి స్వరకల్పనలో ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, సుశీల గానం చేశారు. "త్వరలోనే ఆర్టిస్టులను నిర్ణయిస్తాం. ఆగస్ట్ 15నుంచి షూటింగ్ ఉంటుంది," అన్నారు డైరెక్టర్ పి. చంద్రశేఖరరెడ్డి. పాటిబండ్ల విజయలక్ష్మి సంభాషణలు, వి. ఎస్. ఆర్. కృష్ణారావు ఛాయ, ఉర్బి శిల్పం, అంకిరెడ్డి కూర్పు నిర్వహిస్తారు. "ఈ దేశంలో అర్ధరాత్రి ఒక స్త్రీ ఎలాంటి అపాయం లేకుండా ఇంటికి చేరగలుగుతుందో, ఆనాడే స్వాతంత్ర్యం వచ్చినట్టు—అన్నారు పూజ్య బాపూజీ. ఆ మహాత్ముడు కలలుకన్న రామరాజ్యంకోసం సాగిస్తున్న మహోద్యమం—ఈ నవోదయం. అందుకే ఈ చిత్రం బాపూజీకి అంకితం," అన్నారు మాదాల రంగారావు.


సినిమా

మా ఇంటి దీపాలు


"మామ్మగారి మనవలు" చిత్ర దర్శకుడు జనార్దన్ మరో రెండు చిత్రాలకు దర్శకత్వం వహించబోతున్నారు. ఆగస్ట్ 15న "కుర్రాళ్ళోయ్ కుర్రాళ్ళు" చిత్రానికి పాటల రికార్డింగ్‌తో ప్రారంభోత్సవం జరుగుతుంది. "మా ఇంటి దీపాలు" చిత్రం షూటింగ్ విశాఖపట్నంలో నవంబర్ నుంచి ఉంటుంది. ఇందులో చంద్రమోహన్, శరత్‌బాబు, సుధాకర్, ప్రభ, సుమలత, ముచ్చెర్ల అరుణ పాత్రధారులు. ముఖ్యప్రాణ్ కథకుడు. మాటలు, పాటలు గోపి రాస్తున్నారు. కృష్ణ—చక్ర సంగీత దర్శకులు. నవకాంత్ ఛాయాగ్రాహకుడు.



'మామ్మగారి మనవలు'లో ఒక దృశ్యం



మగాడితో సహజీవనానికైనా, సహగమనానికైనా
సిద్ధపడే ఏకైక జీవి సృష్టిలో ఆడదొక్కటే!
శ్రీ క్రాంతి చిత్ర
ఇది పెళ్ళంటారా!
నిర్మాత: క్రాంతికుమార్
దర్శకత్వం: విజయభాస్కర్
మాటలు: సత్యానంద్
చక్రవర్తి
వెంకట్
కృష్ణ
కళ: భాస్కరరాజు
ఎస్.ఎన్.ఎ.పి., వి.యం.సి
సాయికృష్ణ
THARAKA PRABHU ADS.
THE MOST CONTROVERSIAL FILM OF THE YEAR



సి ని మా

తరంగిణి

"ఈ మారు ప్రకాష్ అనే కొత్త గాయకుడ్ని పరిచయం చేస్తున్నాం," అన్నారు కె. రాఘవ. ఈయన నిర్మించే ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ "తరంగిణి" చిత్రం జూన్ 23న శ్రీ సారథీ స్టూడియోలో సెట్స్‌కు వెళ్లింది. సుమన్, శ్యామలగౌరి, పూర్ణిమ, గొల్లపూడి మారుతీరావు, పి. ఎల్. నారాయణ, కాకినాడ శ్యామల, భానుచందర్ పాల్గొంటున్నారు. గొల్లపూడి మాటలు, సి. నారాయణరెడ్డి పాటలు, జె.వి. రాఘవులు సంగీతం, లక్ష్మణ్ ఛాయ, కె.ఎల్. ధర్ శిల్పం, బాలు కూర్పు నిర్వహిస్తున్నారు. "జూలై 23వరకు హైదరాబాద్ పరిసరాలలోనే ఏకబిగిన షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్న కోడి రామకృష్ణ.

సుమన్ క్రియేషన్స్

"లక్ష్మి, సుమన్, నూతన్‌ప్రసాద్‌తోపాటు ఒక కొత్త హీరోను పరిచయం చేస్తున్నాం," అన్నారు రామకృష్ణారెడ్డి. ఈయన సమర్పించే పై సంస్థ చిత్రానికి బి.ఎల్.వి. ప్రసాద్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహిస్తారు. పరుచూరి బ్రదర్స్ సంభాషణలు రాస్తున్నారు. చక్రవర్తి సంగీత దర్శకుడు. ఆగస్ట్ 25న షూటింగ్ మొదలవుతుందని నిర్మాత శ్యామలారెడ్డి తెలియజేశారు.

సువీతా పిక్చర్స్ తెనుగింపు చిత్రాలు

★ "కన్నెబలి" చిత్రాన్ని "కన్నెదొంగ"గా మార్చి, సెన్సార్‌వారు 'ఎ' సర్టిఫికేట్ ఇచ్చినట్లు నిర్మాణ సారథి పి. గోపాల్ తెలియజేశారు. ద్విపాత్రధారి కమలహాసన్‌తోపాటు సుభాషిణి, జ్యోతిలక్ష్మి, తాతినేని రాజేశ్వరి, వై. విజయ, సత్యచిత్ర, జయవిజయ, గౌరి, లీజా, సెల్మా, రాజశేఖర్, జగ్గా, జూనియర్ బాలయ్య, నాగేష్ పాల్గొన్నారు. భూసారం మాటలు, రాజశ్రీ పాటలు రాశారు. చక్రవర్తి సంగీతం, వినోద్‌కుమార్ — శ్రీనివాస్ ఛాయతో ఆల్‌మైటీ ఫిలిమ్స్ సమర్పించే ఈ చిత్రానికి కృష్ణకుమార్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించారు. జూలై విడుదల.

★ బోయిన సుబ్బారావు దర్శకత్వం వహించిన "నాగాభరణం" చిత్రాన్ని ఆగస్ట్ మొదటి వారంలో విడుదల చేయదలచినట్లు నిర్మాత పి.జి. విజయలక్ష్మి తెలిపారు. మంజుల, ప్రభాకర్, అశోక్, ఉదయకుమార్, ధీరేంద్రగోపాల్, సుధీర్, ముసిరి కృష్ణమూర్తి, కె. విజయ, లీలావతి నటించారు. ఎల్. అబ్బయ్యనాయుడు కథకు ఎం. డి. సుందరం స్క్రీన్‌ప్లే, వేటూరి మాటలు — పాటలు రాశారు. సత్యం సంగీతం, వి. ఎస్. ఆర్. స్వామి ఛాయ, భక్త కూర్పు నిర్వహించారు.



'అక్క మొగుడు—చెల్లెలి కాపురం'లో
ప్రభ, సూర్యకాంతం

అక్క మొగుడు - చెల్లెలి కాపురంలో యమలోకంలో సిఫారస్!

యమ దర్బారు. "యమభటులు కావలెను" అనే బోర్డు వేలాడుతోంది. చిత్రగుప్తుడు(చక్రవర్తి) భటులను రిక్రూట్ చేసుకుంటున్నాడు. కింకర్ (నూతన్‌ప్రసాద్)ముందుకువచ్చి, తన సర్టిఫికేట్లను ఇచ్చాడు. "నీ పేరు ?" అడిగాడు చిత్రగుప్తుడు.

"అందులో రాసి ఉంది కదండీ ?"

"తెలుసులేవోయ్! నీకు తెలుసా — అని అడుగుతున్నాను ... నీ పేరు ?"

"ఉమాశంకర్ కింకర్."

"తండ్రి పేరు ?"

"గిరిజాశంకర్ కింకర్."

"నీ తాత పేరు ?"

"భోలాశంకర్ కింకర్."

"ఏం చదువుకున్నావ్ ?"

"అఆఇఈలు ... ఎబిసిడిలు ... చదువుకున్నానండి."

"ఆ తర్వాత ... ?"

"చదువబ్బలేదని మా అయ్య స్కూలు మానిపించేశాడండి," అంటూ కింకర్ ఒక ఉత్తరాన్ని ఇచ్చాడు. అది చదివి చిత్రగుప్తుడు నెత్తి బాదుకుంటూ, "భటుడి ఉద్యోగానికికూడా దేవేంద్రుడి దగ్గర్నుంచి రెకమెండేషన్! ఖర్మ — ఖర్మ! ధర్మాన్ని సంరక్షించాల్సిన యమధర్మరాజు కొలువులో కూడా కరప్షన్ తప్పలేదు," అంటూ నిట్టూర్చాడు.

కింకర్ ఆత్రుతతో "ఏమండీ, నాకు నెత్తిమీద కొమ్ములు, కోరలు ఎప్పుడిస్తారండి?" ప్రశ్నించాడు.

"ఏం వాటిమీద కోరికగా ఉందా? చూడూ... ఇది టెంపరరీ జాబ్. కన్‌ఫర్మ్ అయితే కొమ్ములొస్తాయ్ ... ప్రమోషనొస్తే కోరలొస్తాయి!"

కింకర్ సంబరపడిపోయాడు. "అట్టాగాండీ? మళ్లొస్తానండీ," అంటూ కదిలాడు.

కట్టా సుబ్బారావు దర్శకత్వంలో చెరుకూరి జనార్దనరావు నిర్మించిన సౌమ్య ఇంటర్నేషనల్‌వారి "అక్క మొగుడు — చెల్లెలి కాపురం" చిత్రం త్వరలో విడుదలవుతుంది. డి. వి. నరసరాజు కథ, మాటలు రాశారు. చక్రవర్తి సంగీతం, రంగా ఛాయ, భాస్కరరాజు శిల్పంతో ఆర్.ఎస్. రామరాజు నిర్వహణ బాధ్యతలు వహించారు.

దాసరి నారాయణరావు చిత్రాలు

"త్రిశూలం" అనంతరం కె. నరసింహం నాయుడు సమర్పణలో కె. మురారి భారీ తారాగణంతో నిర్మించే యువచిత్ర సంస్థ చిత్రానికి; క్రాంతికుమార్ నిర్మించే శ్రీ అన్నపూర్ణ ఇంటర్‌నేషనల్ ద్వితీయ చిత్రానికి; "కేటుగాడు" అనంతరం కె. వెంకట్రావు నిర్మించే సాయిబాబా మూవీస్ ద్వితీయ చిత్రానికి దాసరి నారాయణరావు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు వహిస్తారు.



'రాగం—తానం—పల్లవి'లో చంద్రమోహన్, పూజా

సినిమా

ప్రేమ నక్షత్రంలో క్రమ శిక్షణ



'ఈ చరిత్ర ఏ సిరాతో?'లో అనుపమ, జ్యోతి

పారిశ్రామికవేత్త రావు (రావు గోపాలరావు) ఆఫీసులో ప్రవేశించగానే రాము (సుధాకర్) లేచి, వినయంగా "నమస్కారం, సార్ !" అన్నాడు.

రావు ఆగాడు: "కొత్తగా ఉద్యోగంలో చేరింది నువ్వేనా ?"

"అవును, సార్ !" అన్నాడు రాము.

"నేను రాగానే తక్కున లేచి నమస్కారం చెయ్యడానికి నేనేం మహాత్మాగాంధీనా, జవహర్‌లాల్ నెహ్రూనా ? లేచి నమస్కారం చెయ్యాలని మనసులో అనుకోడానికి అరనిమిషం, నమస్కారం చెయ్యడానికొక నిమిషం, మళ్ళీ కూర్చొని పని చేసుకోడానికి అరనిమిషం — ఇలా దణ్ణానికి రెండు నిమిషాల చొప్పున నా దగ్గరున్న 620 మంది స్టాఫ్ ఇరవై వర్కింగ్ అవర్స్ నాశనం చెయ్యటం నేనిష్టపడను. రాగానే ఒకసారి తలెత్తి పది సెకన్లలోపు కాకుండా తల దించుకొని పని చేసుకోవాలి. అర్థమైందా ?"

రాము అర్థమైందన్నట్లు తల ఊపి కూర్చొని, తన పనిలో నిమగ్నుడయ్యాడు.

రావు రెండడుగులు ముందుకు వేసి, కమలామణి (మంజుల)ను చూసి, ఆగాడు. "చూడు, కమలామణీ ! 24వ తేదీ లంచ్ టైమ్‌లోనూ, 29 ఉదయం 9గం. 40ని.లకీ నువ్వు బాంబే కాల్ చేశావా — లేదా ? నాకెలా తెలిసిందనుకుంటున్నావా? నేనుత్త డాక్టర్నే కాదు; మిలిటరీ డాక్టర్ని. అంతే కాదు; సైంటిస్టుని. పైగా ఇక్కడ ఏ నిమిషంలో ఏం జరుగుతుంతో తెలుసుకోవలసిన బాధ్యత కలిగిన వాడ్ని ... టాబ్లెట్స్ సెక్షన్‌లో ఉండే ప్రతాపరావూ, టేబుల్స్ సెక్షన్‌లో ఉండే వర్ధనీ నిన్న నాలుగున్నర నిమిషాలసేపు టెలిఫోన్‌లో శృంగార చర్చలు సాగించారు. వాటిని నువ్వు ఆనందంగా విన్నావ్. ఇలా ఆఫీస్ అవర్స్‌లో ఎవరైనా పర్సనల్ విషయాలు మాట్లాడుకుంటే, వెంటనే నాకు తెలియజేయవలసిన బాధ్యత నీకుంది. ఎందుకు తెలియజెయ్యలేదు ? వాళ్ళ ఉద్యోగాలు పోతాయనే కదూ ? కంపెనీ నియమ నిబంధనల ప్రకారం వాళ్ళకు ఊస్టింగ్ ఆర్డర్స్ జారీ చేయబడ్డాయి. ఈ బాధ్యత విస్మరించినందుకు ఇప్పుడు నిన్నేం చెయ్యాలి ? ఫస్ట్ వార్నింగ్ ఇచ్చి వదిలేస్తున్నాను. డోన్ట్ రిపీట్ దిస్ వన్స్ అగైన్ !" గుక్క తిప్పుకోకుండా చెప్పేసి, రావు తన గదివైపు వెళ్లిపోయాడు.

కృష్ణ, శ్రీదేవి నాయకా నాయికలుగా పి. సాంబశివరావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కె. బుజ్జిరెడ్డి, పి. సురేంద్రరెడ్డి, ఎం. జనార్దన రెడ్డి, ఎన్. రాధారెడ్డి నిర్మించిన హేమా ఇంటర్నేషనల్‌వారి "ప్రేమ నక్షత్రం" చిత్రం జూలై నెలాఖరునగాని, ఆగస్టు మొదటివారంలోగాని విడుదలవుతుందని సమర్పకులు ఎస్. హెచ్. హుసేన్ తెలియజేశారు. ★

హిందీ చిత్ర విశేషాలు

★ ధర్మేంద్ర నటించిన "మై ఇంతకామ్ లూంగా, గజబ్, బద్లేకి ఆగ్" చిత్రాలు ఇటీవల వరుసగా విడుదలయ్యాయి. ఈ మూడు చిత్రాలూ "కక్ష, పగ"కు సంబంధించినవి. వీటిలో లక్ష్మీకాంత్—ప్యారేలాల్ సంగీత దర్శకత్వం వహించిన "మై ఇంతకామ్ లూంగా, బద్లేకి ఆగ్" చిత్రాలకు బాక్‌గ్రవుండ్ మ్యూజిక్‌ను మద్రాసులో చక్రవర్తి సమకూర్చారు. "కల్యాణరాముడు" ఆధారంగా ఎన్. ఎన్. సిప్పీ హిందీలో తీసిన "గజబ్" చిత్రంలో కమలహాసన్ నిర్వహించిన ద్విపాత్రలను ధర్మేంద్ర అభినయించారు.

★ "పెయింటర్ బాబు" చిత్రంలో మహేంద్ర కపూర్ ఒక "పడవ పాట" పాడాడు. దాన్ని అతనిమీదే మనోజ్‌కుమార్ చిత్రీకరించాడు.

★ భారతీరాజా దర్శకత్వం వహించిన "టిక్ టిక్ టిక్" తమిళ చిత్రాన్ని ఆయన దర్శకత్వంలోనే హిందీలో బర్కారాయ్ తీస్తారు. కమలహాసన్, రీనారాయ్ నాయకా నాయికలు.

★ 112 చిత్రాలలో పోలీసు ఆఫీసర్‌గా నటించి, రికార్డు సృష్టించిన జగదీశ్‌రాజ్ అనే కేరెక్టర్ ఆర్టిస్టు ఇటీవల బొంబాయిలో సన్మానింపబడ్డాడు. ఈయన పేరు 'గిన్నెస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'లో ఎక్కబోతోంది.


★ "కళంక్" అనే మరాఠీ చిత్రంలో రాజ్‌కపూర్, షమ్మీకపూర్ నటిస్తారు.

★ ధర్మేంద్ర, హేమమాలిని, షర్మిలా టాగూర్‌లతో కొంతభాగం తయారైన "దేవదాసు" చిత్రం మూలపడ్డట్లే.

★ ఇదివరకు "సినిమా—సినిమా" అనే చిత్రాన్ని తీసిన షబబ్ అహ్మద్ ఇప్పుడు "ఫిలిమ్ హి ఫిలిమ్" అనే చిత్రాన్ని తయారుచేస్తున్నాడు. అసంపూర్తిగా ఆగిపోయిన కొన్ని హిందీ చిత్రాలు ఈ చిత్రంతో జోడింపబడతాయి. అవి — దిలీప్‌కుమార్, నూతన్ నటించిన "షిక్వా", రాజ్‌కపూర్ ప్రధాన భూమిక నిర్వహించిన "చోటీసీ దునియా, రిపోర్టర్, బెహరూప్యా" మూడు చిత్రాలు, కె. అసిఫ్ దర్శకత్వం వహించిన "సస్తాఖూన్ మెహంగాపానీ", రాజ్‌ఖోస్లా చిత్రం "సాజన్‌కి గలియా", గురుదత్ చిత్రం "కనీజ్", రాజ్‌కుమార్ నటించిన "జహా మిలే ధర్తి ఆకాశ్", మరో కె. అసిఫ్ చిత్రం "లవ్ అండ్ గాడ్".

★ స్వర్గీయ గురుదత్ పుత్రుడు తరుణ్‌దత్ "ప్రతిష్ఠ" అనే చిత్రంలో హీరో.

★ చారిత్రాత్మక చిత్రం "రజియా సుల్తానా"ను సెప్టెంబర్ 23వ విడుదల చేశాక దర్శక నిర్మాత కమల్ అమ్రోహీ "కుమా 30 మైల్స్" అనే అడ్వెంచర్ మిస్టరీని తక్కువ వ్యవధిలో స్వల్ప వ్యయంతో తీస్తారట. ఆ తర్వాత "ఆఖ్రి మొఘల్" అనే మరో చారిత్రాత్మక చిత్రానికి అంకురార్పణ చేస్తారు.



గుండెలు మండిపోతున్న కొందరే నవ్వగలరు.
డి.సత్యనారాయణరాజు సమర్పించు
లక్ష్మీగణేష్ చిత్ర
దాసరి నారాయణరావు
స్వయంవరం
SAI KRISHNA ADS
నిర్మాతలు: డి.రామరాజు, డి.విజయరామరాజు
సీడెడ్: స్వర్ణయుగ

ఓం గణానాం త్వా గణపతిగ్ం హవా మహే కవిం కవీనాం ఉపమశ్ర వస్తమమ్। జ్యేష్ఠ రాజం బ్రాహ్మణా బ్రహ్మణస్పత ఆనశృణ్వ న్నూతి భీ స్సీద సాదనమ్॥

"ఓం గణానాం త్వా గణపతిగ్ం హవా మహే కవిం కవీనాం ఉపమశ్ర వస్తమమ్। జ్యేష్ఠ రాజం బ్రాహ్మణా బ్రహ్మణ స్పత ఆనశృణ్వ న్నూతి భీ స్సీద సాదనమ్॥"

యజ్ఞన్న దీక్షితులుగారి దగ్గర సంత చెప్పుకుంటున్నాడు పరమేశ్వర శాస్త్రి. వేదఘోష ఉచ్ఛస్వరంతో బయలుదేరి ఊరిని మేలుకొలుపుతోంది.

"ఓం గణానాం" ద్వి మాత్ర కాలం, కొడుకుని హెచ్చరించారు.



ధర్మో రక్షతి రక్షితః

ఆరు గదుల పెంకుటిల్లు; చుట్టూ ఖాళీజాగా; పూల మొక్కలు. అందంగా వుంది. వెనక భాగంలో విశాలమైన పాకలో రెండు ఆవులున్నాయి. లలితాంబ అప్పుడే పాలు పితికి వెళ్ళిపోయింది. దూడలు మాతృస్తన్యం గ్రోలుతూ ఆనందంగా వున్నాయి. కపిలవర్ణం గోవు, వేదఘోషకో, లేక దూడ పాలు సేవించడంవల్ల కలిగే మధుర ఆనందానికో గగుర్పాటు చెందుతోంది.

వీధి అరుగుమీద కూర్చుని వేదపారాయణ చేస్తున్న ఆ తండ్రీకొడుకుల్ని ఊళ్ళోవాళ్ళు భక్తి శ్రద్ధలతో నమస్కరిస్తూ తమ కార్యక్రమాలకు పోతున్నారు.

లలితాంబ గుమ్మం దగ్గర కొచ్చింది. ఆమెకు ముప్ఫయి రెండేళ్ళుంటాయి. చీర కచ్చా పోసి కట్టింది. తడిబట్ట వొంటినే ఎండిపోతోంది. గుమ్మంలోకి రాగానే పయిటని విప్పి వేసుకుంటూ,

'సంత చెప్పుకోవడం అయితే వాణ్ణి కాస్త వదలండి, పాలు త్రాగుతాడు' అందామె.

యజ్ఞన్న దీక్షితులుగారు కళ్ళెత్తి భార్యకేసి చూశారు. ఆరు అడుగుల ఆజానుబాహువు నున్నటి తలమీద గోష్పాదమంత పిలక. విశాలమైన ఫాల భాగంమీద తెల్లగా మెరిసిపోతున్న విభూదిరేకలు. కళ్ళమధ్య మూడో కన్నులా మెరిసిపోతున్న సింధూరం. చెవుల్ని మెరుస్తున్న కుండలాలు. ఎర్రటి శరీరం మీద కాంతులీనుతున్న యజ్ఞోపవేతం. నలభై యేళ్ళ దీక్షితులుగారిలో బ్రహ్మ తేజస్సు వుట్టిపడుతోంది.

భర్త కళ్ళెత్తి చూడటంతోనే ఇల్లాలు, భర్తలో విసుగుదలని గమనించి లోపలకి తప్పుకుంది. దీక్షితులుగారు కొడుకుకేసి తిరిగి—

"ఏరా! ఆకలేస్తోందా?" అడిగేరు.

పదునాలుగేళ్ళ పరమేశ్వరశాస్త్రి... తండ్రి ప్రశ్నలోనే తండ్రి కోరే సమాధానం గ్రహించేడు.

"లేదండి... పూర్తికావొచ్చిందిగా..." అన్నాడు.

"కానియ్" మళ్ళీ అందుకున్నారాయన.

* * *

ప్రెసిడెంట్ శేషాద్రి కర్రగేటు తెరుచుకుని లోపలకు వస్తూనే దీక్షితులుగార్ని చూశాడు. చెప్పుల్ని వదలి భక్తిశ్రద్ధలతో నమస్కరిస్తూ నిలబడ్డాడు.

పారాయణ పూర్తిచేస్తున్న దీక్షితులుగారు... చేతితోనే కూర్చోమని సౌజ్ఞ చేశారు. శేషాద్రి రెండో వైపున్న విశాలమైన అరుగుమీద కూర్చున్నాడు. వేదపారాయణ పూర్తయింది.

"ఇక వెళ్ళు – పాలే తాగుతావో...పరమాన్నమే తాగుతావో వెళ్ళు..." అన్నారాయన.

పరమేశ్వరశాస్త్రి... పంచె... పైమీద చిన్న అంగవస్త్రం వేసుకుని... వామనమూర్తిలా వున్నాడు. తండ్రి తలూపగానే లోపలి కెళ్ళబోయాడు.

"ఒరేయి ... శ్రీరాముడేడిరా...సంధ్యావందనమైనా చేసుకుని ఏడ్చాడా? లేక ఇంకా లేవలేదా?"

"తెలియదండి"

"సరే—నువ్వెళ్ళు"

"ఏం శేషాద్రీ! ఉదయమే వచ్చేవు?" శేషాద్రికేసి తిరిగి ప్రశ్నించేరు.

"మా అమ్మాయి వివాహం...ఎల్లుండి ఉదయం పదిగంటల పన్నెండు నిముషాలకు ... తమరొచ్చి జరిపించాలి."

"నేనా?"

"అవును...స్వయంగా తమరే."

"స్మార్తవేత్త ... వివాహాది శుభకార్యక్రమాలు జరిపించేది వ్యాఘ్రేశ్వర శర్మగారున్నారుగా ... మన వూరి పురోహితులు."

"చిత్తం . . వారే చేయిస్తారు. కానీ మీరు దగ్గరుండి ... వేద మంత్రాలతో నా బిడ్డని ఆశీర్వదించాలని నా కోరిక"

"అలాగే...తప్పకుండా. ."

వాళ్ళిద్దరూ మాటల్లో వుండగానే వ్యాఘ్రేశ్వర శర్మ వచ్చేడు.

"రా... రా... శర్మా..." ఆహ్వానపూర్వకంగా అన్నారు దీక్షితులుగారు.

"ఈవాళ పెందరాళే మీ కార్యక్రమం అయిపోయినట్టుగా వుందే" అన్నాడు శర్మ.


"కూర్చో !...ప్రెసిడెంటు కూతురి పెళ్ళిట"

"అవును ... ఎల్లుండి ... నేను చెబుదామనుకున్నాను. . అదే తమర్ని స్వయంగా విచ్చేయమని మనవి చేద్దామని" అన్నాడు శర్మ.

"అలాగే, తప్పకుండా వస్తాను" దీక్షితులుగారు తల్లూపేరు.

"మరి నాకు సెలవిప్పించండి" ప్రెసిడెంటు సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు.

"ఆ ! ఏమిటి శర్మా ! విశేషాలు ?"



"అయ్యా మహానుభావా! నీకేంటి ? నీ వేద పారాయణ నీది... నాకలా కాదే... దుంపతెగుతోంది. ఊళ్ళో చాతుర్వర్ణాల్లో .. ప్రతిరోజూ ఏదో కథో... కార్యక్రమమో వుంటుంది. ఊపిరి తిరగని పనులు, ఊరికొక్క పురోహితుడ్ని "

"ఒక శిష్యుడున్నాడుగా... మరొకణ్ణి వేసుకో... నీ పని తేలికవుతుంది."

"చూడు దీక్షితులూ... ఈవాళ బ్రాహ్మణులు ఎలా తయారయ్యేరంటే... పుణ్యావచనం చేయించడం వస్తే చాలు, వాడిమటుకు వాడో మహా విద్వాంసుడు అయిపోయాననే గర్వం... అలాంటివాడిని నేను శిష్యుడిగా గ్రహించను. వాళ్ళు అవకతవకలు చేయిస్తే నాకు చిర్రెత్తికొస్తుంది. నేర్చుకునే శ్రద్ధ లేదు."

"నిజమే..." తలూపేరు దీక్షితులుగారు.

పరమేశ్వరశాస్త్రి బయటికొచ్చి వ్యాఘ్రేశ్వర శర్మని చూస్తూనే "నమస్కారమండీ... పెదనాన్నగారూ" అన్నాడు.

"దీర్ఘాయుష్మాన్‌భవా !"

పరమేశ్వరుడు చేతిలోనున్న అంగవస్త్రం బయటున్న తాడుమీద ఆరేసి వెళ్ళబోతూంటే –

"ఏరా ! పారం సాగుతోందా" అడిగేడు శర్మ.

"నువ్వు 82 పన్నాలూ చదువుకున్న ఘనాంత స్వాధ్యాయవేత్తవే ... సందేహంలేదు. నువ్వంటే ఈ చుట్టుపట్ల గౌరవం, ఆదరణా వుంది. యజ్ఞ యాగాది క్రతువులు నీచేతిమీద జరుగుతున్నాయి. శుభకార్యాల్లో ... నీ వేద పారాయణతో ఆశీర్వచనం గ్రహించి సంభావన భారీగానే ఇస్తున్నారు సంసారం సాఫీగా గడిచిపోతోంది... సంతోషం ... అయితే దేశ పరిస్థితులు మారిపోతున్నాయి. వేదం విలువ పడిపోతోంది. యజ్ఞాది క్రతువులు తగ్గిపోతున్నాయి. నీ కొడుకులనీ వేదపండితులని చేయడంకంటే ... స్మార్తంలోకి దింపితే ... మంచిదని నా ఉద్దేశ్యం." నెమ్మదిగా అన్నాడు వ్యాఘ్రేశ్వరశర్మ.

తలూపేడు పరమేశ్వరశాస్త్రి.

"అదృష్టవంతుడివిరా నువ్వు, తండ్రి గురువు కావటం. ఎనభై రెండు పన్నాలూ తల్లక్రిందులుగా చెప్పగలడు మీ నాన్న ! అంతటి ఘనాంత స్వాధ్యాయవేత్త... మన కోనసీమలో లేడు. అలాంటివాడు నీకు గురువు ! నీకు లోటేమిటి ?... వెళ్ళు. ."

పరమేశ్వరుడు తలూపి లోపలకు వెళ్ళిపోయాడు.

"అన్నట్టు రుద్రయాగం చేస్తారుట కాకినాడలో... నీకు వర్తమానం అందిందా ?"

"ఎవరూ...?"

"యనమండ్రవారి ఆధ్వర్యంలో"

"నారాయణమూర్తిగారా ? అయితే కబురు పంపుతారులే" అన్నారు దీక్షితులుగారు.


"నేనొక్కమాట చెప్పనా దీక్షితులూ?"


"ఏమిటదీ ?"

దీక్షితులు తలెత్తి ఆశ్చర్యంగా చూసేడు.

"ఇంకో విషయం. నేనా ...ఈఊరి ఏకైక పురోహితుడ్ని ... ఏభైయేళ్ళు పైబడుతున్నాయి. ఒక్కగానొకటి రత్నం. తర్వాత ... స్మార్తం నేర్చుకుని ... నా ఆశ్రమాల్ని తీసుకుని ... ఊరిలో స్మార్తవేత్తగా శుభకార్యాల్ని. . జరిపించడానికైనా... ఓమనిషి కావాలా ? అక్కర్లేదా ? అందువల్ల మన పరమేశ్వరుడ్ని నాదగ్గరకు పంపితే...స్మార్తం నేర్పుతాను...పారానికి పంపించు..."

"అదికాదు శర్మా ! స్మార్త కర్మలకోసం వేదాధ్యయనం ఆపేయమంటావా ? వేదాలు భారతదేశంలో పుట్టాయి. భారతదేశం వున్నంతకాలం వేదాలకు ఆదరణ వుంటూనేవుంటుంది. వేదాలకు, వేదపారాయణకు ఆదరణ తగ్గిపోతుందని భయపడి





నా కొడుకుల్ని — వేదపారాయణ నిలిపివేయమంటావా ?'' తీవ్రంగా అడిగేరు దీక్షితులుగారు.

''అది కాదయ్యా! మహానుభావా! నీ కొడుకులని వేదపారాయణ ఆపేయమని అనడంలేదు. స్మార్త విద్యలు కూడా నేర్పించమంటున్నాను ఈ ఊరికి పెద్ద తలకాయగా, ఈ ఊర్లో వివాహాది శుభకార్యాలు చూడటానికొక మనిషి కావాలంటావా ? అక్కర్లేదంటావా చెప్పు? అది పైవాడెందుకు? సగోత్రీకుడు, దూరపు బంధువు గన్క... నీ సంతానంలో ఎవరైనా నా తర్వాత ఈ ఊరి పురోహితుడు కావాలని నా కోరిక ..''

''సరే .. ఆలోచిద్దాం'' అన్నారు దీక్షితులుగారు. పదకొండేళ్ళ శ్రీరామశాస్త్రి... చిన్న లాగూ కట్టుకుని యజ్ఞోపవీతం చేత్తో పట్టుకుని. పరిగెత్తుకొచ్చి తండ్రిని చూసి... బిక్కచచ్చి నిలబడిపోయేడు.

''ఎక్కడినుండిరా పరుగు ? ..ఎక్కడికెళ్ళావు ? పారం నువ్వు నేర్చుకోలేదు. సంధ్యావందనమైనా అయిందా లేదా ?'' కోపంగా అడిగేరు.

''ఉదయమే అయిపోయింది ''

''ఎక్కడికెళ్ళావు ? .. అదేంటి యజ్ఞోపవీతం తెగిపోయిందే ?''

శ్రీరామశాస్త్రి భయంగా తల దించుకున్నాడు.

''నిన్నే ప్రశ్నించేది.''

''ఆటల్లో తెగిపోయింది.''

''ఒళ్ళెరగకుండా ఉదయమే ఆటలేమిటిరా ? వెళ్ళు... యజ్ఞోపవీతం మార్చుకుని, గాయత్రి చేయి .. వెళ్ళు '' కోపంగా అన్నారాయన.

బ్రతుకుజీవుడా అనుకుంటూ జారుకున్నాడు శ్రీరామశాస్త్రి. అతను దీక్షితులుగారి రెండో కొడుకు

వెళుతూన్న కొడుకుని చూస్తున్న దీక్షితులుగారికి ఏదో జ్ఞాపకానికొచ్చింది.

''అమ్మాయి ..మీనాక్షీ...''

''ఏం నాన్నగారూ'' అంటూ తొమ్మిదేళ్ళ మీనాక్షి, దీక్షితులుగారి కుమార్తె బయటికొచ్చింది.

''గౌతమశాస్త్రి ఏడమ్మా?''

''మాష్టారుదగ్గరకి ప్రైవేటు కెళ్ళాడండి.''

''సరే నువ్వుపోయి చదువుకో ... బడి టైము

ధర్మోరక్షతి రక్షితః

అవుతోంది. వంటయిందేమో అడుగు అమ్మని .. వచ్చి నైవేద్యం పెట్టేస్తాను.''

''అలాగేనండి.. ''మీనాక్షి లోపలకెళ్ళిపోయింది.

''సరే ..నేను వుంటానోయ్'' .లేచాడు శర్మ.

''సరే...వెళ్ళిరా .''

''మీ పరమేశ్వరుడ్ని స్మార్తంలో పెట్టడం విషయం ఆలోచించు.''

''అలాగే'' తలూపారు దీక్షితులుగారు.

దీక్షితులుగారు లోపలికొచ్చేరు. మండువా లోగిలిలో స్తంభాన్ని ఆనుకుని, పళ్ళెంలో పత్తి పెట్టుకుని కొబ్బరిచిప్పల్లో వెలిబూడిద వేసుకుని వత్తులు చేసుకుంటోంది సోమిదేవమ్మ . . ఆమెకు అరవై అయిదేళ్ళు.

ఎవరో లోగిల్లోకి రావడం, కాంతి గుమ్మానికి అడ్డం రావడంవల్ల గ్రహించింది సోమిదేవమ్మ. తల మీద ముసుగు సవరించుకుంటూ కళ్ళు చిట్లించి—

''ఎవరూ ... యజ్ఞన్నా ! నువ్వేనా ?'' అంది.

''ఆ! నేనేనమ్మా. కోడలి వంటయిందేమో కనుక్కోలేకపోయావా ?''

''నాయనా ! నీరసాన్ని కాళ్ళు చుట్ట బెట్టుకుపోతున్నాయి. ఆవిడే పని తెముల్చుకోదు. నలుగురు పిల్లలతో ఆవిడకీ అంత కష్టంగా వుంటే . నా పిల్లలకు, మా బావగారి పిల్లలకు . చిన్నా పెద్దా పాతికమందికి .తెల్లారకుండా వండిపారేసేదాన్ని''

''సరేలే అమ్మా! మీ కాలం వోపికలు ఇప్పుడెక్కడున్నాయి ?''

''ఒరేయి ! నీతో ఒక్క విషయం చెప్పాలిరా.''

''ఏమిటమ్మా ?''

''నీ చెల్లెలు వుత్తరం రాసిందిరా. దాని కొడుకు రాంబాబు తరుడు ఫారం అయేడుటరా.''

''అలాగా.''

''వాళ్ళు పట్నంలో వుంటున్నారు. పిల్లాడిని చదివిస్తారుగాని గాలికొదిలేయరు. మన మీనాక్షిని వాడికి ముడిపెట్టినట్లయినా... అన్నివిధాలా బాగుంటుంది. పిల్లకి మొన్న శివరాత్రికి తొమ్మిదొచ్చింది. వాడికా పదిహేనుంటాయి. ఈడూ జోడూ...''

''మీనాక్షికి అప్పుడే పెళ్ళేమిటండీ!'' అంది లలితాంబ అత్తగారి ఆఖరి మాట విని మండువాలోకి వస్తూ.

''అప్పుడేనా అంటున్నావు! అదింకా బుల్లి కూచా! తొమ్మిదేళ్ళు నెత్తికొచ్చాయి! ఆ వయసుకు నాకు పెళ్ళయి మూడేళ్ళయింది.'' నిగ్గదీసింది సోమిదేవమ్మ.

''ఒరేయ్! ఆడపెత్తనం — బోడిపెత్తనం. అని దాని మాట వింటే అయినట్టే. నువ్వు వెళ్ళి దాన్ని అడుగు. అది కళ్ళుకద్దుకుని మేనకోడల్ని కడుపులో వేసుకుంటుంది. అంతకీ కాదూ కూడదూ అంటే దాన్ని నేను రమ్మన్నానని చెప్పు నేనన్ని విషయాలూ మాట్లాడతాను ''

''అదికాదమ్మా.''

''ఏదికాదురా? అష్టవర్షా భవేత్కన్యా అన్నారు. ఎనిమిది దాటకుండానే చేయాల్సింది పోయి ''

''చెల్లెలుకూడా వొప్పుకుంటుందని నేననుకోను. వాడిని చదివిద్దామని వుందిరా, అంది మొన్న ''

''నువ్వసలు అడిగిరా... నేను చెబుతాను.''

''ఎందుకమ్మా ? అడగటం ... లేదనిపించుకోవటం. మన పిల్లకు వయసు మీరిపోలేదు. చూద్దాంలే ... చెయ్యచ్చు '' తేల్చిపారేశారు దీక్షితులుగారు.

''వంటయిపోయింది. మీరు నైవేద్యం పెట్టొచ్చు'' అంది లలితాంబ. ఇంతలో పుస్తకాలూ పలకా చేత్తో పుచ్చుకుని వచ్చేడు గౌతమశాస్త్రి. అతనికేడేండ్లు. ''అడిగోవాడొచ్చేశాడు. పదలేమ్మా'' దీక్షితులుగారు.

మహాలక్ష్మి పీటకు దగ్గరలోవున్న పాత్రల్లోంచి ఆవిరి కక్కుతున్నాయి పదార్థాలు. పప్పు, కూర, పులుసు, పచ్చడి అన్నీ గిన్నెల్లో వున్నాయి.

''అభిఘరించేవా ?'' ఉద్ధరిణె పంచపాత్ర చేతిలోకి తీసుకుంటూ అడిగేరు దీక్షితులుగారు.

నాలుక కరుచుకుని, తల అడ్డంగా ఆడించి నేతి గిన్నె తెచ్చింది లలితాంబ.

దీక్షితులుగారు నేతిని అన్ని పదార్ధములమీద వేసి, ఓం భూర్ భువసువరో...అంటూ మంత్రించి నీళ్ళు జల్లి దేవుడికి నైవేద్యం పెట్టేరు.

పీటలువేసి అరిటాకులు పరిచింది లలితాంబ. దేవుడిపీట దగ్గరలో ముసలామెకు ఎడంగా వేసింది. ముగ్గురు కొడుకులు, కూతురు మడిగావచ్చి కూర్చు

న్నారు. పరమేశ్వరశాస్త్రి మినహాయించి మిగిలిన ఇద్దరు మగపిల్లలూ, ఆడపిల్ల ఆ ఊరి ఎలిమెంటరీ స్కూల్లో చదువుకుంటున్నారు. పరమేశ్వరశాస్త్రి ఐదవతరగతి ప్యాసయి, వేదాధ్యయనం చేస్తున్నాడు. ''రా ! వడ్డించెయి. పిల్లలకు బడి వేళయింది'' అన్నారు దీక్షితులుగారు దేవుడికి నైవేద్యం పూర్తి చేసి వెండి పూలపీటమీద కూర్చుంటూ.

2

ద్రాక్షారామంలో జరిగిన యాగానికి వెళ్ళి తిరిగివచ్చేరు దీక్షితులుగారు. సెంటర్‌లో బస్సు దిగేరు.

ఊళ్ళో కెళ్ళాలంటే సన్నటి కాలిబాటమీద మైలు దూరం నడవాలి. డబ్బున్నవాళ్ళు బళ్ళమీద సెంటర్ వరకూ వచ్చి బస్ ఎక్కుతారు సెంటర్లో. అక్కడ ఒక కిళ్ళీకొట్టు, టీ బంకు మాత్రం వున్నాయి. ఆయన బస్ దిగేసరికి కిళ్ళీకొట్టు దగ్గర బీడీ కాల్చుకుంటూన్న కరణంగారి పాలేరు మల్లయ్య బీడీ పారేసి,

''నమస్కారం బాబుగారూ ! ఊర్నించా ?'' పలకరించేడు.

దీక్షితులుగారు తలూపి, బస్‌లోనుంచి దింపిన మూటలకేసి చూస్తూవుండిపోయారు.

''ఏటి బాబూ సూత్తన్నారు ? మూటలు నా కొగ్గేయండి. నే తెత్తా ! అయితే అందులో మడి, గిడి ఏమైనా ..''

''అవేం లేవులే. బియ్యం, కొద్దిగా సామాన్లు అంతే...''

''సరే ! పదండి బాబూ ! మీతోనే అట్టుకొచ్చేత్తాను. కరణం బాబు రానేదు, ఈ పొద్దుకూడా'' అన్నాడు.

''కరణంగారు ఊళ్ళో లేరా ?''

''లేరండి, తాలూకా కెళ్ళేరండి.''

''అలాగా''

''పదండి.'' మూటలెత్తుకుని ముందుకు నడిచేడు మల్లయ్య, దీక్షితులుగారు అనుసరించేరు.

దారికి రెండువైపులా పంటపొలాలు. గోదావరి తల్లి అండ వుందని మురిసిపోతున్నట్లు గర్వంగా గాలికి తలూపుతున్నాయి వరిచేలు. మట్టిలోంచి అడుగు ఎత్తి ఎత్తి వేస్తూ నడుస్తున్నారు దీక్షితులుగారు.

''ఏ వూరినుంచి బాబూ రావటం ?''

''ద్రాక్షారామం ''

ఊళ్ళో కొచ్చేశారిద్దరూ నందిసావిడి దగ్గర ప్రెసిడెంట్ శేషాద్రి, మోతుబరి . శివరామయ్య, మాధవాచార్యులుగారూ కూర్చుని మాట్లాడు కుంటున్నారు

దీక్షితులుగార్ని చూడటంతో —

''రండి దీక్షితులుగారూ ! ఒక్క ఘడియ ఇలా వచ్చి వెళ్ళండి'' అన్నాడు శివరామయ్య.

దీక్షితులుగారు అటు నడిచేరు. మల్లయ్య నిలబడిపోయాడు.

''ఏంట్రా నిలబడ్డావు ? అది ఆరి ఇంట్లో ఇచ్చేసి పని చూసుకో'' అన్నారు శేషాద్రి మల్లయ్యతో.

మల్లయ్య తలూపి కదలబోయాడు.

''మల్లయ్యా ! అందులో వున్న పెద్ద తువ్వాలొకటి నేనిమ్మన్నానని అమ్మగార్ని అడిగి పుచ్చుకో'' అన్నారు దీక్షితులుగారు.

''అలాగే బాబూ !'' వెళ్ళిపోయాడు.

దీక్షితులుగారు నందిసావిడికేసి నడిచారు.

అరుగుమీద మధ్యలో పెద్దనంది విగ్రహం వుంది. దానిమీద స్తంభాలు ఎత్తి పెంకువేశారు. ఆ అరుగుమీదనే కూర్చుని మంచీ చెడ్డా మాట్లాడు కుంటూ వుంటారు గ్రామస్థులు.

''రండి ... కూర్చోండి'' అన్నారు మాధవాచార్యులుగారు.

ఆయన ఆ వూరి వేణుగోపాలస్వామి అర్చకుడు.

దీక్షితులుగారు కూర్చున్నారు.


''మన వేణుగోపాలస్వామికి కృష్ణాష్టమి వేడుకల విషయం గురించి ఆలోచిస్తున్నాము. ఇంతలో మీరూ వచ్చేరు. అదిగో బుచ్చిరాజుకూడా వస్తున్నాడు. రావోయ్, రా.'


బుచ్చిరాజు వచ్చి కూర్చున్నాడు. బుచ్చిరాజు ఆ ఊళ్ళో సామాన్య రైతే అయినా ప్రతికార్యక్రమం లోనూ ఎంతో కొంత సేవచేయటం వల్ల అతని కాపూరి పెద్దల మధ్య స్థానం లభించింది.

''చెప్పండి ఏం చేద్దామంటారూ ? మీరు చెప్పిన విధంగానే జరిపిస్తాం మీకూ మాకూ తర తరాల బంధం. ఇదివరకూ మీ తండ్రిగారుండేవారు. అప్పుడు మా నాన్న ... వారి సలహాతో ఈ కార్యక్రమాలన్నీ జరిపించేవాడు'' అన్నాడు శేషాద్రి

మరో రెండుగంటలు నందిసావిడి దగ్గరే వుండి







పోయారు దీక్షితులుగారు. అక్కడ మాట్లాడడం అయి . . ఆయన ఇంటికొచ్చేసరికి పొద్దు గూట్లో పడుతోంది.

"ఆ జాము బస్సులోదిగి ఇప్పుడా రావటం ?" అంది లలితాంబ చిమ్నీలు ముగ్గుతో తుడుస్తూ.

"ఏం చేయమంటావు ? వచ్చేది కృష్ణాష్టమి కదా. వేడుకల విషయం మాట్లాడుతూ వుండి పోయా."అన్నారాయన చేతిసంచీ నేలనుంచి.

మీనాక్షి తండ్రి కాళ్ళు కడుక్కోటానికి నీళ్ళిచ్చింది మండువాలో కాళ్ళు కడుక్కుని చెంబు పక్కనుంచి చూశారు దీక్షితులుగారు. ఓ మూల సోమిదేవమ్మ మంచంమీద పడుకొని రగ్గు కప్పకుని మూలుగుతోంది.

"ఏం అమ్మా ! ప్రదోష సమయంలో పడుకున్నావు ?" తల్లిని పలకరించేరాయన.

"రెండు మూడు రోజులుగా లంకణాలు ... మూసినకన్నెరగదామె" అంది లలితాంబ.

"అలాగా .. మరి ఆచార్యులు గారొచ్చి చూశారా ?" తల్లి చేతిని పట్టుకుంటూ అడిగా రాయన.

"చూశాడ్రా! కుర్రనాగన్న అతగాడికేంతెలుసు. వాళ్ళనాన్న . . భయంకరాచార్యులు అంటే అపర ధన్వంతరి అనుకో. ఏమిటో ఆరోజులు పోయాయి. ఇతగాడేవో నాలుగు కుప్పెలిచ్చి వెళ్ళాడు" అంది సోమిదేవమ్మ మెల్లిగా.

"నేను కనుక్కుంటానులే అమ్మా. ఇప్పుడాయన నందిసావిడిదగ్గర కలిసేడు. నీ విషయం ప్రస్తావించలేదు. అంటే అంత అనారోగ్యం ఏమీ లేదన్నమాట."

"నాన్నా ! ఇందాకా మాష్టారొచ్చేరు నీకోసం. నేనూ, అన్నయ్య, తమ్ముడూకూడా పరీక్ష ప్యాసు అయ్యేముట. చెప్పేరు" అంది సంబరంగా మీనాక్షి.

"బావుంది. వాళ్ళేరీ !

"వాళ్ళు పరిగెత్తారు...అందరికీ చెప్పాలని."

"శ్రీరాముడు ఉత్సాహం పట్టలేకపోతున్నాడు. వాడు అమలాపురం వెళ్ళి ఆరవ తరగతిలో చేరతా నంటున్నాడు." చిమ్నీ తుడిచి దీపం వెలిగిస్తూ అంది లలితాంబ.

దీపం వెలిగించి భర్త ముఖంలోకి చూసింది.

ధర్మో రక్షతి రక్షితః

మండువాలో చీకటిని చిన్న దీపం చీల్చలేక పోతోంది. లలితాంబ భర్త మొహంలోని భావాలు చదవలేకపోయింది. దీక్షితులుగారు మాట్లాడలేదు.

"ఇప్పటికే వాడు అల్లరివెధవ అయిపోతున్నాడ్రా యజ్ఞన్నా. చదువు చాలు కాని వాణ్ణి పెద్దాడిలా మన చదువు చదువుకోమను. ఇహం పరం... అంతే కాని పట్నాలూ, చదువులు... మన ఇంటా వంటా లేవు. మీ నాయనగారేం చదువులు చదివేరని ఈ లంకంత కొంప కట్టించేరు ? నువ్వేం చదువులు చదివేవని ఊరంతా బ్రహ్మరథం పడుతున్నారు నీకు ?" సాగదీసింది సోమిదేవమ్మ మంచంమీదనుంచే.

లలితాంబ దీపం లోగిలి మధ్యలో వున్న ఇనప చువ్వకు తగిలిస్తూ "అదేవన్నమాట. ఎల్లకాలం ఇలా జరుగుతుందా ? కుర్రాడు సరదాపడుతున్నాడు. చదివిస్తే ఏం పోయిందీ ?" అంది.

శ్రీరాముడు పరిగెత్తుకొచ్చాడు. చీకట్లో మూలగా వున్న తండ్రి కనిపించలేదతనికి.

"అమ్మా ! మన పెద్దనాన్నగారమ్మాయి రత్నం... కరణంగారి కామేశ్వర్రావు కూడా ప్యాసయ్యేరు. కామేశ్వర్రావు అమలాపురంలో చదువుతాడుట" ఉత్సాహంగా చెప్పేడు.

వెనకనే నెమ్మదిగా లోపలికొచ్చిన గౌతమశాస్త్రి

"అమ్మా బుచ్చిరాజుగారి సుబ్బరాజు ఒకటి ప్యాసయి రెండులోకొచ్చాడే..." అన్నాడు.

"అమ్మా ! నేనూ అమలాపురం వెళ్ళి చదువుతానే" అన్నాడు శ్రీరాముడు, తల్లి కొంగు పుచ్చుకుని.

"అరిగో... మీ నాన్నగారొచ్చారు. ఆయన్ని అడుగు" అంది లలితమ్మ కొడుకుని విదిలించుకుని వంటింట్లోకెళ్తూ.

తండ్రిని చూసిన గౌతమశాస్త్రి నెమ్మదిగా వీధిలోకెళ్ళిపోయాడు.

శ్రీరాముడు మాత్రం కాళ్ళ నేల నాటుకొని పోయినట్లు నిలబడిపోయాడు.

"పరీక్ష అయిందటగా?" దీక్షితులుగారడిగేరు.

తలూపేడు శ్రీరాముడు.

"బాగుంది. రేపటినుంచి నువ్వూ సంత చెప్పుకో."

"అది కాదండీ ! నేను చదువుకుంటాను. కామేశ్వర్రావు ... " మెల్లిగా చెప్పబోయాడు.

"కాముడ్ని కరణంగారు అమలాపురంలో చదివించబోతున్నారంటే, ఆయన కక్కడ బంధువు లున్నారు ... చదివిస్తారు. అలాంటి పిచ్చి వేషాలేయక ... వెళ్ళు. అయినా వాళ్ళ కరణంగిరీకి నాలుగు క్లాసులు ఎక్కువ కావాలి. మనకా చదువు చాలు వెళ్ళు" అన్నారాయన.

శ్రీరాముడు తలొంచుకుని లోపలకి వెళ్ళి పోయాడు.

"మీరు లేచి స్నానంచేసి, సంధ్యావందనం, జపం కానివ్వండి; పట్టుబట్ట పీటమీదపెట్టాను" అంది లలితాంబ.

"వంటయిందా ?"

"అయింది."

"పరమేశ్వరుడేడీ ?"

"శర్మగారింటికి పాఠానికెళ్ళాడు."

"సరే పద ... నందిసావిడి దగ్గర మళ్ళీ సభ వుంది."

"ఏమిట్రా హడావుడి ?"

"శ్రీకృష్ణాష్టమి వస్తూంది కదే!" అన్నారు దీక్షితులుగారు తల్లితో.

(ఇంకా వుంది)


ఎన్నికలు

ఎన్నికలు ఎన్నిసార్లు
జరుపుకున్నా
రోజా రాజ్యాంగం
మార్చుకున్నా
నీతిలేని నేతలు
మారకున్న
జాతికి మాత్రం
ఒరిగేది సున్న !

— విప్పర్ల సూర్యప్రకాశరావు

ఖర్చులు తగ్గించుకొనేందుకు-
సిఫార్సుప్రకారం ఎరువులను వాడండి





నీటిసాగు మిరప, ప్రత్తి పంటలకు సిఫార్సు ప్రకారం ఎరువులను వాడిన చాలా లాభకరం.

ఏ పంటకైనా ఎరువుల వాడకంద్వారా ఒక క్వింటాలు దిగుబడి కయ్యే ఖర్చును తగ్గించవచ్చు. నీటిసాగు మిరపపంటకు, సిఫార్సు ప్రకారం ఎరువులను వాడిన, ఒక క్వింటాలు మిరపకాయ పండించటానికి అయ్యే ఖర్చు క్రింద సూచించిన విధంగా తగ్గుతుంది.

నీటిసాగు మిరప పంట	ఎరువులు వేయకపోతే	సిఫార్సు ప్రకారం ఎరువులు వేసినప్పుడు
ఎకరానికి సాగుబడి ఖర్చు	రు. 1600/-లు	రు. 2170/-లు
ఎకరానికి దిగుబడి	4 క్వింటాళ్లు	10 క్వింటాళ్లు
క్వింటాలుకు ఖర్చు	రు. 400/-లు	రు. 217/-లు

పైవిధంగానే, ప్రత్తిపంట సాగుబడిలో కూడా సిఫార్సు ప్రకారం ఎరువులను వాడిన, ఒక క్వింటాలు ప్రత్తి పండించటానికయ్యే ఖర్చు తగ్గుతుంది. పంట ఖర్చులు తగ్గించుకోవాలన్నా, హెచ్చు లాభాలు పొందాలన్నా సిఫార్సు ప్రకారం ఎరువులను వాడాలి.

నీటిసాగు మిరప, ప్రత్తి పంటలకు అనువైన ఎరువు, విజయ్ 17-17-17. ఎకరానికి 140 కిలోల విజయ్ 17-17-17ను దుక్కిలోను, 80 కిలోల విజయ్ యూరియాను పైరుమీద వేయండి. మొక్కలను మడిలో నాటేటప్పుడు విజయ్ 17-17-17ను మొక్కలకు 5 సెం.మీ. లోతుగాను, 5 సెం మీ. ప్రక్కగాను వేయండి.

ఇంకా వివరాలకు ఈ క్రింది చిరునామా నుండి ఈ పంటకు సంబంధించిన పుస్తకాన్ని తెప్పించుకోండి.

ఏరియా మేనేజరు
మద్రాసు ఫర్టిలైజర్సు లిమిటెడ్
44, కాంతినగర్
హైదరాబాద్-500 028


VIJAY
MADRAS FERTILIZERS



పైర్ల సరియైన పోషణకు
విజయ్

విజయ్ 17-17-17 ఎరువుల నిర్ణీత పరిమాణముల శాతం	
నత్రజని	17
భాస్వరం	17
పొటాష్	17
నింపుడు పదార్థం (మెత్తని ఇసుక లేదా డొలమైట్)	12.5

HTM-MFL-2316



డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

కె బి. ఆర్. — యర్రముక్కపల్లె

నా వయస్సు 30 సంవత్సరములు. నాకు నడుం పట్టినట్లు వుండి వెన్నుపూసలో విపరీతమైన బాధగా వుంటుంది. ఈ బాధవల్ల చాలాసేపటి వరకు మామూలుగా నిలబడలేకపోతున్నాను. కొంచముసేపు కూర్చుంటే లేచి సరిగా ఎలబడలేను. వేసవికాలంలో మరీ ఎక్కువగా వుంటుంది. ఎందువలన ఇలా వస్తోంది ? ఏ మందులు వాడాలి తెలుప ప్రార్థన.

★ స్పాండిలైటిస్ అనే రోగంవల్ల ఇలా జరిగే అవకాశం ఉన్నది. మీరు వెన్నెముక ఎక్స్‌రే తీయించి ఆర్థోపీడిక్ వైద్యులకి చూపించండి. రోగనిర్ధారణను అనుసరించి చికిత్స చేయవలసి ఉంటుంది.

తాత్కాలిక ఉపశమనానికి, ఆస్పిరిన్, నోవాల్జిన్ వంటి మందులు వాడవచ్చును. వీటినికూడా నిరంతరంగా వాడటంవల్ల, వచ్చే అవాంతరాలు ఎక్కువేనని తెలుసుకోవాలి.

కె. యు. డి. — కొండపాటూరు

నా వయస్సు 20 సంవత్సరములు. నాకు ఒక సంవత్సరమునుండి కండ్లు ఎరుపుగా వుండి దురద పెడుతున్నాయి. ఎక్కువగా జలుబు చేసిన టైములో అలా వుంటుంది. ఇద్దరు ఆఫ్తాల్‌మాలజిస్టులకు చూపించినాను. అలర్జీ అని చెప్పినారు.

★ వారు చెప్పినది నిజమే! జలుబు చేసిన సమయాలలో అలా ఉండటం అనేది అలర్జీని మాత్రమే సూచిస్తుంది. మలపరీక్ష చేయించుకొని అందులో క్రిములుంటే వాటికిగాను మందు తీసుకోవటం, విటమిన్ బి కాంప్లెక్సు మాత్రలను ఎక్కువగా వాడటం అదనంగా మీరు తీసుకోవలసిన జాగ్రత్తలు. కంటికి మీరు ఇదివరకు వాడిన డ్రాప్స్ చాలు. దురదలు ఎక్కువగా ఉంటే అవిల్, పిరిటాన్ వంటి మాత్రలు వాడవలసి ఉంటుంది. దుమ్ము, ధూళి కళ్ళలో పడకుండా మామూలు అద్దాల కూలింగ్ కళ్ళజోడు వాడటం మంచిది.

ఎస్. ఎన్. ఎమ్. — తుంగభద్రాడామ్

నా వయస్సు 30 సంవత్సరములు. చాలా రోజులనుండి నా తొడల్లో ప్రక్కల చర్మం గరుకుగా వున్నది. మొదట్లో మోచేతులక్రింద గూడా చర్మం అలాగే గరుకుగా వుండేది. ఎందువల్ల ఇలా చర్మం మొద్దుబారి గరుకుగా తయారవుతోంది ? దీనికి నేను ఏమి చెయ్యాలి ?

★ ఈ లక్షణం ఇదివరకు విటమిన్ 'ఏ' లోపంవల్ల మాత్రమే వస్తుందని అనుకోవటం జరిగింది. కాని ప్రస్తుతం ఫాటీయాసిడ్ల లోపంవల్ల ఇలా జరుగుతుందని అంచనా.

పై పూతగా ఆలివ్ ఆయిల్ వాడటం, లోనికి విటమిన్ 'ఏ' మాత్రలు వాడటం మంచిది.

ఎస్. ఆర్. — విశాఖపట్నం

నా వయస్సు 19 సంవత్సరములు. నేను ఏ ఇంటర్వ్యూకు వెళ్ళినా పొడవు 55 కంటె తక్కువగా వున్నానని, ఛాతీ గూడా చాలదని అంటున్నారు. కాబట్టి శారీరకముగా ఎదగాలంటే ఏమి చెయ్యాలి ?

★ మనిషికి పొడవు అనేది ప్రకృతి సిద్ధంగా రావలసిందే తప్ప మందుల వల్ల లాభం ఉంటుందనుకోవటం పొరపాటు. ఛాతీ పెరగటానికి బ్రీతింగ్ ఎక్సర్‌సైజులు, వ్యాయామం చేయటం మంచిది.

బి ఎస్. ఆర్. — పాలకొల్లు


హైడ్రోసీల్ ఎందుకు వస్తుంది ?


★ హైడ్రోసీల్ రావటానికి రెండు ముఖ్య కారణాలున్నాయి ఒకటి ఫైలేరియా రోగం, రెండవది ఏదైనా దెబ్బ తగలటం. ఇలా వచ్చే రోగాన్ని హెమటోసీల్ అని అంటారు ఎందువల్ల ఏర్పడినా టెస్టికల్స్‌మీద నున్న పొరలమధ్య ద్రవం చేరటం జరుగుతుంది. అది నీటివంటి ద్రవం అయితే హైడ్రోసీల్ అనీ, రక్తం అయితే హెమటోసీల్ అనీ అంటారు

కె ఆర్ కె — బుచ్చిరెడ్డిపాలెం

నాకు 20 సంవత్సరాలు. అవివాహితుడను. నాకు పురుషాంగము చివర కొంచము చర్మము వున్నది. చిన్నప్పటినుండి ఆపరేషన్ చేయించుకోవాలని చెబుతున్నారు. ఆ ఆపరేషన్ పేరేమిటి ? ఆపరేషన్ ఎంతసేపు పడుతుంది ? ఎన్ని రోజులు బెడ్‌మీద వుండాలి ? నెప్పి వుంటుందా ? అసలు తప్పనిసరిగా ఆపరేషన్ చేయించుకోవాలా ? చేయించుకోకపోయినా పరవాలేదా ?


★ ఆపరేషన్ పేరు సర్కమ్‌సిషన్. ఆపరేషన్ అరగంటకన్నా ఎక్కువసేపు పట్టదు. దీనికి బెడ్‌మీద ఉండవలసిన అవసరంలేదు ఆపరేషన్ చేసిన ప్రాంతంలో కొద్దిగా మంట మాత్రం రెండు మూడు రోజులు ఉంటుంది. ఆపరేషన్ చేయించుకోవటం వల్ల చర్మం తేలికగా వెనుకకు వెళ్ళే అవకాశం ఉంటుంది. ఇంటర్‌కోర్సు సమయంలో నెప్పి ఉండదు






జి. ఆర్.ఎస్*కలిగిన క్రొత్త ప్రెస్టీజ్ ఒక్కటే అత్యంత భద్రమైన ప్రెషర్ కుక్కర్

క్రొత్త **ప్రెస్టీజ్**



జి ఆర్ ఎస్ అంటే ఏమిటి?


గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ ఒక విశిష్టమైన నమూనాలో రూపొందించబడింది నీరు మరగబెట్టడం ఎంతో నిరపాయకరమో, ఈ సాధనంతో కూడిన ప్రెషర్ కుక్కర్‌తో వంటచేయడం కూడా అంత నిరపాయకరం ప్రెషర్ కుక్కర్ మూతలో ప్రత్యేకంగా అమర్చబడిన రంధ్రంద్వారా, గేస్కెట్ అపాయకరమైన స్థితిని చేరిన ఆవిరి ఒత్తడిని అత్యంత భద్రంగా వదలివేస్తుంది జి ఆర్ ఎస్ అమర్చడంవల్ల 'క్రొత్త ప్రెస్టీజ్' పూర్తి భద్రతగల ఏకైక ప్రెషర్ కుక్కర్‌గా తీర్చి దిద్దబడింది



అది ఎలా పనిచేస్తుంది?


వంట త్వరగా పూర్తవడానికి ప్రెషర్ కుక్కర్లన్నీ ఆవిరినే ఉపయోగించుకుంటాయి కొన్ని సమయాలలో కుక్కర్ లోపల ఆవిరి ఒత్తడి అవసరానికి మించి ఉంటుంది సాధారణ పరిస్థితులలో ఈ ఆవిరి ఒత్తడి కుక్కర్ మీది వెయిట్‌వాల్వ్ రంధ్రం ద్వారా బయటకు పోతుంది అయితే, ఆహార పదార్థాలచే ఈ రంధ్రం కప్పివేయబడినప్పుడు కుక్కర్ ప్రేలిపోయే ప్రమాదం ఉంటుంది

'క్రొత్త ప్రెస్టీజ్'లో ఎప్పుడైనా ఆవిరి ఒత్తడి అదికమైనప్పుడు ప్రెషర్ కుక్కర్ మూతలో అమర్చబడిన జి ఆర్ ఎస్ రబ్బర్ గేస్కెట్‌ను సాగేలా చేసి అధిక ఒత్తడిని అంతర్ముఖంగా. భద్రంగా వదలివేస్తుంది.




జి ఆర్ ఎస్ ఎందుకు అవసరం?

మీరు సేఫ్టీ ప్లగ్‌ను మార్చవలసి వచ్చినప్పుడు మీకు నకిలీది లభించవచ్చు అవి అత్యవసర సమయాలలో సరిగా పనిచేయదు దురదృష్టవశాత్తు, సేఫ్టీ ప్లగ్ నకిలీదో, అసలైనదో మీరు గుర్తించలేరు, ప్రమాదాన్ని ఎందుకు కొనితెచ్చుకోవాలి? **జి ఆర్ ఎస్ ఎన్నడూ విఫలంకాదు**



100% భద్రత



మామూలుగా వంటచేసే పద్ధతిలో జి ఆర్ ఎస్ జోక్యం ఉండదు.

ఉండనే ఉండదు అందులో మార్చడానికి ఏమీలేదు. రబ్బర్ గేస్కెట్ ఆవిరిని వదలి పెట్టగానే మీరు చేయవలసిందల్లా శుభ్రంచేసి ఒక స్పూన్ సహాయంతో యధాస్థానానికి త్రోయడం మాత్రమే, తరువాత వెయిట్‌వాల్వ్ రంధ్రాన్ని శుభ్రంచేసి కుక్కర్ వాడండి

చిన్నపిల్లలు సైతం నిర్భయంగా వాడగలిగే భద్రమైన కుక్కర్ — అదే గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ కలిగిన "క్రొత్త ప్రెస్టీజ్".

* గేస్కెట్ రిలీజ్ సిస్టమ్

TTK తయారీ.

Prestige



ప్రెస్టీజ్ . భారతదేశములో ప్రెషర్ కుక్కర్‌ను ప్రవేశపెట్టినవారు

maa(s) TTP 3 Tel b 82

సీరియల్
కాలం కరిగాక
వలివేటి నాగచంద్రావతి

(గత సంచిక తరువాయి)

తోణక్కుండా కూర్చున్న బిందు వీరి రాకతో కదిలి చటుక్కున లేచి నుంచుంది.

అర్థంకాని అయోమయావస్థలో వారిని వుంచి ఎవరికి చెబుతోందో తెలీకుండా శూన్యానికి ''గుడ్‌బై'' అంటూ చెప్పి విసురుగా గుమ్మం దాటేసింది బిందు.

ఏదో ప్రణయ కలహం కాబోల్లెమ్మనుకున్నారు కేశవరావుగారు. ఆయన బుద్ధి అంతకన్న దూరంగా ప్రసరించలేదు.

కామేశ్వరమ్మ అలా కాదు. ఆవిడ మెదడు బహా సునిశితమైనది. మహా మెళుకువ కలిగినది

పూర్తిగా పొత్తు చెడిందని తెలీకపోయినా, ఇది ప్రణయ కలహం కాదు. మొత్తానికి పెద్ద పెట్టునే లుకలుకలు బయలుదేరాయని స్పష్టమయింది ఆమెకి.

పగవాడికి కష్టం కలిగించాలని తలపోసే వేళకి కర్మవశాత్తూ ఆ కార్యం భగవంతుడే నిర్వర్తిస్తే పగ నిండిన మనసుకి పరమానందం కలిగినట్టు ఆమె మనసు 'అమ్మయ్య' అనుకున్నది.

ఆ రాజే రాజే మంటలోనే తనుగూడా ఓ సమిధ వేసి ఆ వైముఖ్యాన్ని అధికం చెయ్యాలనే తహతహలో, ''అబ్బే ఏమి సమ్మంధంరా — దిక్కుమాలిన సమ్మంధం! తండ్రీ కూతుళ్లు ఇద్దరికిద్దరే ఒట్టి పెడకొయ్యలు. తాపట్టిన కుందేటికి మూడే కాళ్లనే రకం కూతురు; నయానా భయానాకూడా ఒంగే వయినం నాకయితే కనబడలేదు. ఇక ఆ తండ్రి అంతకుమించిన పెడసరం మనిషి. ఆస్తి గుర్రప్పందేలకీ, కొబ్బరి బొండంతో కూతుర్ని మనకీ దానం చేస్తాట్ట . . బావుందా ?'' ఒక్క వూపున రంగారావుగారిమీది అక్కసునీ, ఆయనగారి కూతురి మీద అయిష్టాన్నీ వెళ్లగక్కి వూపిరి పీల్చుకున్నది కామేశ్వరమ్మ.

భార్య వైఖరిపట్ల తనకున్న నిరసనంతా వెళ్లడయేటట్టు కామేశ్వరమ్మకేసి చురచురలాడుతూ ఓ చూపు విసిరి తలతిప్పుకున్నారు కేశవరావుగారు.

ఈవిడగారి ఈ గడుసు పోకిళ్లకి ఆ కొడుకే తగిన శాస్తి చేయాలి ''నీ యిష్టానిష్టాలతో నీ రిమార్కులూ ప్రశంసలతో నాకు ప్రమేయంలేదు. కట్నాలూ గిట్నాలూ అసలవసరంలేదు. నేనా అమ్మాయినే పెళ్లాడుతా'' అని ఫెడేల్మని సమాధానం చెప్పి తల్లి నోరు వాడే మూతపడేస్తాడు లెమ్మన్న దిలాసాతో సావధానంగా పేపరు తీసుకుని కుర్చీలో చేర్లబడబోయి, ''నిజమేనమ్మా! పైమెరుపులు చూసి భ్రాంతిపడి మోసపోయాను. మనకీ సమ్మంధం నప్పదు'' అంటోన్న మురళి మాటలు విని ఎట్లా వున్నవాడు అట్లాగే నోరావలించేశారు.

*　　*　　*

తెల్లవారుజామున తల్లితండ్రుల్ని బండెక్కించి వచ్చి తనసామాన్లుకూడా సర్దుకుంటున్నాడు మురళి.

ఈ వార్త నౌకరుద్వారా విన్న రంగారావుగారి మనసు వికలమయింది. రాత్రినించి బిందుకూడా అన్యమనస్కంగా, నిర్లిప్తంగా వుండటం ఆయనకు తెలుస్తూనే వున్నది. కామేశ్వరమ్మ ఆశాపాతకాన్ని గురించి చెప్పినప్పుడు కూడా నిరాసక్తంగా ఊకొట్టిందే తప్ప ఏ విధమైనటువంటి వ్యాఖ్యానమూ చెయ్యలేదు.

'అటు మురళి వైనమూ అంతుపట్టకుండానే వున్నది. తలితండ్రుల్ని ఎదిరించలేక తప్పించుకో చూస్తున్నాడా ... ? లేకుంటే అసలు రంగు ఇప్పుడు బయటపడేస్తున్నాడా ... ?' అయోమయంగా, అస్థిమితంగా వున్నదాయనకి.

బ్రేక్ ఫాస్టు కోసం డైనింగు టేబుల్ సర్దుతున్న బిందుతో మెల్లగా, ''తెగేదాకా లాగి నేనే పొరపాటు చేశానేమో బేబీ! నువ్వేదో ఫీలవుతున్నట్టున్నావు ... నేను వెళ్లి అతనితో మాట్లాడి అంతా సరిచేసి వస్తాను. నువ్వు బాధపడకమ్మా'' అన్నారు పశ్చాత్తాప కంఠంతో.

స్లైసెస్‌కి వెన్నపూస్తున్న బిందు తత్తరపడుతూ, గబుక్కున తలెత్తి, ''లేదు లేదు డాడీ .. నేనేమీ బాధపడ్డంలేదు మీరు వాళ్లకి తగిన విధంగానే జవాబు చెప్పారు. మురళి దగ్గరకు వెళ్ళే అవసరం మీకు లేదు'' అన్నది గబగబ

కుర్చీ ఇవతలకుజరిపి కూర్చుంటూ, ''కాదమ్మా మనం మరీ కాలానికి వ్యతిరేకంగా ఆలోచిస్తా మనుకుంటాను. దానంతోపాటు దక్షిణ ఇవ్వటం ఆచారం. అట్లాగే కన్యతోపాటు కానుక అడగటం కూడా ఈదేశ సాంప్రదాయమే ఆ రివాజుప్రకారమే అడిగారు; వాళ్ళ తప్పేమున్నది? నేను కోపగించుకునీ, ఆవేశపడ్డం నా తొందరపాటు కదా!'' అని అన్నారు భారంగా

ఒక ప్లేటు ఆయన ముందుకు తోస్తూ, ''పదుగురు మూఢంగా పాటిస్తున్నంతమాత్రాన తప్పు ఒప్పు అవుతుందంటారా డాడీ? పోనీ అది ఒదిలేయండి. ఒకనాడు నేనే కావాలని వెంపర్లాడిన వారు కూడా ఈ కట్నకానుకలు అడ్డుగోడలవటం బట్టే పారిపోతున్నా రనుకుంటున్నారా మీరు ?'' పేలవమైన చిరునవ్వుతో అడిగింది బిందు

''మరి? ఆశయాలున్నప్పటికీ పెద్దవాళ్లకి తలవంచటం తప్పనిసరి అయింటుందతనికి.'' అంటూ మురళిని సమర్థించబోయారేగానీ, ఆయనొకందుకు బాధపడుతూనే ఉన్నారు. ''ఏదో ఆవేశంలో అనేశాడేకానీ ఈ ఆస్తంతా బిందుకివ్వక తనేమి చేసుకుంటాడు ? మురళికూడా తనని అర్థం చేసుకోలేకపోయాడా ? అతను ఒచ్చి, 'వాళ్లమాట పట్టించుకోవద్దు. నాక్కావలిసింది బిందుమాత్రమే' అని ఒక్కమాట అనుంటే తనెంతసంతోషించేవాడు! అలా జరిగి 'డబ్బు ప్రమేయం లేకుండానే నా బిడ్డని అభిమానించేవాడితను' అని రూఢి అయిన్నాడు ఏభై గాదు ఎనభైవేలు పారేసి వాళ్ళవాళ్ళని ప్రసన్నం చేసుకునేవాడు కదా తను.' అన్నదే ఆయన విచారం.

అయినాపైకి సానుభూతిచూపిస్తూ, ''పాపం— మా ఇద్దరిమధ్య అతనిపని అడకత్తెరలో పోకచందమయింది.'' అనే జాలిపడ్డారు.

జరిగిన కథ — 9: కేశవరావ్, కామేశ్వరమ్మగార్ల ఏకైక పుత్రుడు మురళి — రంగనాథం, రాజ్యలక్ష్మమ్మగార్ల ఆఖరి సంతానం మీనాక్షిని మాయమాటలతో మోసపుచ్చి తన కోర్కెను తీర్చుకొంటాడు. కామేశ్వరమ్మకు ఆడపిల్ల పుడుతుంది. మీనాక్షి గర్భవతి అవుతుంది. మురళిని కేశవరావ్ వైజాగ్ మెడికల్ కాలేజీలో చేర్పించి వస్తాడు. చివరికి చేసేదిలేక మీనాక్షిలో పెరుగుతున్న పాపాన్ని రాజ్యలక్ష్మమ్మ నాటు వైద్యంతో నిర్మూలించటానికిప్రయత్నిస్తుంది. ఆ వైద్యం మీనాక్షి ప్రాణాల్నే హరిస్తుంది. మురళి చదువు పూర్తిచేసి హౌస్ సర్జన్ చేస్తుంటాడు. రంగారావుగారి ఏకైక పుత్రిక హిమబిందుతో పరిచయం కల్గుతుంది మురళికి. ఆమె మనసులో కూడా స్థానాన్ని సంపాయిస్తాడు. కేశవరావ్‌గార్కి కాబోయే కోడలు బిందు నచ్చింది. కానీ కామేశ్వరమ్మకు మాత్రం ఆమె వేషధారణ, చిన్నపిల్లల చేష్టలు, మగరాయుళ్లా తిరగటం సుతరామూ నచ్చలేదు అలాగని రంగారావుగారి ఆస్తి, అంతస్థు, హోదా ఇవన్నీ చూసాక ఒప్పుకోకుండానూ వుండలేకపోతోంది. లాంఛనాల పేరుతో కామేశ్వరమ్మ కోరే గొంతెమ్మ కోర్కెలను వినివినీ విసిగిపోయిన రంగారావ్‌గారు చివరకు 'నా ఆస్థిలో చిల్లిగవ్వ కూడా ఇవ్వను' అని ఖచ్చితంగా చెప్పటంతో ఆమె వాక్ ప్రవాహానికి ఆనకట్ట పడుతుంది. ఈలోగా — మురళి చెల్లెలు వసంతను తీసుకొని హాస్పటల్‌లో వున్న ఓ ఫ్రెండ్‌ను చూసివస్తూ దారిలో కన్పించిన మరో ఫ్రెండ్ రామకృష్ణ స్కూటర్‌మీద ఎక్కి అతన్ని ఆనుకొని కూర్చున్న బిందును చూసిన మురళి ఆమెను తీవ్రంగా విమర్శిస్తాడు ఆ తరువాత ఇద్దరిమధ్యా వాగ్వివాదం జరుగుతుంది. ఆ తరువాత వారిద్దరు విడిపోవటానికే నిశ్చయించుకొంటారు.

కప్పులోకి డికాక్షన్ ఒంచుతున్న బిందు తండ్రి అన్నమాట విని తలెత్తి, "మీరెంత అమాయకులు డాడీ !" అన్నది ఆప్యాయంగా.

"ఏమ్మా అలా అంటున్నావు ?" ఆశ్చర్యంగా అన్నారు రంగారావుగారు.

"కామేశ్వరమ్మగారు ఎటువంటి మనిషయినా తనగుణాల నావిడ కప్పెట్టుకో ప్రయత్నించలేదు డాడీ ! నన్నడిగితే అదిగూడా ఒక సుగుణమే.

మేడిపండుజాతి మనుషులుంటారు కొందరు. పై రూపంమటుకే బంగారం; అంతరంగమంతా ఒట్టి చీకటికోణం. పలుకులు సంస్కారయుతాలు; కడుపులో ఉద్దేశ్యాలు మాత్రం అందుకు పూర్తిగా విరుద్ధాలు.

అటువంటి మనుషులు దూరం అవుతున్నందుకు విచారించనక్కరలేదు డాడీ అసలలాంటివాళ్ళకు చేరువయినందుకే చింతించాలి మనం." కప్పుసాసర్లో పెట్టి లేచిపోయింది బిందు

మరి కాస్సేపటికి, "ఆ బాబుగారు స్నేహితుడి గదికి మారిపోతున్నాడటమ్మా. ఈ తాళంచెవి మీ చేతికిమ్మన్నారు" అని తోటమాలి చెబుతున్నప్పుడు మనసే మొద్దుబారినట్టు చలనరహితంగా నిలబడి పోయిన కూతుర్ని చూసి 'నా బిడ్డ మనసు తీవ్రంగా గాయపడింది, అనుకుంటూ కలతపడిపోయారు రంగారావుగారు.

ఓదార్పుగా భుజం తడుతూ, "డోంట్‌వరీ బేబీ. తేలిగ్గా తీసుకో. మరిచిపోడానికి ప్రయత్నించు." అన్నారు మృదువుగా.

"నిజమే డాడీ. తీపిగురుతుల్ని పదిలంగా దాచుకోవాలనీ, చేదు అనుభవాలని హృదయాన్నించి తోసేసి మరిచిపోవాలనీ నాకూ తెలుసును. కానీ అది అంత సులువుకాదు. సున్నిత మనస్కుల కది అసాధ్యం కూడానేమో." ఈ మాటలు బిందు పైకి అనలేదు.

* * *

కాలచక్రం సంవత్సరాలనబడే మైలురాళ్ళ మరో ఐదింటిని దాటవేసింది.

మురళి డాక్టరయి కూడా ఐదేళ్ళయింది. స్వంత ప్రాక్టీసు పెట్టలేదతను. డిస్పెన్సరీ ఓపెన్ చెయ్యడానికయే ఖర్చులు ఒక్కసారిగా భరించడానికి కేశవరావుగారు తటపటాయించటం, ఏమాత్రపు అనుభవమూలేని కొత్త ప్రాక్టీసులో ఎదురయ్యే సాధక బాధకాలను తాను ఎదుర్కోగలడా అన్న వెరపూ అందుకు కారణాలు.

డిగ్రీ ఒచ్చిన మొదటి ఏడాది తమ వూర్లోనే ఓ డాక్టరుగారి దగ్గర అసిస్టెంటుగా వున్నాడు. ఆ తరవాత కావాలనే గవర్నమెంట్ ఉద్యోగానికి ప్రయత్నించాడు.

ఒక చిన్న పల్లెటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టరుగా అపాయింటయ్యాడు మొదట. అక్కడ నాలుగేళ్ళున్న అనంతరం ప్రస్తుత ముంటున్న గ్రామానికి మార్చారు.

అంతే. ఈ అయిదేళ్లలో ఇంతకుమించిన మార్పేమీ రాలేదు అతని జీవితంలో.

నిండు యవ్వనంలో ఉన్నవాళ్లకి ఐదేళ్ళంటే తక్కువ కాలమేమీ కాదు.

పెళ్లనీ, సంతానమనీ, ఎన్నో ముఖ్యమైన ముద్రలు బ్రతుకులో ఏర్పడాల్సిన విలువయిన సమయం.

మురళి విషయంలో కూడా తల్లి ఎంతో పాకులాడింది; వేగిరమే పెళ్లి చేసి కొడుకునో ఇంటి వాడిగా చూడాలని.

'అక్కడో సమంధముంది.' 'ఇక్కడో సమంధ ముంది. చూద్దువుగాని రారమ్మని' ఉత్తరాలమీద ఉత్తరాలు గుప్పించేది మొదట్లో.

అయిపోయిన అత్తరు సీసాలో ఒదలని సువాసన లాగ మురళి ఎడదలో అప్పటికింకా బిందు స్మృతులు చెరగకపోవటంవల్ల పెళ్లి మాటెత్తినప్పుడల్లా అతని తలపులో ఆమే మెదిలేది. పూడవటానికి వీలవని వెలితేదో తనలో ఏర్పడినట్టు అనుభూతి కలిగేది. అందుబాటుకొచ్చిన అదృష్టాన్ని అవివేకంతో కాలతన్నుకున్నాడా తాను అని ఆలోచనలో పడేవాడు. అందుకు అతని అహం ఒప్పుకోనిచ్చేది కాదు.

ఇలా అస్తిమితంగా అయోమయంగా ఉన్న పరిస్థితిలో అదోమాదిరి నిస్సత్తువా, నిర్లిప్తతా



ఆవరించి తల్లి ఉత్తరాల్ని అశ్రద్ధ చేశేవాడు; వెనక్కి పెట్టేశేవాడు

ఒక్కోసారి ఆవిడ పోరు భరించలేక వెళ్లి చూసినా అక్కడ ఆ పిల్ల అందచందాలతో, బిందు అసమాన సౌదర్యాన్ని బేరీజు వెయ్యకుండా ఉండటం అతనికి సాధ్యపడేది కాదు. పున్నమివెన్నెలతో గుడ్డిదీపం వెలుతురు పోటీనా... ? ప్చ్... ఏ పిల్లా అతని కంటికి ఆనలేదు.

కామేశ్వరమ్మ, ''అంత మరిచిపోలేనప్పుడు ఆ తలబిరుసు పిల్లనే కట్టుకోలేకపొయ్యేవా — ఇప్పుడిల్లాగ మమ్మల్ని ఏడిపించకపోతే...'' అని విష్టూరాలాడేది, విసుక్కునేది; బ్రతిమలాడేది; భంగపడేది.

ఉహూ — మనసును సమాధానపరచటం మురళికి చాతనవలేదు.

విసుగెత్తి ఖర్మకీ కాలానికీ వదిలేసి వూరుకున్నది కామేశ్వరమ్మ.

నిజమే! కొన్ని సమస్యలని కాలమే పరిష్కరించాలి. కాలగమనంలో భవిష్యత్తు వర్తమానమవుతుంది. వర్తమానం భూతంలోకి తప్పుకుంటుంది

వర్తమానంలో ప్రస్తుతం ఆధిపత్యం వహించి గతం యొక్క ప్రాముఖ్యాన్ని తగ్గించివేస్తుంది. మెల్లమెల్లగా జ్ఞాపకాల అడుగుపొరల్లోకి తోసేస్తుంది. మరుపుతెరల వెనక్కి నెట్టేస్తుంది.

ఈ కాలప్రవాహ ప్రభావంగా ఏళ్ళు గడిచేకొద్దీ మురళిలో గతస్మృతులు పాతగిల్లాయి.

పూర్తిగా విస్మరించాడు అనికాదు; కానీ గడిచిపోయిన అనుభవాల అవలోకనంలో మునుపటి బాధ వుండటంలేదు. అవి క్రిందటి జన్మలోవిలాగా లీలగా, ఎవరికో సంబంధించినవాటిలా పరాయిగా అనిపిస్తున్నాయి.

అదీగాక మొదట్లో ప్రశాంతంగా అనిపించిన ఆ పల్లెపట్టు వాతావరణంలో దీర్ఘకాలం ఒంటరిగా గడిపిన ఆ జీవితం అతనికి రానురానూ విసుగు కలిగించసాగింది.

వెనక్కితిరిగి వ్యర్థం అయిన కాలాన్ని చూసుకుంటే, ''తిరిగి నా కది ఎలా లభిస్తుంది?'' అని పశ్చాత్తాపం కలగసాగింది

కా లం క రి చా క

ఈ ప్రేమలూ, ప్రణయాలూ హంబగ్; ఒట్టి హృదయ దౌర్బల్యాలు; శుద్ధ భ్రమలు. ఇల్లాంటి పిల్లీ సెంటిమెంట్సుని పట్టుకుని బంగారంలాంటి బ్రతుకుని ఏడుస్తూ ఈడవటం ఉత్తపిచ్చితనం — అన్న జ్ఞానోదయ మవసాగింది.

తన మేలే కోరిన తల్లి మాటలు ధిక్కరించకుండా వినుంటే ఇప్పుడీ పరితాపం లేకపోను కదా అనే విచారం పీడించసాగింది.

ఇష్టాన్నదాన్ని మకురుతనంకొద్దీ విసిరికొట్టి, అదికూడా దక్కదేమోనన్న జంకుతో తిరిగి చెయిజాపుతున్న కుర్రపిల్లాడిలా మురళి మళ్లీ తల్లి బ్రతిమలాడకపోతుందా అని ఎదురుచూడసాగాడు.

అతని మనశ్శరీరాలు రెండూ నడివేసవిలో చల్లగాలికి తపనపడినట్టు, శిశిర రుతువులో పూలకయి వెదుకులాడే భ్రమరం తహతహ లాడినట్టు తోడుకోసం, జోడుకోసం అణువణువునా కోరుకుంటున్న ఈ తరుణంలోనే అతనికి సోఫియాతో సాంగత్యం కలిసింది.

హాస్పిటల్లో నర్సు ఆమె. నల్లగా, కాస్త బొద్దుగా, ఆ బొద్దుతనం మూలాన్న కొంచెం పొట్టిగా అనిపించే సోఫియా ఒకసారి చూసినవాళ్లకి వికారంగా కాదుగానీ, అందమైనది అని మాత్రం అనిపించదు.

కానీ తినగా తినగా వేము తియ్యబడినట్టు, చూడగా చూడగా ఆ నలుపులోనే ఓ మెరుపూ, ఆ బొద్దుతనంలోనే ఓ సొంపూ కనిపిస్తాయి.

ముఖ్యంగా పారవశ్యంతో అరమూతలు పడుతున్నట్టుండే ఆ కళ్లచూపులు మగవాళ్లపాలిటి సమ్మోహనాస్త్రాలు.

పాడేటప్పుడుండే శ్రావ్యత కొందరికి మాట్లాడేటప్పుడు కనిపించదు. సోఫియాకి పాటలు రావు. అదో రకమైన వయ్యారంతో సాగదీసి మాటాడే ఆమె మాటలే పాటలంత తియ్యగా వుంటాయి. యిరవయి మూడేళ్ల పరువంలో పిటపిటలాడుతున్న సోఫియా కోర్కెలూరే తుమ్మెదల కళ్లకి నిండుగానే వుంటుంది — ఇది రూపం సంగతి.

ఇక ఆమె మనస్తత్వం గురించి చెప్పుకోవాలెనంటే ముందు ఆమె కుటుంబం యొక్క, ఆమె పెరిగిన వాతావరణం యొక్క చరిత్ర కొంత చెప్పక తప్పదు.

సోఫియా తండ్రి దానియేలు బస్తీలోని ఒక ఎమ్యూజిమెంటు పార్కులో పని చేశేవాడు:

దండిగానే సంపాదించేవాడు. కానీ మస్తుగా తాగేసేవాడు. అయితే ఒకటి; ఎంత ఖర్చుచేసినా జేబులో కొంత మిగిల్చేవాడు; ఎంత తాగి తూలినా ఇల్లాల్ని మరువకుండా ఇల్లు చేరుకునేవాడు.

ఈ నియమానికీ, అసలతను తాగుడికి అలవాటు పడ్డానికీ కూడా కారణం అతని భార్య మరియమ్మే.

మరియమ్మ నోటి గత్తరమనిషేకాక చౌకబారు విలాసాలకలవాటు పడ్డ మనిషికూడా.


ఆవిడకి తెల్లారి లేస్తూనే జరదా కావాలి. పొద్దెక్కుతూనే హోటల్ టిఫిన్లు కావాలి. మధ్యాహ్నంనించి సినిమాలు కావాలి అలంకారానికి గిల్టునగలు కావాలి. చెమికీ చీరలు కావాలి. వీటన్నిటికీ డబ్బు కావాలి.


దానికోసమే మరియమ్మ దానియేలుని పీడించుకుతీనేది. ఎంత సంపాదించినా భార్యని తృప్తిపరచలేక, ఆవిడ నోటి ధాటికి తట్టుకోలేక, ఆమె నదుపులో పెట్టేశక్తిలేక మధ్యే మార్గంగా తాగుబోతయ్యాడు దానియేలు.

ఉన్న గోడూ చెడిన విచారంలో మరియమ్మ మరికాస్త గయ్యాళి అయింది. కానీ దానియేలిప్పుడు ఈ దూషణ భూషణ తిరస్కారాల కతీతుడయినాడు.

సంపాదించినంత సంపాదించడం, తాగినంత తాగటం, మిగులు జేబులో వేసుకుని రీజను తప్పకుండా ఇంటికి చేరటం — ఇంతవరకు మాత్రమే దానియేలు బాహ్యలోక స్పృహలోవుండి చేసేపని.

అంతే. ఆ తరవాత అతని మస్తిష్కం జడత్వంలోకి వెళ్లిపోతుంది. మరియమ్మ అతని జేబులోది మోటగా వూడలాక్కునేది అతనికి తెలియదు; తన్నుసురుపెట్టి ఆర్జనంతా ఎదాన్నపెట్టుకుంటున్న అతని తాగుబోతు తనాన్నీ, ఆలికి కూడుపెట్టలేని అతని చేతకాని తనాన్నీ, అంత చవటని కన్న అతని తలితండ్రుల్నీ, ఆ వాజమ్మని





తనకంటగట్టిన తన తలితం(డుల్ని తూర్పార బోస్తున్నా అతనికి వినిపించదు.

కిమ్మనకుండా వెళ్లి పిల్లల మధ్యన చోటు చేసుకు ఓ మొద్దులా పడివుండిపోతాడు.

అసలీపాటి సౌభాగ్యానికి ఇంటిదాకా రావడ మెందుకయ్యా అంటే అందుకూ కారణముంది.

దానియేలు తిన్నగా ఇంటికి రానినాడు మరియమ్మే మొగుణ్ణి వెతుక్కుంటూ ఎమ్యూజిమెంటు పార్క్కి వెళ్లిపోతుంది.

ఇక నక్కడ జరిగే బీభత్సం వర్ణన కతీతం.

మేనేజిమెంటుని అదరగొట్టి, (ప్రేక్షకుల్ని బెదరగొట్టి, ఆ చుట్టు పక్కలవాళ్లు న్యూసెన్సు కేసు పెట్టేటంత కల్లోలాన్ని సృష్టిస్తుంది.

ఒకటి రెండుసార్లు ఈ అనుభవంతో బొప్పి కట్టిన ఆ పార్కు నిర్వాహకవర్గంవారు ఇక అప్పటి నించీ వేళమించకుండానే, గుణుస్తున్న పిల్లగాణ్ణి బుజ్జగించి ఒప్పించినట్టు, దానియేలు పోనంటున్నా 'నాయన్నాయన' అని గడ్డంపుచ్చుకు (బతిమిలాడి మరీ ఇంటికి పంపేస్తుంటారు. అదీ సంగతి.

కట్టుకున్నదాన్ని కట్టుబాట్లో పెట్టుకునే చాకచక్యంలేక కర్తవ్యానికి దూరంగా పారిపోయి మైకంలో తలదాచుకుంటున్న తం(డి — అల్ప (ప్రలోభాల ఆకర్షణకు లోనయి మాతృభావంలోని మూలగుణమయిన మమకారాన్నే మరిచిపోయి బిడ్డల కడుపు మాడ్చయినా ఓ సినిమాచూస్తే చాలనుకునే స్వార్థపరురాలయిన తల్లి — ఈ దంపతులకి పుట్టిన ఆ వాతావరణంలో పెరిగిన సంతానం ఎలాటి వాళ్లవుతారు ?

వారి తొలిబిడ్డ థామస్. వండిన అన్నందగ్గర కూడా కక్కుర్తిచూపే ఘటం. వెనకవాళ్ళు తన కెక్కడ మిగల్చరో అనే ఆ(తంకొద్దీ ముందస్తుగానే తిండికి కలయబడేవాడు. గిన్నెలో వున్నదంతా తోడుకొనీ ఆబకొద్దీ తినగలిగినంత తిని తతిమ్మాది పారేశేవాడు. తల్లి ఏ మూలమూలల్లోనో దాపరికం చేసుకున్న పైకంలో దొరికినంత దొరకపుచ్చుకొని, తల్లి తిట్టే తిట్లని పొగరుబోతులా ఎదురుతిరిగి తిడుతూ రోడ్లమీద సిగరెట్లు కాలుస్తూ జులాయిగా, ఆకతాయిలా తిరిగేవాడు.

తరవాతివాళ్లు సోఫియా, రోజీ. తల్లి తినగా మిగిల్చేసిన చిరుతిళ్లకోసం, వెలిసిపోయిన పూసల గొలుసుకోసం కాట్లకుక్కల మోస్తరు ఎప్పుడూ కీచులాడుకుంటూ వుండేవాళ్లు. ఇంకా సమయముంటే తల్లిలా స్వేచ్ఛగా విహరించగలిగే శుభ సమయమెప్పుడా అని వువ్విళ్లూరుతూ సోమరిగా పొద్దుగడిపేవాళ్లు — అదీ ఆ సంతానం తీరు.

సామెతలో చెప్పినట్టు తం(డి గరగర; తల్లి పీచు పీచు; అయినప్పటికీ పనసపండు బిడ్డలు రత్న మాణిక్యాలు కావటానిక్కారణం — అక్కడ (ప్రసరించేది భగవంతుని కృపావీక్షణం; దానిని సృజించేది ఆయన కరుణామయ అమృత హస్తం.


వీరిబిడ్డలిలాగ మట్టిబెడ్డలవడానికి కారణం— ఇక్కడ మానవుల కుటిలపు దృష్టి సోకడం, వారి మకిలిచేతులు తాకడమే అయివుండొచ్చును.

ఇలాగ కుంటినడకలు నడుస్తున్న వారి సంసార శకటం ఆ విధంగానూ ఎన్నాళ్లో సాగింది కాదు.

ఓఓబి బ్లూ డిటర్జెంట్ పౌడరు చాలా తక్కువ ఖర్చుతో మీ బట్టలకొక ప్రత్యేక చలవ ఇవ్వడానికి-

ఓ ఓ బి బ్లూ డిటర్జెంటు వాషింగు పౌడరు నురుగులో తెల్లదనం ఇచ్చే ఓ ప్రత్యేక పదార్థమున్నది. తళతళలాడే మీ బట్టల తెల్లదనానికి, లాండ్రీ వుతుకులాంటి కొత్తదనానికి, మరియు మీ బట్టల సురక్షితానికి, ఈ ప్రత్యేక పదార్థమే కారణము.—

అల్ట్రా మెరైన్ అండ్ పిగ్మెంట్సు లిమిటెడ్
రాణిపేట,
తమిళనాడు.



కేవలము బట్టకి నాలుగు పైసలే!

ఓఓబి బ్లూ డిటర్జెంట్ పౌడరు

Sista's-UPL-82 A 81.Tel

ఉన్నట్టుండి ఎమ్యూజిమెంట్ పార్కుమీద రైడింగ్ జరిగింది. మరికొందరితోపాటు దానియేలు అయిపులేకుండా మాయమయిపోయేడు.

నోరుపెట్టుకునెగ్గి అవసరాలు తీర్చుకునే రోజులు వెళ్లిపోయాయి మరియమ్మకి. వరదాలమాట అటుంచి కడుపు నిండటమే గగనమై ఒడ్డునపడ్డ చేపలా గిలగిల్లాడిపోయింది; కొన్నాళ్లపాటు.

దాంతో గడుసునోటికిగడియలువేసి బతకనేర్చిన తెలివితేటలు గడించుకున్నది. సానుభూతి చూపించ వచ్చిన దానియేలు మిత్రులు కొందరితో ఒక ఒప్పందం కుదుర్చుకున్నది.

దాన్నిప్రకారం వాళ్లు మరియమ్మ ఇంటిలో చతుర్ముఖ పారాయణం కానిస్తారు. వెళ్ళేటప్పుడు తృణమో ఫణమో విదిల్చిపోతారు.

ఈ విధంగా బండి మళ్లీ నడక ప్రారంభించింది. నడక కాదు... ఈసారి పరుగందుకుందనే అనుకోవాలి.

మరియమ్మ ఆడుకునేవాళ్లకు చోటు చూపించటమే కాదు; మధ్య మధ్య 'టీ'లు అందించేది; దగ్గర కూర్చుని కబుర్లు చెబుతూ హుషారు చేసేది; అవసరమయితే పేకాల పన్నయిగ్గూడా వెనకాడేది కాదు.

ఈ పదుపాయాల ఫలితం మంచి లాభసాటిగా వుండేదన్న సంగతి వివరీతమవుతున్న మరియమ్మ విలాసాలు వెంట వెంటనే తీరిపోవటాన్ని చూస్తే చాలును.

కాల్రక్రమాన సోఫియా, రోజీలు ఎదిగివచ్చారు. ఆటగాళ్లకి మరియమ్మ మొరటు చేతులతో కంటే ఆమె కుమార్తెల కోమలాంగుళులతో 'చా' అందుకోడం ఆటకు అదనపు రక్తి వస్తుందనిపిస్తోంది.

కాదనలేదు మరియమ్మ. తన జీవిక అదివరకు మోస్తరు హాయిగా గడిచిపోయేటందుకు ఏ గడ్డి కరవటానికయినా ఆమె సిద్ధమే.

సోఫియా, రోజీల కయితే ఈ మార్పు మరీ ఇష్టంగా వుంది. ప్రమోషను దొరికినట్టే వుంది వాళ్ల ప్రాణానికి.

ఇకవించీ ప్రద్దానికీ తల్లిని దేబిరించవక్కర్లేదు. సమయాన్నిబట్టి టీ అందించేటప్పుడు చేయి తాకించి సొంయలొలకబోస్తే చాలును : ఆట గెలిచినప్పుడో, హుషారులో వున్నప్పుడో, నిషాలో వున్నప్పుడో – వాలుచూపులు రువ్వి, జోక్సు వేసి తమాషా చేస్తే చాలును; గాజులు... రిబ్బన్లు... స్నోలు, పవుడర్లు... ఒకటేమిటి – టాయ్‌లెట్ సామాను యావత్తూ అడక్కుండా తెప్పించుకోవచ్చును; రిలీజయిన సినిమాలన్నీ చూడొచ్చును; కోరిన బట్టా, కోరిన తిండితో ఓ వెలుగు వెలగొచ్చును.

నచ్చనిదల్లా థామస్ ఒక్కడికే. అతనికీ వ్యక్తత వచ్చింది. తను ఎవరినీ లెక్క చెయ్యకుండా అల్లరిచిల్లరగా తిరిగినా, అక్కర్లేని కొట్లాటల్లో తల దూర్చి రౌడీగా పేరు మోస్తున్నా మగవాడవటం బట్టే అదో పదవిగా, అదీ ఒక హోదాగా చెలామణీ అయిపోతున్నాడు బయట.

ఆ గౌరవాన్ని భంగం చేస్తూ పిల్లిలాగ నీతిమాలిన లేకివనులకి దిగి ఇల్లు నడపటం అతనికి మహా పరువుతక్కువ పని అనిపించి గిట్టింది కాదు.

తనకు చాటునా మాటునా నలుగురూ తమ కుటుంబం గురించి పలుచనగా మర్యాదహీనంగా మాట్లాడుకోవటం అతనికి తల కొట్టేసినట్టుగా వుంటోంది.

తల్లితో ఈ విషయమై ఎంతో పోరాడాడు. "దౌర్జన్యం చేసో, దోపిడీ చేసో నేను ఇల్లు గడుపుతా. మీరు బుద్ధిగా ఇంట పడి వుండండి." అంటాడతను.

"దొంగసొమ్ము తినేకంటే ఇది మెరుగు. మమ్మల్నేమీ ఉద్ధరించక్కర్లేదుగానీ మా దారిన మమ్మల్నొదిలి నీ దారి నువ్వు చూసుకో." అంటారు వాళ్లు.

చివరికొకసారి ఘర్షణ ముదిరి ఆ ఇంటితో సంబంధాలు తెంచుకున్నాడు. దొరికింది చేతబుచ్చుకుని బయట ప్రపంచపు తలుపులు తెరుచుకు పారిపోయాడు థామస్.

ఆ పోకపోక నాలుగేళ్ల తరవాత తల్లి చని పోయిందనీ, చెల్లెళ్లు వీధికెక్కేందుకు సిద్ధంగా వున్నారనీ ఎలాగెలాగో తెలిసి ప్రాణమొప్పక తిరిగి ఇంటికి వచ్చాడు.

పెద్దరికాన్ని నిలుపుకుంటూ వస్తూనే క్రమంలేని ఆ ఇంటి అవకతవకల్ని చక్కదిద్దాడు. చెల్లెళ్లని అదిలించి తన చెప్పుచేతల్లోకి తీసుకున్నాడు.

అతని నోటి భయంతో ఇతరుల రాకపోకలు ఆ ఇంటికి కట్టుబడ్డాయి. అక్కచెల్లెళ్ల విచ్చలవిడి తిరుగుళ్లు బంద్ అయ్యాయి.

తల్లి లేకపోవటం, తమకంటే పెద్దవాడవటం, అండాపరా వేరెవరూ లేకపోవటం ... సోఫియా రోజీలకి ఈసారి అన్నగారి మాట వినక తప్పలేదు.

పరిస్థితుల్ని ఒక కొలిక్కి తెచ్చేక తను వెళ్ల బోయేముందు ఇంకొక చెప్పుకోతగ్గ పని చేశాడు థామస్.

'తను కనుమరుగు కాగానే మళ్లీ వీళ్లు యథాప్రకారం తయారవరని గ్యారంటీ ఏమిటి ? అట్లా అని ఎన్నాళ్లని వీళ్లకి కావలా వుండగలడు ? తనకుండే పనులు తనకున్నాయి మరి ... ఇట్లా ఆలోచించి – "వ్యాపకంగానేకాక ఆర్థికంగా నిలబెట్టేదిగా, పదుగురిలో గౌరవప్రదంగా వుంటుంది మీరంటే ... " అని ఎన్నోవిధాల నచ్చజెప్పి, అదృష్టవశాత్తూ గుడ్డిలో మెల్లగా అదివరకే టెన్త్‌క్లాసు వరకూ గట్టెక్కించివున్న చెల్లెళ్ల నిద్దరినీ నర్సు ట్రైనింగ్‌లో చేర్పించి తను వెళ్లిపోయాడు.

అన్నగారి సుద్దుల్లోవున్న సత్యాలమీద నమ్మకం అంతో ఇంతో కలిగి మనసుకి పట్టించుకోగలిగిన సోఫియా బుద్ధి మార్చుకుని అందుకు ఎలాగో ఒడబడిపోయిందిగానీ, విశృంఖలమైన స్వేచ్ఛకీ, విలాసాలకీ బానిసయిపోయిన రోజీ అక్కడి నిబంధనలకి ఒదగలేక, కట్టుబాట్లకి లొంగలేక వలలోచిక్కుకున్న పిట్టలా గిలగిల్లాడిపోయి అక్కడ చేరిన రెండునెలలకే ఎవరితో లేచిపోయింది.

సోఫియా మాత్రం ట్రైనింగ్ పూర్తిచేసింది. అందరూ మామూలు పల్లెటూరు అవటాన వెళ్లటానికి జంకే ఈ గ్రామానికి, పక్క పట్టణంలో వుండే అన్నగారికి దగ్గరగా వుంటుంది కదా అని చెప్పి, "నే వెడతా"నంటూ వచ్చేసింది మూడేళ్ల క్రిందట. అప్పట్నించీ ఇక్కడే వుంటోంది.

పూర్వ వాసనలు ఇంకా వదలక మగవాణ్ణి చూడగానే అప్రయత్నంగా కులుకుతుంది. అతి చనువు ప్రదర్శించటం, అక్కర్లేకపోయినా కలగజేసుకుని వగలుపోతూ మాట్లాడటం, రాసుకుపోతూ వాలు చూపులు విసరటం, ఇతరులనించి చిన్న చిన్న బహుమతుల నపేక్షించడం ఇప్పటికీ మానలేదు.

ఆమె చరిత్ర అదీ !

అదే అలవాటు చొప్పున మురళితోకూడా పరిచయం అవటంతోనే స్నేహం పెంచేయబోయింది. ఎప్పట్నించో బంధుత్వం వున్నట్టు దగ్గరిదానలా ప్రవర్తించబోయింది. కానీ మురళి ఆమెనంతగా లక్ష్యపెట్టలేదు.

ఆ చేష్టలూ; ఆ తరహా అధీచూసి "ఛ–ఛ. చీప్ క్వాలిటీ మనిషి" అనుకుంటూ చీదరించుకునే వాడు లోలోపల.

కానీ ఒకదగ్గర పనిచేస్తూ అలా ముభావంగా పెడమొగంగా వుంటం ఎక్కువ రోజులు సాధ్యం కాలేదు. క్రమక్రమంగా ఆసుపత్రి వారి సన్నిహితాన్ని పెంచింది.

బయటకూడా వారు దగ్గర పడసాగారు. అందుకు మురళియొక్క అప్పుడున్న మనస్థితి దోహదపడింది.

ఆమె పోకడలతనికి వెగటు పుట్టిస్తూనే వున్నాయ్; వూర్లోకూడా నైతికంగా సోఫియాకంత మంచిపేరు లేదని తెలుస్తూనే వున్నది.

ఆస్పత్రిలో బాయ్ దగ్గర్నుంచి వూరి కరణంగారి వయసొచ్చిన కొడుకువరకూ సోఫియా సంగతి ఎత్తితే మంచిగా మాట్లాడరు. వెకిలిగా నవ్వేస్తూ "అదా ... ? వూరికి మరదలుపిల్ల కదండీ" అంటారు. అదీ తెలుసు.

అన్నీ తెలిసినా బలవత్తరమయిన శక్తి ఏదో ఆమెవైపు కతన్ని నెట్టుకుపోయింది. క్షుద్బాధలాంటిదే వయసుబాధ కూడా.

తను రాజభోజనం చేయదగ్గ స్థోమతుగలవాడే; కానీ దగ్గర్లో అది దొరికే మార్గంలేదు; ఆహారం తీసుకునే సమయమూ మించింది. అలాటివేళప్పుడు ఆ మనిషి బుద్ధి ఎలాగ వుంటుంది ?

మామూలప్పుడు ఏవగించుకునే దారిపక్క జంగిడీలోని చల్లారిన పుణుకులూ, గారెలమీదకి కూడా మనసు పరుగులు పెడుతుంది. ఐస్‌ఫ్రూట్లని చూసినా, పీచుమిఠాయిని చూసినాగూడా నోరు వూరిపోతుంది. జీళ్లుగానీ, జామకాయలుగానీ అవి ఏవయినా తినుబండారమయితే చాలును, కరకర నమిలి ఆకలి తీర్చుకోవాలనిపిస్తుంది.

సరిగ్గా అదేస్థితిలో వున్నది మురళి వయస్సు కూడా.

ఇదేం శాశ్వితమైన బంధంకాదుకద...పవిత్రత కోసం దేవులాడ్డమెందుకు? అవసరార్థం ఏ కాయో కసరో నమిలితేనేం...అని సమర్థించుకోజూస్తోందతని మనస్సు.

తొందరించే వయసు; ఎదట చవులూరిస్తూ చెయ్యూపితేచాలు చెయ్యందించేలా వున్న వన్నెలాడి. మొత్తానికి మురళి సోఫియాతో పొత్తు కలిపేడు.

(ఇంకా వుంది)

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

రచయితలకు గమనికలు

★ ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ యితర రచనలు పంప దలచుకున్నవారు సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీ నగరం, విజయవాడ–520 003 అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరుమీద శీర్షిక పేరు పేర్కొ నడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ, చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి— హామీపత్రం జత చెయ్యాలి.

★ గేయాలు తిప్పి పంపబడవు. వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కథలుగాని, యితర రచనలుగాని తిప్పి పంపబడాలని కోరుకునే వారు— వారి స్వంత చిరునామా గల తగినన్ని తపాలాబిళ్ల లంటించిన కవరు పెట్టడం అవసరం.

★ రచనల గురించి పంపిన వెంటనే గాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై నిర్ణయం కోసం ఎదురుచూడడం మంచిది. రచనల గురించి ఉత్తరప్రత్యుత్త రాలకి తావులేదు కాని—తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాయ వలసివస్తే రచయితలు— రచన పేరు— అది పంపిన తేదీ, వివ రంగా వ్రాయందే, వాటి గురించి పరిశీలించడం కష్టం.

★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామా గల తగినన్ని తపాలాబిళ్ల లంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్లు పంపేవారు కూడా 8 వారాలలోగా మా మీద ఉత్తరాల దాడి చెయ్యకూడదు... ప్రతీ కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి.

★ ప్రత్యేక సందర్భాలుగా వేసిన కార్టూన్ల కవర్లపై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ రచనల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగు తుంది.

★ రచయితలకు కార్టూనిస్టులకు [ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహాల శీర్షికలో 'పడ్డ' వారికి తప్ప తతిమ్మా అందరికి] అవి పడ్డ "ప్రతు"లను— కాల క్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము. కాపీలు టపాలోపోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు.

సం ||

కార్టూనిస్టులకు సూచనలు!

★ కార్టూన్లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి

★ ప్రతీ కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి !

★ వ్యాఖ్య చిన్నదిగా క్లుప్తంగావుండాలి అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి ! కార్టూన్ మీద పేరూ వూరు అన్నీ రాస్తే అవి తిరస్కరించబడే అవకాశాలుంటాయి.

★ సొంత చిరునామా గల తపాలా బిళ్ళలు అంటించిన కవరుగల కార్టూన్లను తిప్పిపంపడంజరుగుతుంది దారిలో పోయేవాటికి మా బాధ్యతలేదు.

★ ఎన్నుకొన్న కార్టూన్లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనకు ఐదారువారాలు పట్టవచ్చు.

★ పండుగల కార్టూన్లు — బాగా ముందుగా వాటి కవరు మీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం

★ రంగుల కార్టూన్లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి.

★ మా కార్యాలయానికి స్వయంగావచ్చి కార్టూన్లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులంటించిన కవరు జతచేయాలి. కాపీ కార్టూన్లు పంపరాదు.

– సం ||

ప్రేమచేసిన నిర్ణయం

వి. లక్ష్మణరావు



"మనిషిలో మానవత్వాన్ని నిలిపేది ఆ పసితన మేరా !", హాస్టల్ ఇనుప మంచానికి పట్టిన నల్లుల్ని టిక్–ట్వెంటీతో వధిస్తూ అన్నాడు మెడికో రాఘవరావు రూమ్‌మేట్ రామస్వామితో.

"ఒరే! ప్రేమంటే ఎంత నమ్మకంరా నీకు! రేపు సుబ్బలక్ష్మి నీ కన్యాయం చేసి పెద్దాళ్ళు చూసిన సంబంధం ఒప్పేసుకుని నీకు హాతిచ్చేస్తే ఏమవుతావురా నువ్వు!"

"పెత్రిడిన్..."

"ఆగాగు, ఫైనలియర్ సిలబస్‌కంటే ఆసక్తిగా చదువుతున్నావు నార్కొటిక్స్ గురించి. ఒరే! ఆడదాన్ని ప్రేమించడాన్ని మించిన పాపం లేదురా, నమ్మకాన్ని మించిన వెర్రి లేదురా! నో, ఒక మంచి స్నేహితుడు ఈ వ్యామోహంలో పడి భవిష్యత్తును నాశనం చేసుకోవడం చూస్తూ నేను భరించలేనురా!", మెడికల్ డిక్షనరీ టేబిల్‌మీద పెడుతూ అన్నాడు రామస్వామి.

"ఒరే! ఎనాటమీ గోల్డ్ మెడల్ కొట్టేసేవు, వెంట్రుకవాసిలో నన్ను తలదన్నిన మొనగాడి వయ్యావు! శరీరం గురించి తెలిసినంతగా నీకు మనసు గురించి తెలీదురా! మనిషిని మృగాన్ని వేరుచేసి మనిషిని ఉన్నత స్థానంలో ఉంచేదే మనసురా! మనసు పడ్డం జరిగిన తర్వాత మరువడం ప్రాణం ఉండగా జరిగే పని కాదురా! ఐ లవ్ హర్, ఐ నో షి వుడ్ నాట్ లెట్‌మి డౌన్. ఈ పరీక్షలయిన వెంటనే వుయ్ బాత్ గో టు హర్ పేరంట్సు.."

"ఒరే! ఆమె కులంవేరు, ఆస్తిపరురాలు. ఆ కులంలో మనుషులకు కంటే సంపదకే ఎక్కువ విలువరా! నువ్వు ... యు ఆర్ ఎ సెంటిమెంటల్ ఫూల్, ఎ చైల్డ్ ... వద్దురా మునిగిపోక ముందే బయటపడరా! ఆ గర్విష్టికి నీకూ పొత్తు కుదరదురా! ఆ తల నీలాలేకాదు, మనిషికూడా బిరుసేరా! లాస్ట్ ఇయర్ సంగతి మరచిపోకురా!"

రాఘవరావు గట్టిగా నవ్వేడు. రూమ్ బయట కెళ్ళి టిక్ – ఇరవై స్ప్రేయర్‌ని స్టోరు రూమ్‌లో పడేసి తిరిగివచ్చాడు. నవ్వుతూనే ఉన్నాడు.

"ఒరే, నీ కిష్టంలేని వాటిని నవ్వుతో కొట్టి పారేస్తావు. కవిగా, రచయితగా, డాక్టరుగా గొప్పవాడివవుతావని, మాతో చదువుకున్నవాడు రాఘవరావని గొప్పగాచెప్పుకు తిరగాలని అనుకుంటున్న మన ఫ్రెండ్స్ సర్కిల్‌కి అన్యాయం చెయ్యకురా. షి షూన్ విల్ బికమ్ ఎ టర్మగంట్ వుమన్!"

"రేపు ఏదో ఆపదవస్తుందని ఊహించి ఈనాటి నుంచే ఇష్టంనుంచి పారిపో ప్రయత్నించడం జీవితమంటే సదవగాహనలేకపోవడంరా రామూ! ఈ జీవితం శాశ్వతమనుకుంటూ రేపటి పేరుతో, భవిష్యత్తు పేరుతో ప్రస్తుతాన్ని విస్మరించడం ప్రస్తుతంలో సందేహాలతో బాధపడడం ఆలోచనా రాహిత్య ఫలితంరా, ఎబ్సెన్స్ ఆఫ్ ప్రోపర్ ఫిలాసఫీ ఆఫ్ లైఫ్. ఇంక మన ఫ్రెండ్స్ సర్కిల్ ఆశలంటావా? దేశానికి సేవచేసి గొప్పవాళ్ళైనవాళ్ళు, శాస్త్రప్రపంచంలో విప్లవాలకు కారణమయినప్రముఖ శాస్త్రజ్ఞులు గొప్పవాళ్ళ మవుతామనుకుని అయిన వాళ్ళు కాదురా! అయినా నాకు గొప్పవాడ్నవడానికి కావలసిన కొన్ని లక్షణాలు లేవు. అయామ్ ఎ సెన్సువలిస్ట్. ఇంద్రియాలకి లోబడి బ్రతికేవాళ్ళు గొప్ప కార్యాల్ని సాధించలేరురా!"

"ఉత్తది, వాదానికంటున్నావు. నీ మోడెస్టీ నీచేత పచ్చి అబద్ధాలను చెప్పిస్తోంది. ఇంద్రియాలకి బానిసవా నువ్వు? ఒరే రాఘవా! ఇంకెవరైనా నమ్మేసేవారేరా, నాకు తెలుసురా, ఎంత కఠోర నియమాలకు బద్ధుడుగా..."

"రామూ! నీ మినియార్డరు వచ్చిందా?"

"మనియార్డరనేముంది! నాదగ్గర డబ్బు ఎప్పుడూ ఉంటుందని నీకు తెలుసుగా. మా నాన్న ఎకౌంట్‌లో వెయ్యికి బాలన్స్ తగ్గకుండా చూడమని బ్యాంకర్‌కి స్టాండింగ్ ఇనస్ట్రక్షన్స్‌ఇచ్చి వెళ్ళాడు!"

"గుడ్! ఐ ఎన్వీ యు ఎండ్ యువర్ డార్లింగ్ ఫాదర్! నాకో వంద కావాలిరా!"

"ఒరే, రెండొందలూ ఖర్చు చేసేశావా? మనీఆర్డర్లు వచ్చి రెండ్రోజులే కదురా అయింది!"

"రామూ! డబ్బును, బుర్రలోకి వచ్చిన ఆలోచనను దాచకూడదురా! భారతదేశ పారమార్థిక

సంపదలో చక్రానికి చాలా ప్రాముఖ్యముంది. లెట్ మనీ సర్క్యులేట్, చేతులు మారుతూపోతేనేరా డబ్బుకందం, దేశానికి లాభం ఐ వాంట్ టు టేక్ సుబ్బు టు హోటల్ సన్ అండ్ సాండ్ బ్యూటిఫుల్ డేన్సర్, స్వీట్ — చిట్టర్ లిక్కర్స్, గుడ్ ఫుడ్.."

"రాఘవా! పదిహేను రోజుల క్రిందటే మెడిసన్ బాస్ నీకు వార్నింగ్ ఇచ్చాడు. మరచి పోయావా ?"

- "హి ఈజ్ టూ గుడ్ అండ్ కైండ్ టు సీ ది స్ట్రాంగ్ పాయింట్స్ ఆఫ్ మై బాడీ! ఈ శరీరానికి ఏం ఫరవాలేదురా!"

"తిరిగి తీర్చవంటే ఇస్తానురా, మొదటిసారి అడుగుతున్నావు "

"తీర్చను, ఓ కె. నవ్ ఐ మస్ట్ గెట్ రడీ. ఒరే, ఎలానూ ట్రెడిషనల్ విడో టైపేగా నువ్వు, ఇదో . ఈ కథ చదివి తప్పులు దిద్ది మార్చాల్సిన అవసరం ఉంటే చెప్పు!"

"ఒరే! ఒక్కోసారి నీ మాటలు వింటూంటే నాకు ఏడుపొస్తోందిరా! ఇన్నాళ్ళనుంచి నువ్వు వ్రాసిన రచనలు చదువుతున్నాను. ఆల్రెడీజ్ తప్పు ఏనాడైనా సూచనలివ్వడం, తప్పులు దిద్దడం చేసేనురా ?"

"అప్పిస్తున్నావుగా, ఆదరంగా నా రచనల్ని చదువుతున్నావుగా, "మా రాఘవ, మా రాఘవ" అంటూ మనాళ్ళ దగ్గర నా డబ్బా వాయిస్తున్నావుగా! ఒరే రామూ! నీ అంత మంచివాళ్ళు ఎప్పుడోనాడు చెడ్డకు కంటకప్రాయులయి కోరి హాని చేసుకుంటార్రా ఐ హేవ్ ఫెయిత్ ఇన్ యువర్ జడ్జ్మెంట్, ప్లీజ్! శ్రమ అనుకోకుండా చదివి నీ అభిప్రాయం చెప్పరా . . ఆఁ ఇదో, బయటుంటే ఏ తల మాసినవాడో పట్టుకుపోతాడని లోనపెట్టేను. బొంబే వెళ్ళిన ఫ్రెండ్ ప్రామిస్ చేసినట్టే రెండు స్టైత్‌లు తెచ్చాడు. వన్ ఫర్ యూ అండ్ వన్ ఫర్ మీ!"

"గ్రేట్, యూ ఆర్ ఎ లవ్‌లీ ఫ్రెండ్‌రా. మోస్ట్ డిపెండబుల్ ..."

"ఇంక నే వెళ్తాను. తీరిక సమయాల్లో చదివే ఆ భాగవతాది పురాణాలను ఈ సాయంత్రానికి ప్రక్కనపెట్టి నా కథ చదువు. నెలకు నాలుగైనా వ్రాయకపోతే తీర్చలేని అప్పులు చెయ్యాల్సివస్తుంది!"

రాఘవరావు రూమునుంచి వెళ్ళిన పది నిముషాలకు ఎవరో తలుపుకొడితే రామస్వామి చదువుతున్న కథను ప్రక్కనపెట్టి తుండుగుడ్డతో ముఖాన్ని తుడుచుకుని తలుపు తీసేడు.

"సార్! రాఘవరావుగారు ఉన్నారా సార్!"

"లేడు, రేపటివరకూ రాడనే చెప్పాలి. ఏం కావాలి ?"

"ఇదుగోటిసార్, ఈ చిల్లర ఇచ్చేయండిసార్! జీతం కట్టడానికి నూరు రూపాయల నోటిచ్చారు. జీతం కట్టగా మిగిలిన డబ్బులు సార్! ఆయనకు ఇచ్చేయండి!"

రామస్వామికి షాకు తగిలినట్టయింది. నోట మాటరాక చిల్లర తీసుకుని ఆ అబ్బాయి వెను తిరగగానే తలుపుమూసి, మంచంమ్మీద వాలి ఆలోచనల్లో పడ్డాడు

* * *

"సుబ్బూ! యూ ఆర్ వెరీ అన్ కైండ్, మీ అమ్మాయిలు డెన్‌కిలా రావడమే. ."

"షటప్! డెన్ అనకు, నిన్ను రమ్మన్న దెవరు ?"

"నోరు మూయించడమేగాని ఈనాగావళీనీళ్ళు తాగినవాడికి నోరుమూయడం అలవాటు లేదు, రాదు కాని.... " ముసిరిన చీకట్లి ఎడ్వాంటేజ్ తీసుకుని సుబ్బులక్ష్మి భుజాన్ని ఒక చేత్తో గట్టిగా పట్టుకుని ముఖంమీదకు వంగి గాఢంగా ముద్దుపెట్టుకున్నాడు. పరవశించిపోయిన సుబ్బులక్ష్మి పెదాలని తెరిచి మరీ మధువులందించింది.

"యూ ఆర్ ఎ నాటీ బోయ్! లెట్ అవర్ లవ్ ఎండ్ విథౌట్ మ్యారేజ్!", దీపం దగ్గరవడంతో ఆ కాంతి పడి మెరుస్తున్న పలువరసను బయటపెడుతూ నవ్వింది. రాఘవరావు భుజాల చుట్టూ చేతిని చుట్టి నవ్వింది.

"ఐ యామ్ మాడ్లీ ఇన్ లవ్ విత్ యూ డైమండ్ ఏస్!" అంది, డైమండ్ ఏస్ రాఘవరావు పెన్ నేమ్స్‌లో ఒకటి.

"బట్ రామస్వామి హేజ్ వెరీ పూర్ ఇంప్రెషన్ ఎబౌట్ యు, మై డాళింగ్ సుబ్బూ!"

"ఓహో, దట్ ట్రెడిషనల్ విడో, మా ఊరి వాడేగా, గోదావరి నీళ్ళు త్రాగి అంత ఆడారితనాన్ని లోన నింపుకున్న మగాళ్ళు అరుదు. పూర్ ఫెలో ఐ పిటీ హిమ్! ఆ ఫూల్ శేఖరానికి చెంపదెబ్బతో బుద్ధి చెప్పినమంచి నేనంటే ఒక రాక్షసినన్న అభిప్రాయాన్ని పెంచుకున్నాడు రామస్వామి. ఐ నో దట్, బట్ ఐ హేవ్ రిగార్డ్ ఫర్ హిమ్. హి ఈజ్ ఎ గుడ్ స్టూడెంట్ అండ్ ఎ జంటిల్మేన్."

"థాంక్యూ! మీ ఇద్దరి వైరంమధ్య నేనెక్కడ నలిగిపోతానో అని భయపడుతూ..."

"నోరు మూసుకోండి జాక్‌పాట్‌గారూ! మీరా భయపడడం, భయానికే మీరంటే భయం!" బుగ్గను గిల్లుతూ అంది సుబ్బులక్ష్మి.

జాక్‌పాట్ మరో పెన్ నేమ్.

"మరీ మధ్యలో ఇంట్రవల్ లేకుంటే ముద్దు చల్లగా, చప్పగా ఉంటుంది. బట్ ఫర్ యువర్ సేక్!" దీపం దూరమయింది. మరో దీపం దూరంలో ఉంది. చీకటి మరో అవకాశం ఇచ్చింది. ఈసారి ముద్దుతోపాటు లేతపెదాలమీద చిన్నగా గాటువేసి కాని వదలలేదు రాఘవరావు.


"యు ఆర్ క్రూయల్, యూ మిడిల్ డ్రాప్!' ముఖంలో కోపాన్ని అభినయిస్తూ అంది సుబ్బులక్ష్మి.


మిడిల్ డ్రాప్ మరో పెన్ నేమ్.

"ఏయ్ ఓపెన్ జోకర్! నువ్విలా ముద్దు పెడుతున్నప్పుడు బాస్ సాయికృష్ణ చూసాడనుకో, చూసేడని నీకు తెలిసిందనుకో ఎలా ఉంటుంది నీ ముఖం, నీలో కదిలే కంగారు ?" ఓపెన్ జోకర్ మరో పెన్ నేమ్.

సాయికృష్ణ మెడిసెన్ ప్రొఫెసర్, నడి వయస్కుడు. సాయీకృష్ణ పెట్ స్టూడెంటు రాఘవరావు. రాఘవరావు వెళ్ళి — "సాయీకృష్ణ గారూ! మీ ఇల్లు నా పేర వ్రాయండి!" అంటే మారు మాట లేకుండా రాసిచ్చేస్తాడు సాయీకృష్ణ.

రాఘవరావంటే అంత అభిమానం. అందుకు రాఘవరావు ప్రతిభే కాకుండా మరో కారణం ఉంది. ప్రొఫెసర్ సాయీకృష్ణ ఫారిన్ టూర్ వెళ్ళినపుడు సాయీకృష్ణ కుమార్తె పదేళ్ళఅమ్మాయికి సడన్‌గా జబ్బు చేసింది. ఇన్‌స్టెంట్ డయోగ్నసిస్ చేసి చిన్న సర్జరీతో ఆమె ప్రాణాన్ని కాపాడాడు, తెలిసిన సర్జన్ నర్సింగ్ హోమ్‌కి వెంటనే పేషెంటును తీసికెళ్ళి





వివాహ వేదిక

(ప్రకటనదారులకు కొత్త అవకాశం)

రోజురోజుకు సాంఘిక వ్యవస్థ, వివాహ తీరుతెన్నులు మారుతున్నవి. మారుతున్న ధోరణులకనుగుణంగా వివాహ సంబంధాల గూర్చి తగు సమాచారము సేకరించుటలో క్లిష్టత, త్రిప్పట, వ్యయం అధికమవుతున్నవి.

వధూవరుల కొరకు సమాచారము పత్రిక ద్వారా అందచేసుకోవడం వల్ల కొంత ఈ సమస్యకు పరిష్కారము కాగలదు. ఈ దృష్టితోనే ఆంధ్రపత్రిక (దినపత్రిక)లో వధూవరులను గూర్చిన ఒక ప్రకటనల వేదికను ప్రచురించదలచినాము. మామూలుగా అయ్యే చార్జీలపై 50% రాయితీతో అంటే మామూలు సంగ్రహ ప్రకటనలకు లైనుకు రూ.6లు చార్జీకి బదులు ఈ ప్రత్యేక కాలంలో లైనుకు రు 3-00 వంతున చార్జి వుంటుంది. (లైనులో సుమారు 15-16 అక్షరములు ఇమడగలవు) నాలుగు లైన్లకు తక్కువ లేకుండా ప్రకటన వుండాలి.

మీ ప్రకటన విషయము + చార్జీలను మనీ ఆర్డరు/డ్రాఫ్టు ద్వారా జతపరచి (బాక్స్ నెంబరు కోరేవారు అదనంగా రూ.6లు చెల్లించాలి)

ఆంధ్రపత్రిక

గాంధీనగరం, విజయవాడ-3

లేదా

బషీర్ బాగ్, హైదరాబాద్-29కు

పంపవచ్చును.



ప్రేమ చేసిన నిర్ణయం

ముద్దులకూతురు ప్రాణాన్ని కాపాడిన రాఘవరావంటే ప్రొఫెసర్ సాయీకృష్ణ దృష్టిలో ఆ రఘురాముని అవతారమే!

"ఏయ్ ఆటో వద్దు, బస్సులో వెళ్దాం!"

"పిసినారితనం మీ గోదావరి నీళ్ళు త్రాగిన జనాలకే! నథింగ్ డూయింగ్! ఆటోలో ప్రయాణం వెచ్చగా ఉంటుంది. ఫ్రింజ్ బెనిఫిట్స్ ఎన్నో, చేసి చూపించినప్పుడే తెలిసేది!"

"ఐ డోంట్ ఫీల్ లైక్ మేరీయింగ్ ఎ స్పెండ్ థ్రిఫ్ట్ లైక్ యూ!"

"మాంచి పిసినిగొట్టుకోసం పేపర్లో ప్రకటన వేయించి పెళ్ళి చేసుకుందువుగాని కాని, గెట్ ఇన్‌సైడ్", ఆగిన ఆటోలోకి ఇద్దరూ ఎక్కి కూర్చున్నారు. మెత్తని సుబ్బులక్ష్మి తొడలు తగుల్తుంటే చక్కిలిగింతలు పెడ్తున్నట్టయి మాట్లాడం మరచిపోయినట్టు సైలెంట్‌గా కూర్చున్నాడు.

"సార్! ఎక్కడకు వెళ్ళాలి?" స్టార్ట్ చేస్తూ అడిగేడు ఆటో డ్రైవర్.

"సన్ అండ్ సాండ్" గొంతులో చిరాకు ధ్వనిస్తుండగా అన్నాడు. చెప్పడానికి ముందుకు వంగి వెనక్కు వాలుతున్నప్పుడు సుబ్బులక్ష్మి పరువపు పొంగులు వీపుకు తగిలి షాక్ తగిలినట్టయింది రాఘవరావుకు.

"ఓహో! ఫ్రింజ్ బెనిఫిట్స్ అంటే ఇవా?" రాఘవరావు తొడను గిచ్చుతూ అంది సుబ్బలక్ష్మి.

రాబోయే కేకను ప్రయత్నంమీద అణచి రాఘవరావు రెసిప్రొకేట్ చేసేడు. సుబ్బలక్ష్మి కేక సైలన్సర్ లేని ఆటో శబ్దంలో కలసిపోయింది.

"ఆల్ కౌంట్! మొన్న ఫ్రెండ్స్ సర్కిల్ రచయితలు గ్రూఫ్ ఫొటోలో నువ్వు చేసిన పని .. నో నిన్ను పెళ్ళి చేసుకుని భరించడం కష్టమయ్యేలా నాగావళీ?" ఆల్ కౌంట్ రాఘవరావు మరో పెన్ సేవ్.

"ఏం చేసేను?", జడను ప్రక్కకు తీసి మెడ వెనుక నున్ననిదనాన్ని వ్రేళ్ళతో రాస్తూ అన్నాడు. చేయిని తీసి చేత్తో గట్టిగా పట్టుకుని అంది సుబ్బలక్ష్మి "ఓహో! తెలియనట్టు నటించు, నాలిక పైన పెట్టావు, ఫొటోలో స్పష్టంగా కనుపించింది..."

గట్టిగా నవ్వడం ప్రారంభించాడు రాఘవరావు. ఆంత శబ్దంలోను కూడా ఆటో డ్రైవర్‌ను వెనక్కు తిరిగేట్టు చేసింది నవ్వు.

"అలానే పడిపోయిందా... ఆ టైముకి ఫోర్తు ఇయర్ వనజ మనం కూర్చున్న చోటుకు కొంచెం దూరంనుంచి వెళ్తోంది. నన్ను చూసి వెక్కిరింపుగా ముఖం చిట్లించింది. తిరిగి నేను అదే పని నాకు తోచిన రీతిలో చేసేను. ఆ క్షణానికే ఆ ఫొటోగ్రాఫర్ క్లిక్ కొడతాడని నాకేం తెలుసు!" తిరిగి నవ్వడం ప్రారంభించేడు.

"వాట్ ఈజ్ బిట్‌వీన్ యూ అండ్ దట్ వనజా?"

"షి యీజ్ మై ఫాన్, ఫ్రెండ్, అంతే!"

"నమ్మొచ్చా!"

"సుబ్బూ! నా మటుకు నాకు ఎంతమందిని ప్రేమించడానికైనా మనస్సుంది. విశాలమైన హృదయముంది. కాని ఈ సంఘం ఉంది చూసేవూ, ఉత్త చుప్పనాతి తీరు దానిది. అందుకనే మై వన్ అండ్ ఒన్లీ లవ్ ఈజ్ యూ, దటీజ్ మిస్. సుబ్బులక్ష్మి, ది బ్యూటీ క్వీన్ ఆఫ్ ది మెడికల్ క్లాస్!"

"మరి రాగిణి చాలా అందంగా ఉంటుందన్నావు లాస్ట్ వీక్!"

"ఇప్పుడూ అంటాను. అందంగా ఉన్న వాళ్ళందరు బ్యూటీ క్వీన్స్ అవుతారేమిటి? ఆ టైటిల్‌కి నువ్వే అర్హురాలవని మా కన్సిడర్డ్ ఒపీనియన్, ఒ.కె!"

"రేపు ఆ రాగిణితో ఇలానే ఆటోలో వెళ్ళడం జరిగితే ఆ రాగిణితో కూడా ఇదే డైలాగ్ చెప్తావు. యు ఆర్ ఎ ప్లేబాయ్!"

"సుబ్బూ! వాడు, నా స్నేహితుడు. నేనంటే ప్రాణం పెట్టేవాడు . రామస్వామి, నీతో పాత్తు ఎందుకొద్దన్నాడో ఇప్పుడు బోధపడుతోంది. అనుమానం తొలుత పుట్టి . . "

"సార్! హోటలొచ్చింది సార్!"

ఇద్దరూ దిగేరు. సుబ్బలక్ష్మి మీటర్ని చూసి డబ్బు తియ్యడానికి పర్సు తెరువబోయింది.

"ఆగండి మేడమ్! నాగావళీ నీళ్ళు త్రాగిన వాళ్ళు ఆడాళ్ళచేత బిల్లులు చెల్లించనీయరు. డేటింగ్ అంటే అర్థం అబ్బాయి ఖర్చులు పెట్టుకోవాలని! ఈ దేశంలో ఆ పదం ఉపయోగించకపోయినా జరగాల్సింది అలానే. ఓ. కె.!"

"ఏడ్చినట్టుంది ఉన్న నాలుగు డబ్బులు ఇలా తగలేసి షేవింగ్ బ్లేడు కొనుక్కోడానికైనా డబ్బులు లేక విరాగిలా బైరాగిలా గెడ్డం పెంచుకుని తిరగడానికా!"

"ఏం సుబ్బూ! మహా జోరుగా కామెంట్ చేస్తున్నావు, పెళ్ళయిన తర్వాత పోషణ బాధ్యత నువ్వే వహిస్తావా?"

"ముందు లోపలికి పద, నాకు భలే ఆకలీ దాహమూ..."

సం'కుల' సమరం

సజాతి ధృవాల వికర్షణ అయస్కాంత సిద్ధాంతం
సజాతి వ్యక్తుల సమీకరణ అధునాతన వేదాంతం
కులం బురదలో పెల్లెటూళ్ళు
కులం వరదలో చదువుల గుళ్ళు
రాజకీయాలు కులంగాడి పాలెగాళ్ళు
ఈ కుల పంకంలో సమతా సౌభ్రాతాలు మేడిపళ్ళు
కులం కిలం పట్టిన సమాజం పాత్రం
సామరస్య పాయసం చెయ్యడానికి అపాత్రం
ఇంకా ఏదో పంచుతామనేవాళ్ళు, వంచుతామనేవాళ్ళు
నాయకులా? — కాదు నయవంచకులు!
మోహినీవారసులు!!

— 'పైడిపాల'

"సారీ! సారీ! పద, పద. లెటజ్ సిట్ హియర్, దిస్ ఈజ్ ఎ కోజీ కార్నర్!" రాఘవరావు సుబ్బులక్ష్మిని కూర్చోమని తనూ కూర్చున్నాడు.

"ఈ హోటళ్ళంటే నీకెందుకింత వెర్రి అభిమానం రఘూ!"

"ఎందుకా? జీవితం దుఃఖభూయిష్ఠం అన్నారు భారతీయ తత్త్వవేత్తలు. జీవితం అనుభవించి ఆనందించడానికే అన్నాడు ఉమర్‌ఖయాం. దుఃఖాలను దూరంగా ఉంచి సుఖాల్లో మునిగి తేలడానికి అవకాశానిచ్చే కేంద్రాలు ఇవే అన్న నమ్మకం నాది. అందుకే అప్పు చేసైనా సరే వీలైనప్పుడల్లా ఇక్కడకు వస్తాను. చూడు చల్లదనం మేనికి, మనసుకు హాయినిస్తుంది. మ్యూజిక్ వీనులకు విందు చేస్తుంది. ఆహారం ఆత్మారాముడికి సంతృప్తి నిస్తుంది. డాన్సర్ ఇచ్చే ఆనందం ఒక పాకెట్.. సరే! తమరేం తీసుకుంటారు? బీర్, స్కాచ్, బ్రాందీ, రమ్, జిన్ షాంపైన్ ... ..."

"చాల్లే, పేద్ద జోకే చేసేవు కాని..."

మెనూకార్డు చూస్తూ మధ్యలోనే వాక్యాన్ని ఆపేసింది సుబ్బులక్ష్మి.

"సుబ్బూ! మీ ఆడాళ్ళు ఉత్త తిండిపోతులు. కూర్చున్న వెంటనే మెనూ కార్డు తీసేవు, పరిసరాలనైనా పరిశీలించకుండా!"

"నాకు ధమ్స్అప్, ఫ్రైడ్‌చికన్, పొటేటో మసాలా కర్రీ, ఐస్‌క్రీమ్. నీకేం కావాలో నువ్వే తేల్చుకోవలసింది", మెనూ కార్డు టేబిల్‌మీద పడేస్తూ అంది సుబ్బులక్ష్మి.

బేరర్ టేబిల్‌దగ్గర నిలబడ్డాడు. సుబ్బులక్ష్మి ఆర్డర్‌ని రిపీట్‌చేసి, పొటేటోచిప్స్, బీర్ ఆర్డరిచ్చాడు రాఘవరావు.

ఛీ! ఆ పాడు బీర్‌కన్నా ఏ లిక్కరో త్రాగకూడదు!"

"థాంక్స్! కాని సుబ్బులక్ష్మిగారూ! ఏ రంగంలోనైనా క్రమంగా ఎదగాలి. అవ్ స్టార్ట్సేంటే నాకు నచ్చదు. తెలుగు నేర్చుకోడంలో ఓనామాలు ఎలానో, ఈ త్రాగేవిద్యలో బీరుతో ప్రారంభించడం అలానే. ఏయ్! ఆఫ్టర్ దిస్, "ఎస్టర్‌డే, టుడే, టుమారో" సినిమాకెళ్దాం. ఓ.కే!

"హాయిగా హాల్లో నా భుజమ్మీద నిద్ర పోదామనా!"

"పోనీ, మరెక్కడ హాయిగా నిద్దరోవచ్చు!"

"ఛీ! డర్టీమైండ్. మా అత్తయ్య ఒకామె ఉంది. రఘునాధపురం ఏరియాలో, లంకంత ఇల్లు అక్కడకు పోదాం!"

"హాయ్! ఆర్ యూ ష్యూర్, ఆర్ ఏమ్ ఐ డ్రీమింగ్! ఆఫ్టర్ బీర్ ఐ విల్ ఆర్డర్ ఫర్ ఎలార్జ్ స్కాచ్. ఏన్ అకేషన్ ఫర్ సెలబ్రేషన్!"

"ఉత్త అమాయకత్వం, మేతతనం."


కాబరే ప్రారంభం అవడంతో సైలెన్స్ అయిపోయేరు ఇద్దరూ.


* * *

"సుబ్బూ! ఈ స్థితిలో మీ వాళ్ళింటి కెళ్ళడం ..."

"ఆరంభ శూరత్వం! వెళ్దామనేసరికి కొండెక్కినట్టు సరదాపడిపోయి, తీరా వెళ్ళే వేళకు వెనుతియడం. పద. పద వస్తామని చెప్పేను నేను."

"త్రాగిన తర్వాత ..."





"ఏం తాగావు, ఒక బీరు, రెండు చుక్కల విస్కీ. ఉత్త కబుర్ల ప్రోవువి. తాగడమంటే అదా ... ఏదో ఒక బాటిల్ పూర్తి చేయాలిగాని!" ఆటో నాపి బేరమాడి తను కూర్చుని రాఘవరావును కూర్చోమంది స్త్రీలో ఉండే మదర్స్ ఇనిస్టిగ్ట్.

"అత్తయ్యా! ఈయనే రాఘవరావుగారని చెప్తుంటానే నా క్లాస్‌మేట్, రచయిత, ఉత్త మాటలప్రోవు, ఒకబీరు తాగి తాగుబోతుననేసుకునే అమాయకుడు"

"అమ్మాయి మాటలు పట్టించుకోకు బాబూ! దాని తండ్రిచ్చిన కొమ్ములు. అయిదుగురు కొడుకుల తర్వాత పుట్టిన అమ్మాయి మరీ గారాబంచేసి ఇలా తయారుచేసేడు అమ్మాయీ! అబ్బాయికి పంచ ఇయ్యవే, భోజనంచేద్దురుగాని!"

"అత్తయ్యా! నేను ఫ్రైడ్ చికన్, పొటెటో మసలాకర్రీతో తిన్నాను ఈయనగారూ అదేపనిగా పొటెటో చిప్స్, గ్రీన్‌పీస్ ఆగకుండా తిన్నారు. మాకు భోజనంవద్దు. ఈ మగాడి కోగదిలో పక్కేసి జోలపాడేస్తే, మనం నీ గదిలోపోయి పడుకోవచ్చు. నాకు భలే నిద్రొస్తోంది."

రాఘవరావు సగం నిద్రలోకి జారుకుని పది నిముషాలయింది పక్కమీద నడుం వాల్చడంతోనే గాఢనిద్ర పట్టేసింది

పిల్లాడి ఏడుపుతో తెలివొచ్చింది రాఘవరావుకు. బాగా తెల్లారిపోయింది ఇంతవరకూ పడుకున్నానేమిటి? అన్న ఆలోచనలోకి జారుకోకముందే ఏడాది ఏణ్ణర్థం బాబునెత్తుకుని సుబ్బలక్ష్మి రాఘవరావు వున్న గదిలోకి వచ్చింది.

ప్రేమ చేసిన నిర్ణయం

"ఓపెన్ జోకర్! బాగా నిద్ర పట్టిందా?"

"పట్టింది. కలలనిండా నువ్వే, నీ ఆ నీలి కురుల మబ్బులే, నవ్వుల మెరుపులే, మాటల సంగీతాలే, చేతల, మూతివిరుపుల ఉడికించే నువ్వే!"

"ఈ బాబెలా ఉన్నాడు?"

"ఏదీ ఇలా ఇయ్యి!" బాబుని చేతుల్లోకి తీసుకున్నాడు తీసుకున్న మరుక్షణం ఆ గదినంతా వెలుగు నిండేట్టు నవ్వేడు ఆ బాబు.

"ఏమ్ ఫుల్‌కౌంట్! అమ్మాయిల్నే కాదు, పసిపిల్లల్ని కూడా మంత్రం వేసి వశపర్చుకోగలవే! చూడు నవ్వుతూ నీ చొక్కా కాలరుతో ఎలా ఆడుకుంటున్నాడో!"

"మంత్రాలు కాదు సుబ్బూ! మంచితనానికి—పసితనానికి, మమతకు — స్త్రీత్వానికి మధ్య ఉండేవి విడదీయలేని బంధాలు!"

"రఘూ! ఈ అబ్బాయి నా కొడుకే!"

"సుబ్బూ! . నో . యూ ఆర్ జోకింగ్, నన్ను ఆట పట్టించడానికి అబద్ధమాడుతున్నావు!"

"ఆల్‌రైట్! నువ్వు మెడికోవి, నన్ను పరీక్ష చేసి ."

"స్టాప్ ఇట్. మెడిసెన్‌లో చేరినప్పుడే హిపోక్రేట్స్ ఓత్‌ను సీరియస్‌గా తీసుకున్నవాడిని. వైద్యం చదివింది రోగాలను నయం చెయ్యడానికి, తప్పుల్ని ఎత్తి చూపించడానికి కాదు... నిన్ను చూసేది వివాహమైన తర్వాతనే, పరీక్షించడానికి కాదు, మేనును మరపించే సుఖసాగరంలో ఓలలాడడానికి."

"వెర్రి రఘూ! ఇప్పటికీ నీకా ఆనందంమీద నమ్మకం ఉందా?"

"నాకు నమ్మకం లేనిది ఈ పసివాడు నీ కొడుకని నువ్వు చెప్పిన అబద్ధంమీద!"


"అది అబద్ధం కాదు రఘూ! . . ఆఁ ఈ సంగతి రామస్వామికి కూడా తెలుసు. పెద్దమనిషి, పెద్ద మనసున్నవాడు. అందుకే నాతో స్నేహాన్ని మానమని చెప్తువచ్చేడే తప్ప నిజాన్ని చెప్పలేదు ఆస్తి చూసి నన్ను వీడి తండ్రికిచ్చి పెళ్ళి చేసేరు. మా వాళ్ళు సుఖపడ్తాననుకున్నారు. తాగుబోతు, తిరుగుబోతుతో కాపురం అనుకోలేదు ఏడాది బాగానే ఉన్నాడు. తిరిగి పాత జీవితంలో పడిపోయేడు. మేసివ్ హార్ట్‌ఎటాకొచ్చి మరణించాడు. ఆ తరువాతనే నేను ట్రాన్స్‌ఫర్‌మీద గుంటూరునుంచి ఇక్కడకు వచ్చింది. స్వంత ఊరుకు దగ్గరగా ఉండొచ్చని, ఆ పీడ కలను మర్చిపోవచ్చని ఇక్కడకు వచ్చేసాను. సారీ, రఘూ! ముందే నిజం నీకు చెప్పంటే."

"నిజం ఎప్పుడు తెలిసినా మనసు పడిన తర్వాత వెనుదీయడం ఉండదు సుబ్బూ! గతపు నీలి నీడ నీ మీద పడకుండా జాగ్రత్త పడాల్సింది నువ్వు! నేను నిన్ను పెళ్ళి చేసుకుంటాను. ఎప్పుడు పెళ్ళన్న నిర్ణయాన్ని నీకు, మీ వాళ్ళకే వదిలి వేస్తాను .."

"బాబూ! తొందర పడకయ్యా! మనుషు లెదిగినా, సంఘం ఇంకా ఎదగలేదు. ఆలోచించి నిర్ణయానికిరా! ముఖం కడుక్కో బాబు. ఫలహారం చేద్దూకాని, ఆ బాబుని ఇలా ఇయ్యి!" ★



కర్నాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్, బెంగళూరు వారి నాణ్యమైన ఉత్పాదన. మార్కెట్ చేయువారు: మైసూర్ సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బెంగళూరు.


నోటు పుస్తకములు
పుస్తకాలు అయిపోయాయనగానే పడిపోయాట్ట!
ఏంటి? గ్యాస్ కనెక్షన్ కోసమా వీళ్ళు?...
కాదు; నోట్ బుక్స్ కోసం..
పుస్తకాల్లేకుండా స్కూలుకు రాకు!
పుస్తకాలు ఇపుడపుడే రావు వెళ్ళు!!...
త్రిశంకుస్వర్గం
ఆఫీసుకు ఇవాళ ఎవరూ రాలేదేం?
వాళ్ళ పిల్లలకు నోటు పుస్తకాల కోసం వెళ్ళారండీ!

బొమ్మల మహాభారతం

మండపాక సీతారామాంజనేయులు

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]

షోలాక్షుని డైరీ

జై లేనయం !

శ్రీనగర్ చెరసాలలో యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న 33 సంవత్సరాల జస్వంత్‌సింగ్ అనే యువకుడు తనకు ఆ జైలు జీవితం భూతల స్వర్గంగా ఉన్నదని సెలవిచ్చాడట. గత పదకొండేళ్లలో అతను బియ్యే చదివి, అంతతో ఆగక, లాలో మొదటి ఏడు చదువుకూడా పూర్తిచేశాడట. చక్కని బాత్ రూములు, లెవేటరీలు, చదువుకోడానికి లైబ్రరీ, ఆట వస్తువులూ, ఆట స్థలాలూ, రేడియో, టీవీ... ఇంకేం కావాలి మనిషికి అన్నాడట.

అతి సాహసులు !

మహారాష్ట్ర జోల్నా జిల్లాకు చెందిన అవురంగాబాదులో పక్క వో గ్రామం చివర నున్న అడవుల్లో నుంచి వో పులి వచ్చి ఆ గ్రామ వాస్తవ్యలను, వారి పశు సంపదలను నాశనం చేయనారంభించేసరికి రామారావ్‌బోర్డి, తులసిరావ్‌కెకాడి అనే ఇద్దరు సాహసవంతులా అడవిలోకి వెళ్లి ఆ పులిని వేటాడి, పట్టుకుని గొడ్డలితో నరికి చంపేశారట.

9 వేలమంది పనివాళ్లు, 5 లక్షల కార్లు !

ప్రపంచ విఖ్యాతి చెందిన జర్మనీ దేశపు సుజుకి కార్ల కంపెనీలో 9150 మంది పనివారున్నారట. 1980 సంవత్సరంలో యీ కంపెనీ 5,02,532 కార్లను తయారుచేసిందట. టయోటా కార్ల కంపెనీ భారత దేశపు ఢిల్లీ క్లాత్ మిల్స్ కంపెనీతో చేతులు కలిపి భారతదేశంలో రెండున్నర టన్నుల బరువును మోసే చిన్న వ్యానులు తయారీకి ఒప్పందం చేసుకున్నదట. యమహా అనే జపానుమోటారు సైకిళ్లు చేసే కంపెనీ భారతదేశపు ఎస్కార్ట్స్ ఆవ్ ఇండియా కంపెనీతో భారద్దేశంలోమోటార్సు సైకిళ్లు చేసే వొప్పందంచేసుకొన్నదట. సుజుకి పాకిస్థాన్‌తో ఒప్పందం చేసుకున్నదట — ఈ కంపెనీల స్టాండర్డేంకావాలి !

యమలోకాన్ని చూసివచ్చిన ముసలమ్మ !

వారణాసికి పది మైళ్ళ దూరంలో వున్న వో పల్లెటూరుకు చెందిన సుందరిదేవి అనే వో ముసిలామె రోగంతో తీసుకు తీసుకునో సుమారాహ్రాత్రైన్న కాన్పూరులోని తన కూతురింట్లో చనిపోయిందట. శవాన్ని వో వారగా పెట్టి అయినవారందరికి ఖబుర్లంపి, అంతా వచ్చాక, కార్యాన్నారంభించే సరికా ముసిలావిడ కదలనారంభించిందట. కదలడమే గాక, లేచి కూర్చుని తను చచ్చిపోయాక, యమదూతలు తనను యమలోకానికి తీసుకు వెళ్లారనీ, అక్కడ తననుచూసి నౌహోయన చీ చీ మీారు పొరపాట్న యీావిణ్ణి తెచ్చారని అన్నారనీ, దాంతో వాళ్లు తనని తిరిగి భూలోకానికి పంపేశారనీ అందట!

పెద్దపులుల అభివృద్ధి !

ప్రపంచంలో కెల్లా భారతదేశంలోనే పెద్ద పులుల సంతతి అభివృద్ధి అవుతోందట. 1972లో 1827 సంఖ్య 1979కి 3015కి పెంపొందిందట. 1972 లో 185 వున్న బెంగాల్ పులులు 1979నాటికి 205 అయ్యాయట — సంఖ్య పెరిగిన మాట నిజమేగానీ, భోర విరుచుకు చెప్పేంతివీ పెరిగినట్టులేదే !

కొండమీద బస్ ప్రమాదం !

పొల్లాచి టీ ఎస్టేటు కొండమీద వెళ్తున్న ప్రయాణికుల బస్సొకటి జూన్ 28 వ తేదీన బోల్తాపడి 44 గురు తీవ్రంగా గాయపడడం ఎనమండుగురు చనిపోవడమూ జరిగిందట. కొండ మలుపు తీవ్రంగా తిప్పినందు వల్లబస్సు సరైన రోడ్డు దిగి లోయలోకి దొర్లిపోయిందట.

లండన్‌లో రైల్వేవారి సమ్మె !


లండనులో సిటీ బస్సు వారేగాక, రైల్వేవారు కూడా సమ్మె చేశారుట మొన్న జూన్ 28 వ తేదీన. దాంతో యిరవైయ్యయిదులక్షల మంది ప్రయాణాలు పాడైపోయి, ఆఫీసులకు, పనులకు పోయేవారంతా స్థబ్దులైపోయి, ఎక్కడివారక్కడుండి పోయారట. ఈ లోకల్ బస్సులు, రైళ్ళు సుమారు 30 లక్షల మందిని రోజూ రవాణా చేస్తూంటాయుట — అక్కడా సమ్మెలేనా!


తెలీని కారణాలు !

కర్ణాటక హైకోర్టులో నీతిపతిగా పనిచేస్తున్న నేసర్కి అనే అయన తన పదవికి ఏకారణం చెప్పకుండా రాజీనామా చేసుకూర్చున్నారట. 28 వ తేదీ ఉదయం(బెంగుళూరులో) ఆయన పెద్ద కూతురు కాఫీ తయారుచేసి తండ్రికిచ్చి, ఆనక తల్లికోసం వెతికితే తల్లి ఎక్కడా కనుపించలేదట. చివరికి బాత్‌రూము లోపల వేసి వుండి, పిలిచినా సమాధానం రాకపోయేసరికి ఆ తలుపు పగలేసి చూస్తేలోపలావిడ కాలిపోయి, చనిపోయి వుందట. నీతిపతి నేసర్కి గారి భార్య ఆత్మహత్యకు కారణం తెలియలేదట.

గల్లంతైన నగల పెట్టె!

మధుర ఎక్స్‌ప్రెస్ బస్టాండులో చంద్రశేఖరన్ అనే అతను కోయంబత్తూరు పోయే బస్సు ఎక్కి తన పెట్టె సీటు మీద పెట్టిలోపల కూర్చుని ఒకే ఒక ప్రయాణికుణ్ణి తన పెట్టె కొంచెం చూస్తుండమని చెప్పి టిక్కెట్ కొనుక్కొని వచ్చే సరికా పాంథుడు ఈ పాంథుని పెట్టెతో సహా మాయమయ్యాడట. ఆ పెట్టెలో ఇరవయి ఐదు వేల రూపాయలు ఖరీదున్న బంగారు నగలూ వగయిరాలున్నాయిట.





"మీ ఆఫీసులో అమ్మాయిలు కూడా పనిచేస్తుంటారా" అంది గిరిజ.

చేతిలోవున్న వారపత్రిక నుంచి దృష్టి ఆమె వైపుకు మరల్చాను

ఆమె నా ముఖంలోకి తదేకంగా చూస్తోంది.

"అవును" అన్నాను నేను తిరిగి పత్రికలోకి చూస్తూ.

ఇప్పుడు నా మనస్సు పత్రికలమీద లగ్నం కావటంలేదు గిరిజ ఆ ప్రశ్న అడగటంలో అంతర్యం ఏమిటా? అని ఆలోచించసాగాను.

ఎంతకీ అంతుపట్టలేదు.

అసలు ఆ మాటకొస్తే ఆమె నాకు అర్థం అయింది చాలా తక్కువని చెప్పాలి. మా ఇద్దరికీ పెళ్లి అయి మూడు నెలలు మాత్రమే అయింది; ఈ హైదరాబాదు మహా నగరంలో కొత్త కాపురం పెట్టింది రెండు నెలల కిందట.

ఈ రెండు నెలల కాలంలో ఆమెను అర్థంచేసుకోగలిగేంత సాన్నిహిత్యం మా మధ్య ఇంకా ఏర్పడలేదు. కలిసి తింటూ కలిసి జీవిస్తున్నా, ఆమెతో సహచర్యం పాతబడ లేదు.

"ఎంతమంది వున్నారు?"

మనసులోనే లెక్కించి—

"ఓ ఇరవై మంది వుంటారు"అన్నాను.

"వాళ్ళంతా మీతో మాట్లాడుతారా?"

"మాట్లాడుతారు."

"ఏం మాటా డుకుంటారు?"

క్షణంసేపు నా మనసు కలవరపడింది.

తెలియని విషయాలు ఆసక్తితో తెలుసు కుందామని అడిగినట్టుగా కాకుండా, నేర విచారణలో నిందితుడిని,పోలీసులు ప్రశ్నిస్తున్న తీరులా వుంది.

ఆమె ఇంకా నా జవాబు కోసం ఎదురు చూస్తోంది.

నా జవాబు ఆలస్యం అయితే ఏమవు తుందో అన్న భయం కలిగింది నాలో.

"ఏవో ఆఫీసుకు సంబంధించిన విషయాలు సందర్భానుసారంగా మాట్లాడు కుంటాము" అన్నాను.

నాకు తెలియకుండానే నా కంఠంలో విసుగు ధ్వనించినట్లుంది. ఆమె సంభాషణ అంతటితో విరమించింది.

గిరిజ పుట్టి పెరిగింది ఓ సాధారణమైన పల్లెటూరులో. స్వంత వూరులోనే హైస్కూలు చదువు ముగించింది.

* * *

"ఇవాళ మరీ ఆలస్యంగా వచ్చారు" అంది గిరిజ తలుపులు తెరుస్తూనే.

చేతి గడియారం చూసుకున్నాను.

రాత్రి పది దాటింది.

"ఆఫీసులో ఇనస్పెక్షను దగ్గర పడు తూంది. పని వత్తిడి ఎక్కువగా వుంటోంది" అన్నాను.

స్నానం ముగించుకుని వచ్చేసరికి గిరిజ టేబుల్‌పై భోజనం సిద్ధం చేసింది.

"ఇంత రాత్రి వరకు పనిచేస్తే ఆరోగ్యం చెడిపోతుంది"అంది గిరిజ అన్నం వడ్డిస్తూ.

ఆమెకు నాపట గల శ్రద్ధకి, ప్రేమకి క్షణంసేపు పరవశించి పోయాను

పెళ్లి కాకముందు ఆఫీసునుంచి ఇలాగే ఆలస్యంగా వచ్చి, అప్పుడు ఇక వండుకోలేక హోటలులో తినలేక, బ్రెడ్ ముక్కలు తిని కాలక్షేపం చేసిన రోజులు వున్నాయి.

అప్పటికి ఇప్పటికి ఎంత తేడా!

ఒక మనిషి మరో మనిషి జీవితంలో ఇంత మార్పు తీసుకురాగలదని ఇప్పుడిప్పుడే గ్రహించగలుగుతున్నాను

"పని ఎక్కువగా వున్నప్పుడు ఇలా ఓవర్ టైంవర్కు చేయటం మాకు మామూలే" అన్నాను, ఇదేమంత ఆందోళన చెందవలసిన విషయం కాదు అన్నట్టుగా.

"ఇంతకు ముందు సంగతి వేరు. కానీ మీకు ఏమన్నా అయితే నేను భరించలేను."

ఆమెకు నాకు బంధం ఏర్పడి మూడు నెలలు మాత్రమే అయింది అయినా ఆమెతో మూడు యుగాలుగా కలిసి వున్నట్టు అనిపించింది.

గిరిజ అందంతోపాటు, ఆమె మంచి మనసు కూడా నాకోసమే అన్న భావం నాలో చెప్పలేని ఆనందానికి కారణం అయింది.

వేడివేడి భోజనంతో కడుపు నిండి పోయింది.

ఆమె ఆదరణతో నా మనసుకు తృప్తిగా వుంది

హృదయంలో తెలియని మధుర స్పందన. మనసులో ఉత్సాహం అనుభూతికి రాసాగాయి.

"అయితే ఇంత రాత్రి వరకూ మీ ఆఫీసులో అమ్మాయిలు కూడా పనిచేస్తారా" అంది గిరిజ నా అరచేతిలో వక్క పలుకులు వుంచుతూ.

ఆకాశంలో విహరిస్తున్న నాకు పట్టుతప్పి నేలమీద పడ్డట్టు అనిపించింది.

క్షణంసేపు బలవంతాన నా శరీరంలోకి నూదిమందు ఎక్కిచ్చినట్టుగా గిలగిలలాడి పోయాను.

ఏమని చెబితే ఎలా పరిణమిస్తుందో తెలియక మరోవైపుకి చూస్తూ వుండి పోయాను.

* * *

గిరిజకు నాపై నమ్మకం లేదు.

నన్ను నమ్మకూడనంతటి గ్రంథసాంగుడను కాదు నేను.

నాకు నేను శ్రీరామ చంద్రుడితో పోల్చుకుంటె అతిశయోక్తి అవుతుందేమో కానీ, చెడిపోయిన మనిషిని మాత్రం కాదు. కట్టుకున్న భార్యను కాదని, బయటి సుఖం కోసం ప్రాకులాడే లేకితనం నాలో లేదు అంతటి ధైర్యం కూడా లేదు.

అయితే నేను మంచి వాడిని అని నాకు నేను ఎలా చెప్పుకోవాలో తెలియటం లేదు.

ఆ మాట కొస్తే ఇంతవరకూ ఆమె ఒక్కసారి కూడా నిలదీసి నన్ను అడగలేదు.

తన మనసులో వుద్దేశ్యం సూటిగా బయట పెట్టకుండా, దాదాపు ప్రతిరోజూ ఏదో రకంగా తన అనుమానం వ్యక్తపరుస్తూ నన్ను ప్రతిరోజూ మానసికంగా నరకానికి గురి చేస్తూంది

ఆమె పట్ల నాకుండవలసిన మోజు, ప్రేమ, ఆరాధన తగ్గిపోయి క్రమంగా నా మనసులో ఆమెపై అసహ్యం, నిరాదరణ పెరగ సాగింది.

మా ఇద్దరి మధ్య దూరం పెరిగి పోతూంది.అయితే ఆమెకు నాపై అనుమానం ఎందుకు కలిగిందో,ఎంత ఆలోచించినా అంతు పట్టలేదు.

నా వయసుకు తగిన లోకానుభవం దృష్టిలో వుంచుకుని, ఒక భర్త తన భార్య పట్ల ప్రవర్తించ వలసిన తీరులో తేడా రాకుండా జాగ్రత్త పడుతూనే వచ్చాను.

* * *

ఆఫీసులో ఇనస్పెక్షను అయిపోయింది.

నెల రోజులుగా అధిక శ్రమ చేసిన శరీరానికి విశ్రాంతి అవసరం అనిపించింది. ఆఫీసుకు సెలవు పెట్టాను.

అదే విషయం గిరిజతో అంటే ఆమె చాలా సంతోషించింది

ఉదయం నుంచీ హడావిడిగా నాకు ఇష్టమైన వంటకాలు వండి పండగ వచ్చినంత సంబరం చేసింది.

సాయంత్రం టాంక్ బండ్ మీదకి షికారు వెళ్లాము.

చేతిలో చెయ్యి వేసుకుని, భుజాలు రాసుకుంటూ సాయంత్రపు చల్లగాలిలో అడుగులు వేస్తుంటే-

" జీవితమే మధురాను రాగం " అన్న సత్యం అనుభవంలోకి రాసాగింది.

"రైలులో లేడీస్ కంపార్టుమెంట్లు వుంటాయి కదా !"

"అవును" అన్నాను నేను.

"అలాగే బస్సులో లేడీస్‌కి విడిగా సీట్లు వుంటాయి "

"నిజమే"

"కేవలం ఆడపిల్లల కోసం ప్రత్యేకమైన కాలేజీలు కూడా వుంటాయి."

"అవును వుంటాయి."


"అలాంటప్పుడు ఉద్యోగం చేసే ఆడవాళ్ళ కోసం ప్రత్యేకంగా ఆడవాళ్ల ఆఫీసులు ఎందుకుండవు ?"

ఆమె అడిగిందానికి జవాబు ఎలా చెప్పాలో అర్థం కాలేదు. ఆమె మనసులో ఏముందో అర్థం అయింతరువాత నేను కొయ్యబారి పోయ్యాను.

నేను ఆమె ముఖంలోకి చూడలేక నీళ్లల్లోకి చూడ సాగాను.

నా జవాబు కోసం ఆమె రెట్టించ లేదు.

నా మూడ్ చెడిపోయింది. మనస్సు



వికలం అయిపోయింది. ఆ సమయంలో గిరిజ నన్ను నరకయాతన పెట్టటం కోసం వచ్చిన రాక్షసిలా అగుపించింది. ఆ రాక్షసి బారి నుంచి తప్పించుకోవాలంటే, ఆమెను బలవంతాన నీళ్లల్లోకి తోసి హత్య చేయటం ఒకటే మార్గం అన్నంత ఆవేశం కలిగింది.

కానీ తేరుకున్నాను.

ఆమె తన మనసులోని అనుమానం పైకి చెప్పకుండా ఎలా జాగ్రత్త పడుతూందో, అలాగే నా మనసులోని భావాలు బయట పడ నీయ లేదు.

*   *   *

రోజులు భారంగా గడుస్తున్నాయి.

గిరిజకు నాపై నమ్మకం మరింత తగ్గి పోయింది.

ఆ విషయం ఆమె తన మాటలతో పరోక్షంగా వ్యక్త పరుస్తూనే వుంది.

ఆమెకీ నాకూ మధ్య మానసికంగా అగాధం ఏర్పడి పోయింది.

పదవగాహన లేని కారణంగా, జీవితం దుర్భరం అయిపోయి నేను పెళ్ళికి ముందు వూహించుకున్న జీవితం తారుమారు అయిపోయింది.

ఇప్పుడు నా జీవితంలో జీవం లేదు.

బ్రతుకులో థ్రిల్ లేదు.

మేము బాహాటంగా, ఘోరంగా పోట్లాడుకున్నది లేదు కానీ ఆమె అనుక్షణం, నన్ను కట్టుకున్న భార్యను వంచించే మోసగాడిగా,

వక్రరేఖ

నేను ఆమెను ఏ క్షణంలోనైనా నడి సముద్రంలో ముంచెయ్యవచ్చన్న భయంతో అనుక్షణం జాగ్రత్త పడుతున్నట్టుగా ప్రవర్తిస్తూంది.

అయితే ఆమెలో ఈ ధోరణి ఎలా డెవలప్ అయిందో తెలియదు.

అయితే ఆమెకు వివేకం చెప్పి మా ఇద్దరి సంసారం కూలిపోకుండా కాపాడే మనిషి ఎవరైనా వుంటె బాగుండుననిపించింది.


ఈ మహా నగరంలో నా సమస్యను విడమరిచి చెప్పుకోవటానికి దగ్గర బంధువులు లేరు.

ఏంచేయాలో తెలియని స్థితిలో ఉండగా—

గిరిజ తల్లి, కూతురు కాపురం ఎలా వుందో చూడటం కోసం రెండు రోజుల్లో వస్తున్నట్లు ఉత్తరం వచ్చింది. గిరిజకు తండ్రి లేడు.

ఆ వుత్తరం చూసింతరువాత నాఆరాటం కొంత తగ్గింది. నా సమస్యకి పరిష్కారం లభించినట్లయింది.

గిరిజ తల్లి వచ్చింతరువాత వీలు చూసుకుని విషయం అంతా చెప్పి, కూతురుకి బుద్ధి చెప్పమంటే సరిపోతుంది అనుకున్నాను. అసలు గిరిజ స్వభావం అర్థంచేసుకుని, ఆమె వక్రబుద్ధి సరిచేయగల వ్యక్తి ఆమె ఒక్కతే అనిపించింది.



మా అత్తగారు వచ్చి అప్పుడే ఇరవై అయిదు రోజులు గడిచిపోయింది

ఆమెతో ఏకాంతంగా మాట్లాడటానికి అవకాశం కోసం ఎదురు చూస్తున్నాను.

రాత్రి పన్నెండు దాటినట్లుంది. ఎందుకో మెలకువ వచ్చింది నా ప్రక్కన గిరిజలేదు.

ప్రక్క గదిలో తల్లీ కూతుళ్లు గుసగుసలాడుతున్న శబ్దం వినపడుతూంది

తల్లీ కూతుళ్ళు రహస్యంగా చెప్పుకోవలసినవి ఏముంటాయి? ఒకవేళ నాకంటే ముందుగా గిరిజ తల్లికి నాపై నూరి పోస్తూందేమో! అనిపించింది.

చెవి ఒగ్గి వినసాగాను—

"నువ్వు ఎన్ని అయినా చెప్పు, మగవాళ్లను నమ్మకూడదు!"

అది మా అత్తగారి గొంతు.

"ఆయన అలాంటి వారు కాదమ్మా. ఈ నాలుగు నెలల నుంచీ ఆయన్ని గమనిస్తూనే వున్నాను."

"నువ్వొక పిచ్చి మొద్దువి. నీకు తెలిసేలా చేస్తారా ఏమిటి? ఆడపిల్లల మధ్య కలిసి పనిచేసే మనిషి మడికట్టుకు కూర్చుంటాడా? అందులో ఉద్యోగం చేసే ఆడవాళ్ళు మరీ తెగించి వుంటారు."

"కానీ ఆయన చాలా మంచి మనిషి. నన్ను ఎంతో ప్రేమగా చూసుకుంటున్నారు."

"ఇంట్లో వున్నప్పుడు మొగవాళ్ళ అలాగే నటిస్తుంటారు. గడప దాటింతరువాత కట్టుకున్న పెళ్లాం గుర్తు వుండదు. కాబట్టి మనమే మొగాడిని కట్టి పడేసుకోవాలి."

గిరిజ నా తరఫున ఇంకా వాదిస్తూనే వుంది.

మధురానుభూతులతో తన్మయత్వం చెందవలసిన మా తొలి జీవితం దుస్స్వప్నంలా మారిపోవటానికి పరోక్షంగా కారణమైన మా అత్తగారిని వెంటనే బయటకు గెంటివెయ్యాలన్నంత కోపం వచ్చింది.

కానీ అంతలోనే ఆమెపై అంతులేని జాలి కలిగింది.

తన కూతురి జీవితం పది కాలాలపాటు పదిలంగా వుండాలని తనకున్న పరిజ్ఞానంతో హితబోధ చేసింది. కానీ తనకు తెలియకుండానే కూతురు కాపురం కూలగొడుతున్న సంగతి ఆమెకు తెలియదు.

ఇలాంటి తల్లిదండ్రులు ఎంతమంది వున్నారో?! అనిపించింది. ●

కాన్వెంటు చదువులు

నేటి విద్యా రంగంలో కాన్వెంట్లు ప్రముఖమైన, ప్రచురమైన స్థానాన్ని ఆక్రమిస్తున్నాయి. తెలుగు మీడియం కాన్వెంట్లయినా, ఇంగ్లీషుమీడియం కాన్వెంట్లయినా ఖర్చు ఎక్కువే. ధనవంతుల బిడ్డలు, ఉన్నతోద్యోగుల బిడ్డలే కాకుండా ఆర్థికంగా బలహీనులైన వారి పిల్లలుకూడా కాన్వెంట్ల చదువులపై వ్యామోహ పడుతున్నారు. అయితే ''మా పిల్లలు కాన్వెంటులో చదువుతున్నార''ని గొప్పలు చెప్పుకోటానికో, 'డాడీ, మమ్మీ' అని పిలిపించుకొని సంబరపడిపోవటానికో తల్లిదండ్రులు కాన్వెంటు చదువుల పట్ల ఆసక్తి కనబరుస్తారనటం సమంజసం కాదు.

కేవలం చదువే కాకుండా, క్రమశిక్షణ కూడా అలవడాలని ప్రతి తల్లీ, తండ్రీ కోరుకుంటారు. భవిష్యత్తుకి ప్రాథమిక దశలోనే గట్టి పునాది పడాలనీ ఆశిస్తారు పైగా ఈనాడు ఎక్కడ చూసినా సీటుకైనా ఉద్యోగానికైనా అతి తీవ్రమైన పోటీ తప్పటం లేదు నిర్మొహమాటంగా చెప్పుకొంటే 'అగ్ర కులాలు' అనబడే వర్ణాలవారికి 'రిజర్వేషన్ల'వల్ల ఈ 'అతి తీవ్రపోటీ' ఇంకా తీవ్రతరమైపోతోంది.


మన పాఠశాలల సంగతి పరిశీలిస్తే కాన్వెంటు చదువుల ఆధిక్యత వెల్లడి అవుతుంది. భవనాలుండే పాఠశాలలు వ్రేళ్ల మీద లెక్కపెట్టవచ్చు. పోనీ, భవనాలుంటే బల్లలుండవు. బల్లలుంటే మేష్టర్లు ఉండరు. మేష్టర్లు ఉన్నా ఆ గ్రామ పెద్దల పనులు చెయ్యటం, లేదా జనాభా లెక్కలు వగైరా పనులు చెయ్యటం, పాఠాలు చెప్పటంలో ప్రత్యేక శ్రద్ధ చూపకపోవటం సర్వ సామాన్యమైపోయింది. తామరతంపరగా వ్యాపిస్తున్న పాఠశాలలమీద అజమాయిషీ కూడా కష్టమే. ఆ పాఠశాలల అధ్యాపకులు గంపెడు సమస్యలతో సతమత మవుతూ వుండవల్సిందే. సుద్ద ముక్కలు, బ్లాక్ బోర్డులు లేని పాఠశాలలు కూడా వున్నాయి మనకి.

ఇటువంటి స్థితిలో, ఏరోజు కారోజు పోటీలు తీవ్రతరమై 'భవిష్యత్తు' కోసం ఆరాటం ఎక్కువై పోతున్నప్పుడు మామూలు పాఠశాలల్లో చదివితే ఆ చదువు 'నిరర్థకం' అవుతుందన్న భయం వుండటంలో ఆశ్చర్యం ఏముంటుంది? అస్తవ్యస్తంగా వున్న పాఠశాలలతో పోల్చి చూసుకుంటే కాన్వెంట్లు ఎన్నో రెట్లు మెరుగని తెలుస్తుంది. కాన్వెంట్లు ఉన్నత విద్యా ప్రమాణాలను కలిగి వుంటున్నాయి. అక్కడ బోధనతోపాటు క్రమశిక్షణకి కూడా సమగ్ర ప్రాధాన్యత నిస్తారు. పాఠ్య ప్రణాళికలోనూ, పరీక్షల నిర్వహణలోనూ, హోమ్ వర్క్‌లోనూ ప్రత్యేక శ్రద్ధ చూపించి ఒక క్రమ పద్ధతిని పాటిస్తారు. పిల్లలలో చదువుపట్ల ఆసక్తి కలిగేలా శ్రమిస్తారు. తల్లిదండ్రులతో సమావేశాలుజరిపి సాధక బాధకాలను చర్చించటం, వారి సూచనలు గమనించటం కూడా కొన్ని కాన్వెంట్లలో వుంది. కొన్ని కాన్వెంట్లలో ఆటల పోటీలు, రచనల పోటీలు, నాటక ప్రదర్శనలు కూడా నిర్వహింపబడి చిన్నతనం నుంచే పిల్లల ప్రతిభని వెలుగులోకి తెస్తారు. ఉన్నతోద్యోగులకి తమ పిల్లల చదువుల విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ కనబరచటానికి తీరికా, ఓపికా వుండవు. అటువంటి వారి పిల్లలకి కాన్వెంట్లు ఎంతగానో తోడ్పడుతున్నాయి.

ఇంగ్లీషు మీడియం గురించి కొందరు హేళన చేస్తుంటారు. అయితే ఇంగ్లీషు మీడియంలో చదివిన విద్యార్థిని నిర్మమకారంగా పరిశీలిస్తే ఆ హేళన ఈర్ష్యతో కూడిందిగా అర్థమవుతుంది. తెలుగులో విద్యాబోధన అనీ, పరిపాలనా భాషగా తెలుగు అనీ ఎన్ని ప్రకటనలు చేస్తున్నా, ఎన్ని సెమినార్లు నిర్వహిస్తున్నా,ఆచరణలో నత్తనడకగానేవుంటోంది. తెలుగు మీడియం విద్యార్థులపట్ల ఇంకా అశ్రద్ధనే చూపుతోంది మన ప్రభుత్వం. మనకి ఇంకా ఆంగ్ల భాష అవసరం ఏమీ తగ్గలేదు. ఉన్నతోద్యోగాలకి, రాష్ట్రేతర ఉద్యోగాలకీ ఆంగ్ల భాషా జ్ఞానం అత్యావశ్యకం. ఇటువంటప్పుడు బాల్యం నుంచే ఆంగ్ల భాష మీద ఆసక్తి కలిగించడానికి ఇంగ్లీషు మీడియంలో చదివించటం నేటి అవసరమవుతోంది గదా!

మామూలు పాఠశాలల నిర్వహణ లోపభూయిష్ఠం కాబట్టి, వాటిల్లో చదువుకుంటే ఉన్నత విద్యకోసం, ఉన్నత ఉద్యోగం కోసం నేడు జరిగే తీవ్ర పోటీల్లో కృతార్థులవటం కష్టాతి కష్టసాధ్యం కాబట్టి కాన్వెంటు చదువులు ఈనాడు తప్పనిసరి అవుతున్నాయి. అయితే ప్రభుత్వం వీటిని కూడా గుర్తించి, అజమాయిషీ చేస్తూ వుంటే మంచిది వీటిపై కూడా ప్రభుత్వ నియమాలను రుద్దకుండా తగినమేరకు పరిశీలన చేస్తూ, అక్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయవచ్చు.

— ద్వా. పా. శాస్త్రి





పరిభ్రమణం

ఓలాప్ర బాలకేశవులు

అతను ఆలోచిస్తున్నాడు. అతను అనబడే ఆనంద్ అప్పుడప్పుడూ అలా ఆలోచిస్తూనే ఉంటాడు ఎప్పుడయినా కాగితం, కలం తీసి ఏదో వ్రాస్తూ వుంటాడు ఆ వ్రాసేది కధో, నవలో, స్వీయచరిత్రో తనది తనకే తెలియదు – తను వ్రాసే తుదీ, మొదలూలేని ఆ మహా ప్రస్థానానికి అర్థమూ, ప్రయోజనమూ ఏమిటో కూడా తను ఊహించుకోవటంలేదు. అయినా వ్రాస్తుంటాడు.

పదిమంది మనుష్యులు లేని ఏకాంత ప్రదేశంలో కూర్చోవాలనిపిస్తూ వుంటుంద తనకి. అందుకే అతను ఎవ్వరితోనూ మాట్లాడడు. ఎవరైనా మాట్లాడితే పది మాటలకి ఒక్క మాట మాత్రం సమాధానం చెపుతాడు. కళ్ళు చెమ్మగిల్లినా అతని పెదవులు నవ్వుతూనే వుంటాయి. ఆ నవ్వులో ఏ భావం వుందో, అతని అంతర్యంలో ఏ బాధ రగుల్తూందో అతనికే అర్థంకాదు. "నేను బాధ పడుతున్నానా ?" అని తనని తనే ప్రశ్నించుకుంటూ డొక్కొక్కప్పుడు.. 'ఏమో ?' ఎదురు ప్రశ్న వేస్తుంది అంతరాత్మ

"ఎవరి కోసం ?" "అదీ తెలీదు"

ఆనంద్‌కో అమ్మా, తమ్ముళ్ళూ, చెల్లెళ్ళూ, కష్ట సుఖాల్లో పాలు పంచుకునే భార్యా అందరూ వున్నారు అందరూ హాయిగా, ఆనందంగా, ఆరోగ్యంగానే వున్నారు లక్షలు లేకపోయినా తిండికీ, గుడ్డకూ లోటు లేకుండా గడిచిపోయే సంపాదనా వుంది. అయితే తను మరెందుకు బాధ పడాలి ? ఎవరి కోసం ?

అతని ఆలోచనల మధ్య అస్పష్టంగా ఆమె రూపం కదులుతూంది "ఆమె...ఆమె ...ఆమెకోసం తను బాధ పడుతున్నాడా ?... ఛీ ! అదేంలేదు" అనుకున్నాడతను.

వేళ్ల మధ్య చివరి వరకూ కాలిన సిగరెట్ పీక చురుమని వేలికి తగిలింది ఉలిక్కిపడి, ఆలోచనల మధ్య నుండి ఆనంద్ మేలుకున్నాడు అసంపూర్తిగా వున్న తన రచనా కాగితాలు మడిచి ప్రక్కకు పెట్టి మరొక సిగరెట్ వెలిగించాడు సిగరెట్ పొగ రింగు రింగులుగా కిటికీలోంచి బయటకు పోయి గాలిలో కలిసి పోతూంది. అప్పుడే మెడికల్ కాలేజీ నుండి బయట పడ్డ అబ్బాయిలూ, అమ్మాయిలూ గుంపులుగా సాగిపోతున్నారు. అందమైన ఆ సాయంత్రం కింగ్ జార్జి హాస్పటల్ ప్రక్కనున్న రోడు కోలాహలంగా వుంది

జీవిత కధ లోంచి ఆనంద్ ఆలోచనలు కొన్ని పుటలు వెనక్కి త్రిప్పాయి. అప్పుడే ఎక్కడో చర్చి గంటలు మ్రోగాయి.

అర్థరాత్రి రెండు గంటలైంది ... అంత వరకూ కుంభవృష్టిగా కురిసిన వాన వెలిసింది. సెక్రటేరియట్‌లో ఏదో పనుండి వచ్చిన ఆనంద్ ఆ రాత్రి ఏం తోచక సెకండ్‌షో సినిమాకి బయల్దేరాడు. ఏదో పాత థియేటర్లో ఇంగ్లీష్ సినిమా అది – చిత్రం నిండా నగ్నంగా వున్న ఆడవాళ్ళ జలక్రీడలు. ఒళ్ళు జలదరించేలా బలిష్ఠమైన మగవాళ్ల కౌగిళ్ల మధ్య మగువల ఘాటైన ముద్దులు. పచ్చి బజారు శృంగారం. ఛీ...ఛీ...

"భారతీయ చిత్రాలలో ఏ మాత్రం అశ్లీల దృశ్యాలున్నా అభ్యంతరం పెట్టే మన ప్రభుత్వం యిటువంటి విదేశీయ చిత్రాలను

మాత్రం మన దేశంలో ప్రదర్శించేందుకు ఎందుకు పెర్మిట్ చేస్తోందో అర్థం కాదు'' అనుకున్నాడు ఆనంద్. సినిమా వదిలే వేళ వర్షం ప్రారంభమైంది. ఆ రోడ్ల లో టాక్సీలు కానీ, ఆటోరిక్షాలు కానీ ఏమీ లేవు అప్పటికే జన సంచారం లేని హైదరాబాద్ రోడ్లు వర్షపు నీటితో తడిసి; నగరంలోని మురికి వాసనని నాలుగు దిక్కులకీ ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాయి.

ఒంటరిగా ఒక మూల రిక్షాలో కూర్చుని కునికిపాటు పడుతున్న రిక్షా వాడ్ని లేపి "లకిడీకా పూల్ పోనీ'' అన్నాడు ఆనంద్.

నిర్మానుష్యమైన రోడ్డు మీద నుండి రిక్షా అంతరిక్షంలో రష్యా వాడి రాకెట్‌లా దూసుకుపోతోంది–రివ్వున వీచే గాలి వల్ల చలితో ముడుచుకు కూర్చున్నాడు ఆనంద్. కొంతదూరం నడిచిన తరువాత రిక్షా వాడు స్పీడు తగ్గించాడు– అనుమానంగా చూశాడు ఆనంద్.

"తమదే ఊరు బాబూ ?'' అని అడిగేడు రిక్షా వాడు ఆరిపోయిన బీడీ ముక్క చెవి మధ్య నుంచి తీసి ముట్టిస్తూ.

"వైజాగ్‌లేవోయ్'' అన్నాడు ఆనంద్.

"తెలుసులేండి బాబూ ! వైజాగ్ లోవతోట కొబ్బరి బోండాలకి పేరు పడ్డది''

"అంటే ?''

"అదంతేలేండి బాబూ !'' ఏదో భావ యుక్తంగా అన్నాడు రిక్షావాడు.

"ఇంతవరకూ నా ఎరికలో ఇలాంటి చిన్న దాన్ని సూళ్లేదు బాబూ ! రాజమండ్రి సరుకంటే దాని తస్సాదెయ్యా జున్నుముక్క.''

"ఎవరోయ్ ?'' అని అడిగేడు విసుగ్గా ఆనంద్.

"కొత్త పిట్ట బాబూ – మొహందీలో దిగింది–తమరో చూపు చూస్తానంటే చిటికెలో లాక్కొస్తాను'' అన్నాడు ఆనంద్ వంక ఆదోలా చూస్తూ.

ఆనంద్ తల గిర్రున గానుగలా తిరిగింది. రకరకాల ఆలోచనలు చెత్తకుండీ మీద దోమల్లా ముసిరేయి. ఆలోచనల నుండి తేరుకుని ఇదమిద్ధమని తేల్చుకోక ముందే రిక్షావాడు వెనక్కి త్రిప్పేడు. నిశ్శబ్దం తాండవం చేస్తున్న ఆ వీధులన్నీ ఆనంద్‌కి అదోలా క్రొత్తగా, వింతగా కనబడుతున్నాయి. అవి తనని ఏ అగాధాలకో లేక ఏ ఆనంద లోకాలకో ఎక్కడికి లాక్కుపోతాయో అతను ఊహించలేక పోతున్నాడు చక చకా దొర్లిపోయే కాలంలో అరవై నిముషాలు గడిచాయి.


ఇంతలో రిక్షా ఒక మలుపు తిరిగింది. అక్కడ వీధులన్నీ ప్రశాంతంగా, అందంగా వున్నాయి. ఇళ్లన్నీ కర్రచెక్కలతో అదోలా క్రొత్త పద్ధతిలో నిర్మింపబడి వున్నాయి. అప్పుడప్పుడు ప్రశాంతతని భంగపరుస్తూ యువతీ యువకులు పారవశ్యంతో చేసే చుంబనాల ధ్వనులు వినబడుతున్నాయి.

"ఇదే మొహందీ అయి ఉంటుంది'' అనుకున్నాడు ఆనంద్.

ఆంధ్రుల ఆధిక్యతకీ, ఆధిపత్యానికీ చిహ్నమైన రాజధాని నగరంలో యీ మొహందీకి ప్రత్యేక చరిత్ర వుంది...ఇక్కడి కట్టడాలన్నీ పురాతన ముస్లిమ్ సాంప్రదాయాల్ని గుర్తు చేస్తుంటాయి. మొహందీ – ఒకప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ ఎందరో అభాగినుల జీవితాలు భోగలాలసుల రాక్షస రతిలో ఇక్కడే నలిగి నశించి పోతున్నాయి. అందాల సుందరీ మణుల పెదవులు ఆవేశంలో రసికులు కొరికితే, ఆ రక్తపు బొట్లు ఈ నగరపు రస్తాల మీద పడి తళతళ ముత్యాల ముగ్గుల్లా మెరుస్తూ వుంటాయి. ఇక్కడే అనేకమంది పాదుషాలు చాంద్ బీబీల చెంపలు కోసి, ఆ రక్తంతో పాదాలకు పారాణి పూశారొకప్పుడు. అందంగా కనిపించే వైతరణి ప్రవాహం ఈ మొహందీ – చితికి చివికిన స్త్రీల శరీరాల నుండి స్రవించిన చీమూ–నెత్తురూ మడుగు కట్టి, మురిగి, మురికి వాసన కొట్టే వేశ్యలవాడ ఈ మొహందీ ! ఎప్పుడో ఒకప్పుడు కలియుగాంతంలో ఈ సృష్టి సర్వం నశించి పోయినా ఈ మొహందీ మాత్రం చంద్రునిలో మచ్చలా పాపపు గుర్తుగా మెరుస్తూనే వుంటుంది.

అటువంటి మొహందీలోకి అడుగు పెట్టగానే ఆనంద్ శరీరం ఒక్కసారిగా గగుర్పొడిచింది. కట్టడాలపై అంతస్తుల కిటికీల లోంచి వెలుగు చారలు రోడ్డుమీద పడుతున్నాయి. ఒక యింటి ముందు రిక్షా నిలబెట్టి, ఆనంద్‌ని రిక్షాలోనే వుండమని రిక్షావాడు లోపలికి వెళ్ళాడు ఆనంద్ ఆ యింటిని పరిశీలనగా చూశాడు. ఆ వీధంతటికీ అదే చాలా చిన్న యిల్లు, బయట మాత్రం నీటుగా అమర్చిన పూలకుండీల లోంచి మత్తైన సువాసనలు వీస్తున్నాయి. పదినిమిషాలలో తిరిగివచ్చి "మీ పంటపడింది. లోపలికెళ్ళండి !'' అన్నాడు రిక్షావాడు.

నరక ద్వారాలు తెరుచుకుంటే లోనికి అడుగుపెట్టే పాపాత్ముడి అంతరాత్మలా తడబడుతూ లోనికి అడుగు పెట్టాడు ఆనంద్. అది ఒకే ఒక్క చిన్నగది ఆ గదిలో బ్లూ కలర్ బల్బు వెలుగుతూంది. చుట్టూ మల్లెదండలతో అలంకరింపబడ్డ మంచం మీదనే ఆమె కూర్చుని వుంది. ఒక్కసారిగా ఆనంద్ కళ్ళు చెదిరాయి. రత్న కంబళి విదిలిస్తే, అందులో నుండి జిగేల్‌మని మెరుపుతీగెలా సీజర్ కళ్ళుముందు మెరిసిన "క్లియోపాత్రా'' గుర్తుకొచ్చింది. అజంతా చిత్రంలా చలనం లేకుండా కూర్చున్న ఆమెలో "ఆమ్రపాలీ'' జగదేక సౌందర్యం స్ఫురించింది కొన్ని కోట్లు ఖరీదుచేసే, 'కోహినూర్ డైమండ్'లా మెరిసిపడే ఆమె శరీరపు ఛాయ ఏ దేవతో



పరిభ్రమణం

యిచ్చిన వరంలా వుంది. ఎర్రని క్రేప్ సిల్క్ చీర, అదేరంగు జాకెట్ లోంచి ఆమె అవయవాల వంపు సొంపులు, తీర్చిదిద్ది నట్టుగా కనబడుతున్నాయి. ఆనంద్ ఆమె వంక అలా రెప్ప వాల్చకుండా తన్మయంగా చూస్తూ అలా అక్కడే కొన్ని క్షణాలు నిలబడిపోయాడు. అంతవరకూ ఎటో శూన్యంలోకి చూసిన ఆమె తలెత్తి అతని వంక అదోలా చూసింది

"అక్కడే నిలబడి పోయారేం?" అని అడిగింది మెల్లగా.

అంతవరకూ ఏదో పరధ్యాన్నంగా వున్న ఆనంద్ ఆ పిలుపుతో ఉలిక్కిపడి మేల్కొన్నాడు. మెల్లగా అడుగులు వేస్తూ ఆమెని సమీపించాడు.

"కూర్చోండి."

అతను అటూ—ఇటూ చూశాడు. ప్రక్కన మరో కుర్చీకానీ, మరేమీకానీ లేవు కొద్దిగా సంకోచించాడు.

"ఫరవాలేదు- ఇక్కడ కూర్చోండి" అని తన ప్రక్కనే చోటు చూపించింది ఆమె. ఆనంద్ కూర్చున్నాడు.

"మీరిలాంటి చోటుకి రావటం యిదే మొదటిసారి అనుకుంటాను."

"అవును "

"మిమల్ని చూస్తే నాకు జాలేస్తోంది."

ఆనంద్ మౌనంగా ఆమెవంకే చూస్తున్నాడు.

"ఈ యమ కూపంలో అడుగు పెడితే మీరు కూరుకుపోతారు. ఆనవాళ్ళు కూడా కనిపించనంత అడుక్కి దిగజారిపోతారు. సర్వ నాశనమైపోతారు దయచేసి వెళ్ళిపోండి " ఆమె బిగ్గరగా అరిచింది. ఒక్కసారి పెల్లుబికే దుఃఖాన్ని అదుపులో పెట్టుకోలేక వెక్కి వెక్కి ఏడుస్తూ ముఖాన్ని చేతుల్లో దాచుకుంది.

"ఏమండి" కంగారుగా ఆమెవంక చూశాడు ఆనంద్.

"నా పేరు పార్వతి."

"పార్వతీ "

"అవును. ఈ సమాజం నన్ను మోసం చేసింది. నిర్దాక్షిణ్యంగా రెక్కపట్టి నన్ని పాప పంకిలంలోకి విసిరివేసింది. ఇందులో పడి కొట్టుకుపోతున్నాను. ఎవరూ చెయ్యందించి నన్ను బయటికితియ్యరు. వీళ్ళంతా మనుషులు కారు. రాక్షసులు."

పార్వతి కళ్ళనుండి స్రవించే కన్నీటి బిందువులు జలజలా రాలాయి. కొన్ని క్షణాలు ఇద్దరి మధ్యా మౌనం. నిశ్శబ్దాన్ని భంగ పరుస్తూ—

"పార్వతీ!" అని మృదువుగా ఆమె భుజంమీద చెయ్యివేసి పిలిచాడు.

"ఊఁ"

"నీకీ జీవితం యిష్టం లేదా?"

"ఊహు"

"నాతో వస్తావా?"

"ఎందుకూ?"

"నా స్వార్థానికి కాదు- నీ బతుకు బాగుచెయ్యటానికి "

"ఏం చేస్తారు?"

"సభ్య సమాజంలో నీకో స్థానం కల్పిస్తాను నీ కాళ్ళమీద నువ్వు గౌరవంగా బ్రతకగలిగేలా చేస్తాను."

"సందేహించకు పార్వతీ!" అన్నాడు ఆనంద్

"సరే" అంది పార్వతి.

సంతాన విహీనుడు

చుట్టపక్కాల బావులో
సంతానం లేని ధనికుడు
వయసులో వున్న వితంతువు,
భర్తను విడిచిన ఏవయువతి

కోపం

ధనవంతుని కోపం దారుణ తాపం
మనిషి నధి మసి చేయవచ్చు.
ధన హీనుని కోపం కనిపించని శాపం
మనిషి కుదుగునే మసి చేయవచ్చు.

సిటీ బస్సు

మదరాసు, మధుర కావచ్చు
మరి యే నూరైనా కావచ్చు
రావలసిన వేళకు వసే
ఎలా అవుతుందది సిటీబస్సు ?

బోధకుడు

అ ఆలు దిద బెట్టినా
ఆముక్తను వివరించినా !
బోధకుని కర్తవ్యం
తెలియజెప్పడం !

— చల్లా రాధాకృష్ణశర్మ

కాల చక్రంలో మరి కొన్నేళ్ళు గడిచాయి. పార్వతి జయించింది. అయితే ఆనంద్ మాత్రం ఓడిపోయాడు. పార్వతిని ఏదో సంస్కరిద్దామనుకొన్న అతనికి అపజయమే మిగిలింది పార్వతి చదువుకొంది ఆనంద్ ఆమెని మెడికల్ కాలేజీలో చేర్పించాడు. ఆ తర్వాత హాస్పిటలో హౌస్ సర్జన్‌గా చేరింది. ఆమె జీవితం సాఫీగా సాగిపోతున్నందుకూ, ఆమె జీవితానికి తనే నిర్మాత అయినందుకూ సంతోషించాడు ఆనంద్ కాని ఆ సంతోషం ఎన్నాళ్ళో నిలవలేదు అతనికి ఒకానొకరోజు జరిగిన సంఘటన.. యింకా ఆ సంఘటన అతని స్మృతిపథంలో మెదులుతూనే వుంది.

హాస్పిటలో పేరుపడ్డ డాక్టర్ రవీంద్ర, అతని కౌగిట్లో కులుకుతున్న పార్వతి... ఒక్కసారిగా ఆ దృశ్యం కంటబడ్డ ఆనంద్‌కి తను నిలబడ్డ భూమి బద్దలై తనని మింగుతున్నట్టుగా అనిపించింది. కళ్ళవెంట, అప్రయత్నంగా తను ఎంత ఆపుకోవాలని ప్రయత్నించినా కన్నీళ్ళు జలజలా రాలాయి. వెంటనే పార్వతిని పిలిచి అడగాలని అంతరాత్మ ముందు కురికింది కాని అడిగితే ఏమం టుంది పార్వతి? ఓ వేళ తన మాటకి విలు వివ్వకపోతే?... అయినా పార్వతి తనమాట కెందుకు విలువివ్వాలి? తను పార్వతికి చేసింది ఏమిటి? ఆమెని శాసించే హక్కు తన కెక్కడుంది? తనెవరు? పార్వతి ఎవరు? ఎవరికి ఎవరూ ఏమీ కాని ఈ విశాల ప్రపంచంలో ఎక్కడో ఒక స్పాట్ దగ్గర కలుసు కున్నారు. ఆ తరువాత విడిపోయే సమయ మొచ్చింది విడిపోయారు- అంతే!

"పార్వతిని తను ప్రేమిస్తున్నానా?" అని తనను తానే ప్రశ్నించుకున్నాడు ఆనంద్.

"లేదు" అంది అంతరాత్మ.

"అయితే ఆమెకోసం తనెందుకు బాధ పడాలి ?"

"అనవసరం !" అనిపించింది ఆనంద్‌కి— అంతే...!

ఆ తర్వాత మరికొన్నాళ్ళకి పార్వతీ రవీంద్రలు ఎటో వెళ్ళిపోయారని తెలిసింది. బరువుగా అదోలా నిట్టూర్చాడు ఆనంద్. ఆ నాటి నుంచీ... అతను ఆలోచిస్తున్నాడు. అతను అనబడే ఆనంద్ అలా ఆలోచిస్తూనే వుంటాడు... ...

వంటలు



వెన్నెల కేకు

కావలసిన వస్తువులు : శనగపిండి — 1 కప్పు, మైదాపిండి—1 కప్పు, చక్కెర— 4 కప్పులు, డాల్డా — 100 గ్రాములు, యాలకులు, జీడిపప్పు — కొంచెం.

తయారుచేయు విధానము : మైదాపిండి, శనగపిండి వేరువేరుగా జల్లెడ పట్టుకొనవలెను. బాణలిలో డాల్డాపోసి శనగపిండిని, మైదాపిండిని వేరువేరుగా దోరగా వేయించుకొనవలెను. ఒక స్టీలు గిన్నెలో చక్కెర పోసి కొద్దిగా నీరుపోసి పాకము పట్టవలెను. పాకమును దించి క్రింద పెట్టుకొని, యాలకులు పొడిచేసి, జీడిపప్పు ముక్కలు చేసి పాకములో వేయవలెను. తరువాత శనగపిండి, మైదాపిండి పాకములో పోసి బాగా కలియపెట్టవలెను. ఒక పళ్లెములో కొంచెము డాల్డా పూసి అందులో ఈ పిండిని గుమ్మరించవలెను. కొంచెము చల్లారిన తరువాత మనకు కావలసిన సైజుల్లో కోసుకొనవచ్చును కేకులుగా ! తినడానికి రుచిగా వుంటాయి. వారం రోజులు నిలువ ఉండును.

— ఎస్. లక్ష్మీబాయి

సేమ శెనగ బోండా

కావలసిన వస్తువులు : వేయించిన వేరుశెనగపప్పు ఒక కప్పు, జీడిపప్పు అరకప్పు, రొట్టెముక్కలు ఒకటిన్నర కప్పు, పాలు అరకప్పు, ఉల్లిపాయ ఒకటి, పచ్చిమిరప కాయలు మూడు, చిన్న అల్లంముక్క, కరివేపాకు, తగినంత ఉప్పు, నూనె.

తయారుచేయు విధము : మొదట వేరు శెనగపప్పు, జీడిపప్పు, రొట్టెముక్కలు, ఉల్లిపాయముక్కలు, అల్లంముక్క రోట్లో వేసి బాగా మెత్తగా అయ్యేటట్లు రుబ్బాలి. దానిలో సన్నగా తరిగిన పచ్చిమిరపకాయలు, కరివేపాకు వేయాలి. తర్వాత పాలు పోసి బాగా కలియపెట్టాలి. చివరగా ఉప్పు వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని మరిగే నూనెలో బోండాల వలె వత్తివేయాలి. బాగా ఎర్రగా వేగాక తీసేయాలి. ఈ బోండాలు వేడిమీదైనా, చల్లారినా కూడా చాలా బావుంటాయి.

— గార్ల సరస్వతి

చామచుట్టలు

కావలసిన వస్తువులు : లేత చామ ఆకులు 10, ఒక కప్పు ఛాయ పెసరపప్పు, 2 పెద్ద వుల్లిపాయలు, 6 పచ్చిమిర్చి, 4 ఎండు మిరపకాయలు, 1 చిప్ప పచ్చికొబ్బరి కోరు, తగినంత నూనె, ఉప్పు.

చేసేవిధము : పెసరపప్పు బాగుచేసి నానేసి పెసరట్లకు మాదిరి మిర్చి ఉప్పు వేసి రుబ్బాలి. చామ ఆకులు కడిగి తుడిచి మామూలు వయిపు రుబ్బిన ముద్ద ఆకంతా పల్చగారాసి పొడుగ్గా చాపలాగా చుట్టాలి ఇట్లాగే ఆకులన్ని చుట్టాలి. వీటిని ఇడ్లీ స్టాండు మీద పెట్టి కుక్కరులో ఆవిరి మీద వెయిట్ పెట్టకుండా 10, 15 నిముషాలు వుడికించాలి. వుడికింతర్వాత వీటిని 1 అంగుళం ముక్కలుగా కోయాలి. ఇప్పుడు వుల్లిపాయ, ఎండుమిర్చి, కొద్దిగా వుప్పు కలిపి మెత్తగా నూరి బాణలిలో నూనె వేసి 5 నిముషాలు వేయించి కట్‌చేసిన చామ ముక్కలు కూడా వేసి మరికొంతసేపు లేత ఎరుపురంగు వచ్చేవరకు సన్నటి సెగమీద వేయించాలి. తర్వాత తురిమిన కొబ్బరికోరు కూడా వేసి ఇంకాసేపు పొయ్యిమీద వుంచి తీసి వేరే గిన్నెలోకి తీసుకోవాలి. ఇది అన్నంలోకి బాగుంటుంది.


— యం. పి. రాణి

వాంగీ బాత్

కావలసిన వస్తువులు : రవ్వ 3 కప్పులు, వంకాయలు (పెద్దవి) రెండు, టమాటాలు మూడు, పచ్చిమిరపకాయలు, జీడిపప్పు, డాల్డా లేక నూనె నాలుగు టేబిల్‌స్పూన్లు.


తయారుచేయు విధానము : రవ్వను శుభ్రముగా జల్లించి, వేయించి వుంచవలెను. —తరువాత డాల్డా లేక నూనెతో పోపు (తిరగమాత) పెట్టవలెను. మనము తీసుకున్న రవ్వకు మూడింతలు నీరుపోసి, సరిపడా పసుపు వేసి, తగినంత ఉప్పుతో తరిగిపెట్టుకున్న వంకాయ ముక్కలను, టమాటాలను, పచ్చిమిరప కాయలను వేసి, నీరు బాగా మరుగునపుడు రవ్వను వేస్తూ కలియబెట్టవలయును కొద్దినిమిషాల తరువాత దించి వేసి, వేడిగా తింటే రుచిగా వుంటుంది.

— డి. పద్మాకృష్ణ



కడుపునింపిన బేరం

'మిత్ర'



ఆఫీసు "పీక్ అవర్స్" లో వుండగా—

"నమస్కారం సార్" అన్న మాటలు వినిపించాయి.

వ్రాస్తున్న ఫైలు లోంచి తల పైకెత్తి చూసాను.

ఓ యువకుడు వినయంగా నిలబడి వున్నాడు.

చిరునవ్వుతో తల ఆడించాను.

"ముకుందంగారు పంపించారు" అంటూ చేతిలో వున్న ఫైలు లాంటిది తెరిచి అందు లోంచి ఓ కవరు తీసి నాకు అందించాడు.

కవరు మీద నా అడ్రసు వ్రాసి వుంది.

ఆఫీసు పని మీద రోజూ అనేక మంది వస్తూ వుంటారు. కవరు చించి లోపలి లెటరు తీసి చదవసాగాను.

'ఈ వుత్తరం తెచ్చిన వ్యక్తి మా బంధు వర్గంలోని వాడు. అతను ఉద్యోగం కొరకు ప్రయత్నిస్తున్నాడు, నీకు వీలు అయినంత సహాయం చేయగలవు" అన్నది అందులోని సారాంశం.

ముకుందం నా బాల్య మిత్రుడు.

దాదాపు ఇరవై ఏళ్ల క్రితం హైస్కూలులో కలిసి చదువుకున్నాము. హైస్కూలు చదువు అయిపోయిం తరువాత అతను వున్న వూళ్లోనే స్వంత ఆస్తి చూసుకో సాగాడు. ఇక నేను మాత్రం తిండికి కూడా గడిచే ఆధారం లేక పొట్ట చేత పట్టుకుని, అనేక వూళ్లు తిరిగాను.

జీవితంలో కిందపడి మీద పడి చివరికి ఈనాడు హైదరాబాదులో స్థిరపడ్డాను.

అయితే ఈ మధ్య కాలంలో ఎక్కువగా ముకుందం గురించి తెలిసింది లేకపోయినా, కిందటి సంవత్సరం విజయవాడ బస్సు స్టాండులో అనుకోకుండా కలిసాడు.

యోగ క్షేమాలు అయిం తరువాత అతని బలవంతంపై వాళ్ల వూరు వెళ్లటం జరిగింది.

ముకుందం విపరీతంగా ఆస్తి సంపాదించాడు.

చెరుకు తోటలు, పసుపు పొలాలు, కోళ్లఫారం, ఓ మాదిరి డైరీ ఫారం— ఇవన్నీ చాలవన్నట్టు ఊళ్లో పంచాయితీ ప్రెసిడెంటు పదవి, సహకార పరపతి బ్యాంకుకి శక్రటరీ.

అంతా చూసి నేను కొయ్యబారిపోయాను.

అప్పట్లో స్కూలు చదువులో ముకుందం మహా డల్‌గా వుండేవాడు. కాని

సామాన్యమైన చదువుతో వున్న వూళ్లో అంత ఆస్తి సంపాదించటం తేలిక కాదు.

అయితే అంత పలుకుబడి, ఆస్తి కల ముకుందం ఈ వ్యక్తికి తనున్న పరిధిలో వుద్యోగం చూపెట్టలేక పోయాడా ? ఏమో !

ఏది ఏమైనా—బాల్యస్నేహితుడు మొగటి సారిగా కోరిన కోరిక తీర్చటం నా బాధ్యత అనిపించింది. అందునా నా కున్న అధికారాలకి అదొక కష్టమైన పని కాదు.

"నీ పేరు ఏమిటి బాబూ" అన్నాను.

"రాజు"

"రాజూ ! ఇప్పుడు నేను చాలా బిజీగా వున్నాను, సాయంత్రం ఆరుగంటలకు మా ఇంటికి వస్తే నీ గురించి ఆలోచిస్తాను" అని మా ఇంటి అడ్రెసు వ్రాసి ఇచ్చాను.

*　　*　　*

సరిగ్గా సాయంత్రం ఆరుగంటలకు రాజు మా ఇంటికి వచ్చాడు.

ఉదయం ఆఫీసులో గమనించలేదు కానీ, మనిషి పుష్టిగా, ఆరోగ్యంగా వున్నాడు. అంతకంటె ఎక్కువగా, నీటుగా డ్రస్ చేసుకున్నాడు. మొహంలో చిరునవ్వు, యువకులలో వుండే సహజమైన వుత్సాహం, ఆత్మవిశ్వాసంతో ముచ్చటగా వున్నాడు.

కానీ నిరుద్యోగిలో వుండే నిరాశ, నిస్పృహలు కనపడలేదు.

"అన్నట్లు నువ్వు ఎంతవరకు చదివావు" అన్నాను అతనివంక అభిమానంగా చూస్తూ.

ఎంతైనా అతను ముకుందం పంపిన వ్యక్తి కదా.

"బి. యస్. సి. పాసు అయ్యాను."

బి. ఎస్. సి. చదివిన అభ్యర్థికి తగిన ఉద్యోగం మా ఆఫీసులో రడీగా లేదు.

"చూడు రాజూ! నీ యోగ్యతలకు సరిపడిన వుద్యోగం ఈ క్షణంలో కాళీగాలేదు. కొన్నాళ్ళు నువ్వు వెయిట్ చెయ్యాల్సి వుంటుంది" అన్నాను సాధ్యమైనంత సానునయంగా.

వుద్యోగం కోసం ఎన్నో ఆశలు పెట్టుకుని వచ్చినందుకు ఇంకా కొన్నాళ్ళు వెయిట్ చెయ్యమంటే ఎంత నిరాశ పడతాడో ! అని సంకోచించాను.

కానీ-

"ఎన్నాళ్లుండమన్నా వుంటాను సార్. వుద్యోగం దొరికేవరకూ ఇంటికి వెళ్ళవద్దు అని నిర్ణయించుకున్నాను" అన్నాడు దృఢ నిశ్చయంగా.

వుద్యోగం దొరికే వరకూ మా ఇంటిలో వుంటానంటాడేమోనని సందేహించాను. అంత వసతి సౌకర్యం లేదు

"అసలు నువ్వు ఎక్కడ దిగావు" అన్నాను, ఏ బంధువుల ఇంటిలోనో దిగి వుంటాడని వూహిస్తూ.

"నాంపల్లిలో హోటల్ "సరస"లో దిగి రెండు రోజులు అయింది" అన్నాడు కాజువల్‌గా.

ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాను

వుద్యోగం కోసం వచ్చి హోటలులో దిగటమేమిటి?

అంత డబ్బు వుందా?

ఉంటే ఈ ఉద్యోగ మెందుకు?

నా మనసులో ఎన్నో సందేహాలు కలిగాయి.

"రాజూ నీకు ముకుందంగారు ఎలా తెలుసు ?"

"వారిదీ మాదీ ఒకే వూరు సార్" అన్నాడు రాజు

అదొక్కటే కారణం కాకపోవచ్చు. ఎందుకంటే— రాజుతోపాటు ఆ వూరిలో యింకా ఎంతోమంది నిరుద్యోగులుండి వుంటారు. వారందరిలో రాజునే నా వద్దకు పంపాడంటే ముకుందం ఆంతర్యంలో ఏదో వుందని పించింది.

"ముకుందంగారు మీ గ్రామ సహకార బ్యాంకుకి సెక్రటరీ కదా. ఆయన నీకు ఆ వూళ్ళోనే వుద్యోగం చూపించలేకపోయారా" అన్నా. కూపీ లాగుతూ

"ఆ వూళ్లో వుద్యోగం చేయాలనుకుంటే ముకుందంగారే అవుసరం లేదు మా నాన్న గారు కూడా వుద్యోగం యిప్పించగలరు" అన్నాడు కొంచెం పౌరుషంగా.

అతని వింత ధోరణి నాకూ అర్థంకాలేదు.

"ఎలా ?"

"ముకుందంగారు బ్యాంకుకి సెక్రటరీ అయితే, మా నాన్నగారు అదే బ్యాంకుకి ప్రెసిడెంటు "

"మరింకే.!"

"కానీ పల్లెటూరిలో చేసే వుద్యోగంలో ప్రెస్టేజ్ ఏముంటుంది సార్" అన్నాడు రాజు అదోలా ముఖం పెట్టి.

ఉద్యోగం చేయటం బతుకు తెరువుకోసం కానీ, ప్రెస్టేజీ కోసమా?

ఆకలితో అలమటించే వాడికి, బతుకు తెరువు దొరక్క జీవితం అనే సముద్రంలో కొట్టుకుపోయేవాడికి "ప్రెస్టేజి" అంటే ఏమిటో గుర్తుకు రాదు రాకూడదు

కానీ ఇతను ప్రెస్టేజ్ కోసం పాకులాడుతున్నాడంటే తిండి బట్టకు లోటులేని వాడు అయి వుండాలి


"అయితే మీరు అన్నదమ్ములు ఎంత మంది?"

"ఇద్దరం."

"నువ్వు పెద్దవాడివా?"

"కాదు రెండవ వాడిని "


"మీ అన్నయ్య ఏం చేస్తున్నాడు?"



డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్.

వివాహము చేయుటకు వేయ నవసరము లేదు. హస్త ప్రయోగం, నరముల బల హీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.
పోస్టు ద్వారా చికిత్స కలదు.
రావూస్ క్లినిక్,
పి. బి. రోడ్, తెనాలి,
ఫోన్ : 700, 1010.





కడుపు నిండిన బేరం

"వుయ్యూరులో బియ్యం వ్యాపారం చేస్తాడు"

"అతనికి పెళ్లి అయిందా?"

"అయ్యింది. మాకో అక్క వుంది; ఆవిడ పెళ్లి కూడా అయిపోయింది."

"మీకు వూళ్లో ఆస్తిపాస్తు లున్నాయా ?"

"పెద్దగా లేవు"

"ఏ మాత్రం వుంది ?"

"అయిదెకరాల పొలం వుంది"

అంటె కనీసం లక్ష రూపాయల స్థిరాస్తి: ఇతనికి కనీసం యాభైవేల రూపాయల వాటా వస్తుంది. అది కాక ఇంకా ఎంత ఆదాయం వుందో!

"మరి అంత పొలం, ఆస్తి వుండి, ఇలా వుద్యోగం కోసం పాకులాడటం ఎందుకు, వున్న వూళ్లో స్వంత ఆస్తి చూసుకో వచ్చుగా ?"

"కానీ నాకు ఇష్టంలేదు."

"కారణం ?"

"చదువు రాని వాళ్లు మా పొలంలో కూలీలుగా పని చేస్తున్నారు. అయితే ఇంత చదువు చదివి అదే పొలంలో వాళ్లతో పాటు నేను దిగితే నాకు, వాళ్లకి తేడా ఏముంది సార్."

"ఎందుకు లేదు. వాళ్లు పని వాళ్లు. నువ్వు యజమానివి. వాళ్లు కూలీలు. నువ్వు భూ కామందువి."

"ఎంత అయినా చెప్పండి సార్. పై వూళ్లో "క్లాస్"గా వుద్యోగం చేయటంలో గల హోదా — వున్న వూళ్లో రమ్మంటె రాదు."

అతనికి గల జబ్బు ఏమిటో నెమ్మదిగా నాకు బోధపడ సాగింది.

"అయితే నీకు వుద్యోగం వేయించినా ఆ జీతం డబ్బులు ఇంత పెద్ద నగరంలో చాలక పోవచ్చు" అన్నాను అతడ్ని నిరుత్సాహ పరుస్తూ.

"జీతం చాలకపోతే ఇంటి నుండి డబ్బు తెప్పించుకుంటాను" అన్నాడు రాజు తేలికగా, అదొక సమస్య కాదన్నట్టుగా.

నేటి యువతరంలో వుద్యోగం పట్ల పెరుగుతున్న ఈ మోజు చూసిన తరువాత, ఈ దేశంలో నిరుద్యోగ సమస్యకి పరిష్కారం లేదనిపించింది.

జపాన్ స్త్రీలపై పాశ్చాత్య నాగరికత ప్రభావం !

ఎక్కువ మంది జపాను స్త్రీలు వంటింటి చెరనుండి బయట పడి సమాజంలో చురుకుగా పాల్గొంటున్నట్లు జపనీస్ ఇకనామిక్ ప్లానింగ్ ఏజన్సీ వారు ఒక శ్వేతపత్రంలో తెలియ చేశారు. వీరి ఆర్థిక పరిస్థితులు లేదా ఉన్నత విద్య దీనికి కారణం కావచ్చు. ఎక్కువమంది స్త్రీలు పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేస్తున్నారు. పురుషులు కూడా ఇంటి బాధ్యతలను పంచుకో వలసిన ఆవశ్యకతను గుర్తిస్తున్నారు. మొత్తంమీద జపాను నాగరికత పాశ్చాత్య నాగరికతకు చేరువవుతున్నది.

వున్నవాడు కూడా వుద్యోగం కోసం ఎగబడితే లేనివాడు ఏమైపోవాలి?

ఆర్థిక స్థిరత్వం కలిగి, ఇంత తింటూ పదిమందికి ఇంత పెట్టగల స్థితిలో వున్న వాళ్లు కూడా ఈ రోజుల్లో వుద్యోగాలు కోసం ఆరాట పడితే పూటకి గతిలేక, దుర్భర దారిద్ర్యంలో ఆకలి చావులు చస్తున్న వేల కుటుంబాలకు మార్గం చూపేదెవరు ?

వున్న వాడికి వుద్యోగం కల్పించటం లేని వాడి కడుపు కొట్టటమే అవుతుంది.

అన్నీ వున్నవాడు వచ్చే జీతం విలాసాలకు, వినోదం కోసం వెచ్చించి, దేశంలో ద్రవ్యోల్బణం పెరగటానికి ఒక కారణం అవుతుంటే— అదే సమయంలో మరో నిరుద్యోగికి జీవనాధారం దొరికే అవకాశం లేకుండా పోతూంది.

స్వతంత్రంగా బ్రతక గలిగిన వాడు వుద్యోగాల కోసం ఎగబడకుండా తన కాళ్ల మీద తను నిలబడి దేశంలో గల తోటి నిరుద్యోగులకి ఇంత ఆసరా చూపించాలి.

ఏ ఆధారం లేనివాడికి వుద్యోగం ఎలాగూ తప్పదు మరి.

అయితే ఇదంతా నేటి యువకులు ఎంత వరకు గ్రహిస్తున్నారు ? గ్రహించని వారికి చెపితే తెలుస్తుందా ?

"అందాక ఎందుకు ? ఈ రాజుకి నేను నచ్చ చెప్పగలనా" అన్న సందేహం వచ్చింది

అసలు రాజు లాంటి వాళ్లు దేశంలో ఇంకా ఎంత మంది వున్నారో—?

కడుపు నిండిన బేరం

ఆలోచించగా రాజుకి వుద్యోగం వేయించ టంలో ఔచిత్యం లేదనిపించసాగింది.

అతని బదులు మరో పేదవాడికి దారి చూపితే అతనిమీద ఆధారపడిన ఓ కుటుంబం దరిచేరుతుంది.

అయితే రాజుకి వుద్యోగం వేయించక పోవటంతో నా బాధ్యత తీరిపోదు. నేను కాకపోతే మరొకరిని ఆశ్రయించి వుద్యోగం సంపాదించ వచ్చు.

కాబట్టి అసలు అతనిలో గల ఈ ధోరణి మార్చాలి.

అందుకు నోటి మాటలు పని చెయ్యవు.

ఓ పథకం తయారు చెయ్యాలి— అని నిర్ణయించుకున్నాను.

"రాజూ! రెండు రోజులు తరువాత కనపడు — నీకు తప్పకుండా వుద్యోగం వేయిస్తాను'' అన్నాను.

అతను సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు.

* * *

రెండు రోజులలో రాజుకి మా కంపెనీలో దిన భత్యం మీద "రోజు కూలీ" వుద్యోగం వేయించాను. కావాలనుకుంటే అంతకంటె మంచి వుద్యోగం వేయించగలను.

అదే "రోజు కూలీ" పనిలో రాజుతో సమానంగా చదివిన వాళ్ళు, ఇంకా పై చదువు చదివిన వారు కూడా వున్నారు.

అయితే వీళ్ళందరి పనిపై అజమాయిషీ చేసే వ్యక్తి మాత్రం నిరక్షరాస్యుడు.

నిరుద్యోగ సమస్యలో చిక్కుకుపోయి; బ్రతుకు తెరువు కానరాక తన కోసం కాకపోయినా, తన మీద ఆధారపడిన వారి కోసం, ఇంత సంపాదించ వలసిన అగత్యం ఏర్పడగా, మిగిలిన వారంతా ఆ "రోజుకూలీ" వుద్యోగం మహా ప్రసాదంగా స్వీకరించి, నిర్విరామంగా రోజులు దొర్లించుకు పోతుండగా, రాజు మాత్రం ఆ పరిస్థితులలో ఇమడలేక పోయాడు.

వారం రోజులకే రాజుకి వుద్యోగం మీద గల మోజు తీరిపోయింది.

"సార్! ఇక్కడ ఈ వుద్యోగం కంటె, మా వూళ్ళో పొలం పని చేసుకోవటం మెరుగు. వస్తాను సార్'' అంటూ రాజు సెలవు తీసుకున్నాడు.


కథ-స్క్రీన్‌ప్లే దాసరి నారాయణరావు
దర్శకత్వం దుర్గా నాగేశ్వరరావు
మణియన్ ఫిలింస్
సీతాలు
కలర్
నిర్మాతలు: మణియన్, విద్వాన్ లక్ష్మణన్

లిటిల్ బడ్స్ కాన్వెంట్ [ఇంగ్లీషు మీడియం]
సత్యనారాయణపురం, విజయవాడ-11
ఉత్తమ శిక్షణకు, ఉన్నత విద్యకు మీ పిల్లలను చేర్పించండి. అనుభవజ్ఞులైన ఆంగ్లో ఇండియన్ ఉపాధ్యాయినులచే అత్యుత్తమ శిక్షణ ఇవ్వబడును. LKG. నుండి 7వ తరగతివరకు ఆయాలు మరియు రిక్షా సౌకర్యములు కలవు. మేథమేటిక్స్ బోధించుటకు B.Sc. లేక B.Ed. ఉపాధ్యాయినులు కావలెను.
సెక్రటరి, M. సత్యనారాయణ, B.Sc.

ఉత్తమ బహుమతి
వివాహాది శుభకార్యాలకు, బహుమతి ఇచ్చేందుకు రుచికరమైన వంటకాలకు ప్రసిద్ధి చెందిన పుస్తకం
శ్రీమతి మాలతీ చందూర్
వంటలు - పిండి వంటలు రు. 20-00
అన్ని పుస్తకాల షాపులలోను దొరుకుతుంది లేదా ఒక రూపాయి తగ్గించి M.O. పంపినవారికి ఆ రూపాయికి V.P.P. పెట్టి పంపుతాము.
క్వాలిటీ పబ్లిషర్స్, రామమందిరంవీధి, విజయవాడ-2.

మీరు నిత్యం ప్రేమించే సువాసన
లావణ్యా


బ్యూటీ టాల్కమ్ పౌడర్
SUVARNA
HIRUSAH ENTERPRISES
KANCHIPURAM-631 501

అవీ... ఇవీ... అన్నీ...

సూర్యనమస్కారములు

యోగాసనములు. రచన: ఆచార్య కొలిపాక ఆది నారాయణ శర్మ (ప్రకృతి శర్మ). 65 పేజీలు గల ఈ పుస్తకంలో ఆరోగ్య సాధకములైన సూర్య నమస్కారములు, ఆదిత్య హృదయం, యోగాసనములు అభ్యాసము చేసే విధానం బొమ్మలతో సహా వివరింపబడింది. వెల మూడు రూపాయలు. ప్రతులకు: శ్రీ కె. కృష్ణ ప్రసాద్, ప్రకృతి కార్యాలయ ట్రస్టు, కాటూరివారి వీధి, విజయవాడ—520001.

త్వరలో ప్రారంభం!
కొత్త సీరియల్

దాంపత్య సంగీతం

రచన

శ్రీమతి కల్యాణీ సోమరాజ్

తెలుగు కిర్వేలు

1982 మార్చి 20—21 తేదీలలో హైదరాబాదులో జరిగిన ఆంధ్రప్రదేశ్ ముస్లిం తెలుగు రచయితల సమేశనం సందర్భంగా వెలువరించిన ఈ ప్రత్యేక సంచికలో ప్రముఖ ముస్లిం తెలుగు రచయితల చక్కని రచన లనేకం ఉన్నాయి. ప్రముఖుల సందేశాలని, సమావేశాల సందర్భంగా తీసిన ఛాయా చిత్రాలని కార్య నిర్వాహక వర్గ సభ్యుల ఫోటోలని యిందులో పొందుపరిచారు. డా. కె. గోపాలకృష్ణరావు, డా.ఇరివెంటి కృష్ణమూర్తి సంపాదకులుగా, శ్రీ జవాద్ హుసేన్ సహ సంపాదకులుగా ఉన్న ఈ ప్రత్యేక సంచికకి ముఖ చిత్ర రచన శ్రీ శీలా వీర్రాజు.

శ్రీ రామ నామ మహిమ

శ్రీరామరక్ష స్తోత్ర సహితము. 20 పేజీలు. వెల : అమూల్యం. ప్రతులకు: శ్రీ పురాణపండ రాధాకృష్ణమూర్తి, ఆధ్యాత్మ ప్రచారక సంఘము, జయశ్రీ టాకీస్‌రోడ్డు, రాజమండ్రి.

సాహిత్యావలోకనం

సాహిత్య వ్యాస సంపుటి. రచన: శ్రీ పేర్వారం జగన్నాథం. 132 పేజీలు. వెల: 15 రూ.లు. ప్రతులకు: ఆంధ్ర సారస్వత పరిషత్తు, బొగ్గులకుంట, తిలక్‌రోడ్డు, హైదరాబాదు లేదా శ్రీమతి ద్వారం అమృతాబాయి 1/705 5—1—సి మిథిలానగర్, హనుమకొండ, వరంగల్లు.

వాసుదేవమూర్తి

నవల. రచన: శ్రీ బి. ఎల్. సత్యనారాయణ శాస్త్రి. 238 పేజీలు. వెల: 14 రూపాయలు. ప్రతులకు: శ్రీ దేవి పబ్లికేషన్స్, రామలింగేశ్వర అగ్రహారం, కాకినాడ—533004. ★



చదవండి! వెలువడింది చదివించండి!!
ఆంధ్రుల అభిమాన రచయిత్రి శ్రీమతి హాజరా ఆంధ్రప్రచిత్ర వారపత్రిక సీరియల్ తార 18 రూ.
అపురూపమైన పాత్రలు, అపూర్వమైన సంఘటనలూ, అతిసహజమైన సంభాషణలూ, ఆఖరిపేజీ వరకు ఉత్కంఠతతో ఉక్కిరిబిక్కిరి చేసే విధంగా వ్రాసిన కొత్త నవల.
అన్ని బుక్‌షాపులలో దొరకును. లేదా మాకు వ్రాయండి. పుస్తకం ఖరీదులో 1 రూపాయి తగ్గించి M.O. చేస్తే ఆ రూపాయికే V.P.P. ద్వారా మీకు పంపగలము
వివరాలకు: శ్రీ కవితా పబ్లికేషన్స్ మ్యూజియం రోడు, విజయవాడ-520002.

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

డాక్టర్ అన్నావఝ్ఝుల రామచంద్రన్ :

ఇల్లు కట్టిచూడు, పెళ్లి చేసిచూడు — అనేవి పాత సామెతలు. దేవాలయంకట్టిచూడు, ట్రస్టు పెట్టిచూడు — అనే కొత్త సామెతలను పై సామెతల సరసన చేర్చాలి. దేవాలయం కట్టడం, ట్రస్ట్ (ధర్మనిధి) స్థాపించడం ధనవంతులకు సులభమే. కాని వాటిని నిర్వహించడం చాలకష్టం. ఎన్నో పాత దేవాలయాలు నిత్య పూజలులేక పాడు పడిపోవడం, ఎన్నో ధర్మసంస్థలుసరైన నిర్వాహకులులేక సరిగా నడవకపోవడంచూస్తూనేవున్నాము. నా మిత్రుడు ఇటీవల దమ్మాలపాడు శేషగిరి శర్మ సత్తెనపల్లి తాలూకా దమ్మాలపాడులో భక్తవరుల సహాయ సహకారాలతో ఒక చిన్న ఆంజనేయస్వామి ఆలయం కట్టించాడు. దాని నిత్య పూజాకైంకర్యాలు సమస్య అయింది. పూజారికి కనీసం నెలకు ముప్పయిరూపాయలన్నా వేతనం ఇవ్వాలి గదా! దానికోసం నూట పదారు రూపాయల చందాతో ముప్పై మందిని చేర్చి ఒక ట్రస్టు పెట్టేవేళకు గగనమయింది. ఒక దేవాలయమంటే ఒక విశ్వ విద్యాలయం వంటిది. కనుకనే పూర్వం రాజులు మడులూ, మాన్యాలూ ఇచ్చేవారు. ఎన్ని రాజ్యాలు మారినా ఆ వ్యవస్థ కొనసాగేది. కాని రాజులు తరాజులయారు గదా! ఇక ధర్మ సంస్థల సంగతి గూడచిక్కే. నిర్వాహకులు ధర్మబుద్ధిలేనివారయితే, విల్లులో ఏమివున్నా సరిగ్గా నడవవు. అలాటిఅవకతవకలకు అనాహూతాలకూ అపవాదు పాపట్ల అన్నపూర్ణమ్మ ట్రస్టు. ఒరిస్సా రాష్ట్రంలో హెల్త్ సర్వీసెస్ డైరెక్టరుగాను, జైళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గాను పనిచేసి, ఉద్యోగ విరమణ చేసిన లెఫ్టినెంట్ కర్నల్ పాపట్ల పట్టాభి రామయ్యగారు, తమ ధర్మపత్ని శ్రీమతి పాపట్ల అన్నపూర్ణమ్మగారి పేర ఈ ట్రస్ట్‌ను 1973 లో స్థాపించారు, లక్ష యాభైవేల రూపాయలతో, దీని లక్ష్యం బీదవారు, అర్హత గలవారు అయిన విద్యార్థులకు, ప్రోత్సాహకరంగా విద్యార్థి వేతనాలు ఇవ్వడం, వేద శాస్త్రాలు, లలితకళలు, సంస్కృతం, వైద్య ప్రజారోగ్య విషయాలు అధ్యయనం చేసేవారికీ, పాఠశాలా కళాశాలా విద్యార్థులకు సంవత్సరానికి ఇంత అని సహాయం చేయడమూను. వారి అర్హతలను ట్రస్టీలు (నిధి ధర్మకర్తలు) నిర్ణయిస్తారు. ఈ నిధికి ధర్మకర్తలుగా శ్రీయుతులు గొల్లపూడి వేంకట రామశాస్త్రి (ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి), డాక్టర్ సత్యవాద వెంకటేశ్వరరావు (ఎం. డి. ఫిజిషియన్, హిమాయత్ నగర్), డాక్టర్ అన్నావఝ్ఝల రామచంద్రన్ (నేత్ర వైద్య నిపుణులు, హిమాయత్ నగర్) గారలను లెఫ్టినెంట్ కర్నల్ పాపట్ల పట్టాభి రామయ్య నియమించారు. ఈ నిధికి డాక్టర్ రామచంద్రన్ నిర్వాహకధర్మకర్త (మేనేజింగ్ ట్రస్టీ), సమావేశకర్త (కన్వీనర్). డాక్టర్ రామచంద్రన్ ప్రజాదరం చూరగొన్న, సుప్రసిద్ధ నేత్ర వైద్య నిపుణులు. ఈయన నిర్వహణలో ఈ నిధి ఏటా నలభై మంది విద్యార్థులకు నిధి వల్ల లభించేవడ్డీపదిహేడువేల రూపాయలు సహాయంగా ఇస్తుంది. ఎం. ఎ. విద్యార్థులకు, సాంకేతిక శాస్త్ర విద్యార్థులకు ఏడాదికి 500, బి. ఎ. బి. ఎస్‌సి., మొదలైన పట్టభద్ర తరగతుల వారికి 300, ఇంటర్ మీడియేట్ విద్యార్థులకు 200, హైస్కూలు ద్యార్థులకు వంద ఇస్తుంది. వేదశాస్త్ర సంస్కృత విద్యార్థులకు 500. డాక్టర్ రామచంద్రన్ నిర్వహణలో ఈ నిధి ఎలాటి ఆక్షేపణలకు అవకాశ మివ్వకుండా విధులను నిర్వహిస్తున్నది. డాక్టర్ రామచంద్రన్ 1928 లో మద్రాసులో జన్మించారు. ఆయన తండ్రిగారువెంకటాచలం గారు సుప్రసిద్ధ న్యాయవాదులు, ట్రిప్లికేన్‌అర్బన్ కో ఆపరేటివ్‌సొసైటీ (టి. యు. సి. ఎస్.) స్థాపకులలో ఒకరు. సుప్రసిద్ధ కాంగ్రెస్ వాది స్వాతంత్ర్య సమరయోధుడు, అప్పటి కేంద్ర శాసనసభలో కాంగ్రెస్ పక్ష ఉపనాయకుడు, మహావక్త అయిన శ్రీ సత్యమూర్తికి కుడిభుజమై నవారు. రామచంద్రన్ మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో బి. ఎస్‌సి. డిగ్రీ పుచ్చుకొని, మద్రాసు మెడికల్ కాలేజీలో ఎం.బి.బి. ఎస్. అయ్యారు. పిదప విశాఖలోని ఆంధ్ర మెడికల్ కాలేజీలో నేత్ర వైద్యంలో డిప్లొమా (డి. ఒ.) పొందారు. అనంతరం హైదరాబాద్ లోని ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎం. ఎస్. (మాస్టర్ ఇన్ సర్జరీ) పట్టం పుచ్చుకొన్నారు. సరోజినీ దేవి నేత్ర వైద్యశాలలో పదేళ్లు ఆనరరీ సర్జనుగా పని చేశారు. హైదరాబాదు లయన్స్ క్లబ్బువారి సాధూరాం కంటి ఆస్పత్రి స్థాపకులలో రామచంద్రన్ ఒకరు. హైదరాబాద్ లయన్స్ క్లబ్ అగ్ర సభ్యులలో ఒకరు. హైదరాబాద్ లయన్స్ క్లబ్ దృష్టి సంరక్షక సంఘం (సైట్ కన్సర్వేటివ్ విభాగం) అధ్యక్షులుగా ఎనిమిదేళ్ళపాటు యాభైకి పైగా గ్రామీణ నేత్ర చికిత్సా శిబిరాలను విజయవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం లయన్స్ క్లబ్బు ప్రథమోపాధ్యక్షులుగా ఉన్నారు. 1969 లో భారత రాయబారి కార్యాలయం సహకారంతో నేపాల్‌లో నేత్ర చికిత్సా శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం బి. హెచ్. ఇ. ఎల్. ఆస్పత్రిలోను, లయన్స్ క్లబ్ సాధూరాం నేత్ర చికిత్సాలయంలోను, హైదరాబాద్ నర్సింగ్ హోంలోను, ఆంధ్ర మహిళా సభ నర్సింగ్‌హోంలోను సి. సి. ష్రాఫ్ మెమోరియల్ ఆస్పత్రిలోను, జీవిత భీమా సంస్థలోను కన్సల్టెంట్ ఐ స్పెషలిస్టుగా గౌరవోద్యోగాలు చేస్తున్నారు. వైద్యుని చూడగానే సగంజబ్బు, మాట్లాడగానే మరొక పావుభాగం, పరీక్షించగానే మరొక పావుభాగం తగ్గిపోయేట్టు వైద్యుని వ్యక్తిత్వం వుండాలని, వైద్యుని చూడగానే హమ్మయ్య ఇక భయం లేదు. అనేవిశ్వాసం రోగులకు కలుగాలని పెద్దలు అంటారు. ఈ నిర్వచనానికి సంపూర్ణ లక్ష్యం రామచంద్రన్. రోగులకు విశ్వాసం కలిగించే రూప సంపద, మృదువైన, మధురమైన పలకరింపు, రోగి ఎవ్వడైనా మర్యాదతో కుశల ప్రశ్నలు వేసే పద్ధతి, సానుభూతితో, శ్రద్ధతో పరీక్షించే తీరు, తిరుగులేని మందుల నిర్ణయం, రామచంద్రన జనప్రియత్వానికి, కీర్తికి మూల కారణాలు. ఇట్టి సమర్థుల నిర్వహణలో పాపట్ల అన్నపూర్ణమ్మ నిధి సక్రమంగా నిర్వహణ కావడంలో ఆశ్చర్య మేమున్నది ? డాక్టర్ రామచంద్రన్ వయస్సు ఇంకా యాభై ఏళ్ళున్నాయి. ఆ వ్యవధిలో ఇంకా నూరారు నేత్ర చికిత్సా శిబిరాలు, మరెన్నో ధర్మనిధులు, ధర్మ సంస్థలు నిర్వహించాలి. నిర్వహిస్తారని నా విశ్వాసం.



డా. అన్నావఝ్ఝుల రామచంద్రన్

పుస్తకాల కోసం ప్రదర్శనం :

ఇది ప్రదర్శనల యుగం. రైలు స్టేషనులో రైలు ఆగడానికి ప్రదర్శనం, హోటలులో తినుబండారాల ధరలు తగ్గించడానికి ప్రదర్శనం, కాపీ కొట్టించలేదని ప్రదర్శనం, గ్రేస్‌మార్కులివ్వలేదని ప్రదర్శనం — చివరకు పుస్తకాల కోసమూ

కలకత్తా నగరంలోని
మా పాఠకులకు మనవి

ఇప్పుడు కలకత్తాలో వారపత్రికతో పాటు ఆంధ్రపత్రిక దినపత్రిక కూడా లభ్యమవుతున్నది. మా 'పేపరు' అమ్మే చోట అడగండి లేదా మా ఏజెంట్ శ్రీమతి ఏ. రామస్వామి, 8 – బి, ప్రతాపాదిత్య రోడ్డు ... కలకత్తా – 700026 కి వ్రాసి తెప్పించుకోండి.

– సర్క్యులేషన్ మానేజర్

ప్రతి బుధవారం
ఆంధ్రపత్రిక దినపత్రికలో
"విపణి వీధి"

ప్రకటనల కాలమ్‌లో మీ వ్యాపార ప్రకటనలివ్వండి. కాలమ్ సెం మీ. రు. 7 మాత్రమే.
వివరాలకు :
అడ్వర్టయిజుమెంటు మానేజరు,
ఆంధ్రపత్రిక, విజయవాడ–3.


నూతన యవ్వనం పొందండి. సంతానవంతులు కండి! చర్మ వ్యాధుల నుండి విముక్తులు కండి. హస్తప్రయోగము వలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము, అంగము చిన్నదగుట, అనేక కాలము నుండి అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టు ద్వారా చికిత్స కలదు. ప్రతి ఆదివారము భీమవరం పణ్యఖలాడ్జి నందు ఉ. 9 నుండి సా. 6-30 వరకు క్యాంపు కలదు.

డా॥ డి. మార్కండేయులు
ఆయుర్వేద భిషక్,
సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్టు,
పార్కురోడ్డు, గుడివాడ-521301,
ఫోన్స్: 522–540

హైదరాబాద్ నోట్ బుక్

ప్రదర్శనం. స్కూళ్ళు తెరచి నెలరోజులు దాటినా పాఠ్య పుస్తకాలు లేవు. పూర్వం పాఠ్యపుస్తకాలను ప్రైవేటు వ్యాపారులు సరఫరా చేసేవారు. ఇప్పుడు ప్రభుత్వమే చేస్తుంది. జులై 6 వ తేదీన జంటనగరాలలోని 150 పాఠశాలల విద్యార్థులు తరగతులను బహిష్కరించి సచివాలయం వరకు శాంతియుతంగా ఊరేగింపు జరిపారు. గోషామహల్ వద్ద, సుల్తాన్ బజారు వద్ద పోలీసులు విద్యార్థులపై లాఠీ ప్రయోగించారని, విద్యార్థి నాయకులను అరెస్టు చేశారని, విద్యార్థి సంఘ నాయకులు ఫిర్యాదు చేశారు. ఊరేగింపు తర్వాత విద్యాశాఖామంత్రులకు విజ్ఞప్తి అందజేయదలచామని, మంత్రులు డాక్టర్ కేశవరావు, శ్రీ అళ్వారుదాసు సచివాలయంలో ఉండే లేదనిపించారని విద్యార్థి నాయకులు తెలిపారు. సీట్ల కొరతను పరిష్కరించాలని, ఉపాధ్యాయుల ఖాళీలను పూర్తి చేయాలని, పాఠశాలలకు అన్ని వసతులూ కల్పించాలని, పాఠ్య పుస్తకాలు సకాలానికి అందాలని విద్యార్థులు నినాదాలు చేశారు.

శ్రీ జైల్‌సింగ్ హామీ :

రాష్ట్రపతి పదవికి ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి జైల్‌సింగ్ జూన్ 29 వ తేదీన గ్రీన్‌లాండ్స్ ప్రభుత్వ అతిథి భవనంలో ఇందిరా కాంగ్రెసు శాసన మండలి సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ తాను రాష్ట్రపతి అయితే, రాజ్యాంగ గౌరవాన్ని కాపాడి దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేస్తానని అన్నారు. శ్రీమతి గాంధి ప్రపంచంలోకెల్లా గొప్ప నాయకురాలని, ఆమె ఆంధ్రప్రదేశ్ నుంచి లోక్‌సభకు పోటీ చేసిందని, కనుక ఆమె ఈ రాష్ట్రాన్ని మరవదని శ్రీ జైల్‌సింగ్ అన్నారు. రాష్ట్రపతిగా తాను అందరినీ సమానంగా చూస్తాను. నెహ్రూ పాద సన్నిధిలో నేను రాజకీయ అక్షరాభ్యాసం చేశాను. మహాత్మాగాంధిని మూడుసార్లు కలుసుకొన్నాను అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ వెంకట్రాం ప్రసంగిస్తూ శాసనసభ్యుల వోట్లన్నీ శ్రీ జైల్‌సింగ్‌కే పడుతాయని, అంతరాత్మ ప్రబోధంతో వోటు చేయాలని ప్రతిపక్ష అభ్యర్థి శ్రీ ఖన్నా అనడం ప్రచారం కోసం చేసే ఎత్తుగడలని, అభ్యర్థిని కూడా ఎంపిక చేసుకోలేని ప్రతిపక్షాలు శ్రీ ఖన్నానుబలి పశువు చేశాయని అన్నారు. శ్రీయుతులు బ్రహ్మానందరెడ్డి, కేంద్ర మంత్రి శ్రీ శివశంకర్, కేంద్ర మంత్రి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య, పి. వి. నరసింహారావు, రాజీవ్‌గాంధి ప్రసంగించారు. శ్రీ పి. వి. నరసింహారావు శ్రీ రాజీవ్‌గాంధిని చాల ప్రశంసించారు.

ఉ ప శ్రు తి :

ఏమిటీ? మన మిత్రుడు ఎలా వున్నాడు? చాలా సంవత్సరాలైంది చూచి— అడిగాను ఒక కామన్ ఫ్రెండును ఒక చిరకాల మిత్రుణ్ణి గురించి. వాడికేం! మూడు గ్లాసులు ఆరుసీసాలుగా వెలిగిపోతున్నాడు — అన్నాడు ఆ మిత్రుడు. అదేమిటి? అన్నాను. ఒక బారు పెట్టి మహాజోరుగా సంపాదిస్తున్నాడులే—అని వివరించాడు మిత్రుడు.★



జంషెడ్‌పూర్ ఆంధ్ర నాటక, సాహిత్య సంఘం వారి ఆధ్వర్యంలో ఇటీవల ధ్వన్యనుకరణ సామ్రాట్ డా. నేరెళ్ళ వేణుమాధవ్‌కి సన్మానం జరిగింది. జంషెడ్‌పూర్ రీజియనల్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. జి. విరాజ్‌గవాకర్ శ్రీ వేణుమాధవ్‌ని సన్మానిస్తున్న దృశ్యం.

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3, Editor: S. Radhakrishna

నెస్టమ్ శిశువు జీర్ణానికి మంచిది

మీ పసిపాపకోసం
11 విటమిన్‌లు
ఇనుముగల
బియ్యంతో
తయారయిన
ఒకే ఒక పదార్థం.





ప్రకృతి సిద్ధమైన పద్ధతులలో మీ పాపని పెంచండి. ఇవ్వ ౚగినంత కాలం పాపకి చనుపాలు యివ్వండి—మీరు ఇవ్వగలిగిన పుష్టికరమూ, సున్నితమూ అయిన ఆహారం అదే.


పాపకి 4 నెలలు వచ్చేసరికి ఎక్కువ పోషక పదార్థాలు కావాలి. ఘన పదార్థాలు తీసుకోడానికి పాప సిద్ధంగా వుంటుంది. నెస్టమ్ గురించి, పాప ఆహారంలో ఘన పదార్థాలు ప్రవేశ పెట్టడం గురించి మీ డాక్టర్‌ని సంప్రదించండి. నెస్టమ్ బియ్యంతో తయారు చేయబడింది—ఎంతో సులభంగా జీర్ణమయ్యే సీరియల్.

నెస్టమ్ బేబీ సీరియల్ రైస—పాల నుంచి ఘన పదార్థాలకి సున్నితమైన మార్పు.

నెస్టమ్®
బేబీ సీరియల్
రైస్

పాల నుంచి ఘన పదార్థాలకి
సున్నితమైన మార్పు

తయారు చేసే పద్ధతి :



ముందుగా మరిగిన వెచ్చని పాలు పోయండి. | నెస్టమ్ చేర్చండి. కలపండి. | తినిపించుటకు తయారు.

NESTLÉ

SAA/FSL/N/2257 TEL



అమృతాంజన్‌కే తెలుసు తల నొప్పి బాధ

అసలు తల నొప్పి అంటేనే భరించలేని బాధ. దాన్ని పోగొట్టుకోడానికి సులువైన మార్గము. కొంచెము అమృతాంజన్ తీసుకొని కణతల మీద బాగా గట్టిగా నిమిరి పట్టించండి. వెంటనే తల నొప్పి తగ్గిపోయి హాయిగా వుంటుంది.

అమృతాంజన్ ఇతర మందులువలెగాదు. అమృతాంజన్‌లో చేరివున్న శక్తివంతమైన 10 ఔషధాలు అమోఘంగా పనిచేసి రాసిన చోట పై చర్మంవల్ల అతి త్వరగా ఇట్టే నొప్పిని నివారిస్తుంది. ఏ అపాయం వుండదు. వికటించదు.

85 సంవత్సరాలకు పై బడిన ప్రసిద్ధి కల అమృతాంజన్ వొంటి నొప్పులకు, బెణుకులకు, జలుబులకు గొంతు నొప్పులకు కూడా చాలా అమోఘంగా పనిచేసి నివారిస్తుంది.

ఎప్పుడూ అమృతాంజన్ చేతికి అందుబాటుగా వుంచుకోటం మంచిది. ఎందుకంటే ఎప్పుడు అవసర మొస్తుందో చెప్పలేము.



అమృతాంజన్

శీఘ్రనివారిణి. నమ్మకమైనది. వికటింపనిది.

OBM-7652-TG